పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక :166 | శనివారం 19-09-2026 | పేజీలు 12 | వెల 5/-

# అనర్హత వేటు

## దానంకు హైకోర్టు షాక్

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ తరఫున ఎంపీగా పోటీ**

**2024 ఏప్రిల్ 23 నుంచే తను ఎమ్మెల్యే కాదు**

**ఏలేటి, కౌశిక్ పిటిషన్లపై హైకోర్టు తీర్పు**

**దానం పార్టీ మారలేదన్న స్పీకర్ తీర్పు కొట్టివేత**

**ఖైరతాబాద్ ఖాళీని నోటిపై చేయడానికి వీలుగా**

**తీర్పు కాపీ స్పీకర్‌కు, ఈసీకి పంపాలని ఆదేశాలు**

**దానం నాగేందర్ అసెంబ్లీలో విధుల్లో ఉన్నారు**

**తీర్పుపై అప్పీల్‌కు కాస్త సమయం ఇవ్వండి**

**అప్పటిదాకా తీర్పు అమలును నిలిపేయండి**

**దానం లాయర్ల విజ్ఞప్తి.. తోసిపుచ్చిన హైకోర్టు**

**తీర్పు కాపీ రాగానే ఈసీకి వాట్సాప్: సీఈవో**



**హైదరాబాద్, సెప్టెంబరు 18 మీడియా టుడే** బీఆర్ఎస్ టికెట్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొంది, కాంగట?్రస్‌లో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు శుక్రవారం హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ పార్టీలో చేరడంతోపాటు కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినట్లు నిరూపితం కావడంతో దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు వేసింది. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన 23 ఏప్రిల్ 2024 నుంచి ఆయన అనర్హత అమలులోకి వస్తుందని హైకోర్టు ప్రకటించింది. 'దానం నాగేందర్ పార్టీ మారలేదు ' అంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ (పదో షెడ్యూల్ ట్రైబ్యునల్) ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌కు పూర్తి విరుద్ధంగా ఉందని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు స్పీకర్ తీర్పును కొట్టేస్తున్నట్లు ప్రకటించింది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లను అనుమతిస్తూ తుది తీర్పు వెలువరించింది. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీ అయిందని నోటిఫై చేయడానికి వీలుగా ఈ తీర్పు కాపీని భారత ఎన్నికల సంఘానికి, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు పంపించాలని చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. తీర్పు వెలువడిన వెంటనే దానం నాగేందర్ తరఫు సీనియర్ న్యాయవాదులు జోక్యం చేసుకుంటూ, దానం నాగేందర్ ప్రస్తుతం అసెంబ్లీ విధుల్లో ఉన్నారని, అప్పీల్‌కు వెళ్లడానికి తగిన సమయం ఇవ్వాలని కోరారు. అప్పీల్‌కు వెళ్లే వరకు ప్రస్తుత తీర్పు అమలును నిలుపుదల చేయాలని కోరారు.

# దీదీకి మరో షాక్

## నందిగ్రామ్ ఉప ఎన్నిక.. నామినేషన్ ఉపసంహరించుకున్న టీఎంసీ అభ్యర్థి

**కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత**

**ఇక మమతా తృణమూల్.. డెమొక్రటిక్ తృణమూల్.. రెండుగా టీఎంసీ**

**తాత్కాలిక పరిష్కారం చూపిన ఈసీ**

**ఓటు చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ.. బీజేపీపై రాహుల్ విమర్శలు**



**కోల్‌కతా, సెప్టెంబరు 18 : మీడియా టుడే** పశ్చిమబెంగాల్‌లోని నందిగ్రామ్ నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో ఆ రాష్ట్ర రాజకీయం వేడెక్కింది. ఇప్పటికే టీఎంసీ పార్టీ రెండు బృందాలుగా విడిపోగా. నందిగ్రామ్ ఉప ఎన్నికలో మాజీ ముఖ్యమంత్రి మమత బెనర్జీ బరిలోకి దిగుతారని విస్తృత ప్రచారం జరిగింది. కానీ, మమత టీఎంసీ వర్గం నుంచి ఆ స్థానానికి నామినేషన్ వేసిన సంచితా ప్రదాన్ పోటీ నుంచి తప్పుకున్నారు. బీజేపీ నేత, రాష్ట్రముఖ్యమంత్రి సువేందు అధికారితో గురువారం సమావేశమైన సంచితా ప్రదాన్.. శుక్రవారం తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. నామినేషన్ దాఖలు గడువు ఇప్పటికే పూర్తవ్వగా.. మమత మరొకరిని బరిలోకి దించే అవకాశం లేకపోయింది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థికి తమ మద్దతు ప్రకటిస్తున్నామని మమత శుక్రవారం ప్రకటించారు. ఇదిలా ఉండగా మమత ఈ నిర్ణయం ప్రకటించిన గంటల వ్యవధిలోని నందిగ్రామ్ కాంగ్రెస్ అభ్యర్థి మిలాన్ ప్రదాన్ అరెస్టయ్యారు. భూసేకరణకు వ్యతిరేకంగా 2007లో నందిగ్రామ్‌లో చేపట్టిన ఆందోళనలకు సంబంధించిన కేసులో మిలాన్‌ను పోలీసులు అరెస్టు చేశారని కాంగ్రెస్ ప్రకటించింది. 2007లో జరిగిన ఆందోళనల్లో 14మంది మరణించారు. కాగా, సంచితా నామినేషన్ ఉపసంహరణపై స్పందించిన మమత.. ప్రతిపక్షాలను అంతం చేసేందుకు బీజేపీ చేసిన కుట్ర ఇదని ఆరోపించారు. మహారాష్ట్రలో శివసేనను ముక్కలు చేసిన బీజేపీ ఇప్పుడు టీఎంసీ విషయంలో కుట్రలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. బీజేపీని దేశం నుంచి తరిమికొట్టడమే లక్ష్యంగా ఇండియా కూటమితో కలిసి పని చేస్తానని మమత స్పష్టం చేశారు. కాగా, బెంగాల్‌లోని నందిగ్రామ్‌తోపాటు రెజీనగర్ నియోజకవర్గాల ఉప ఎన్నిక అక్టోబరు 6న జరగనుంది.

**మమత పార్టీకి కొత్త ఎన్నికల గుర్తు**

తృణమూల్ కాంగ్రెస్ రెండు వర్గాలకు ఎన్నికల సంఘం(ఈసీ) కొత్త పార్టీ పేర్లు, గుర్తులను ఖరారు చేసింది. మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని వర్గానికి 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఫుట్‌బాల్ ప్లేయర్' గుర్తు దక్కాయి. అరూపరాయ్ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న మరో వర్గానికి (రితబ్రత బెనర్జీ ఆధ్వర్యంలో ఏర్పడిన చీలిక వర్గం) 'డెమొక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఎన్వలప్' (కవర్) గుర్తులను కేటాయిస్తూ ఈసీ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో అక్టోబర్ 6న తూర్పు మిద్నాపూర్ జిల్లాలోని నందిగ్రామ్, ముర్షీదాబాద్ జిల్లాలోని రెజినగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగే ఉప ఎన్నికల్లో ఈ రెండూ కొత్త పేర్లు, గుర్తులపై తలపడనున్నాయి. అంతకుముందు గురువారం రాత్రి ఈసీ జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల్లో 'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు, అధికారిక గుర్తును (పూలు-గడ్డి) ఎవరూ ఉపయోగించుకోకుండా ఫ్రీజ్ చేయడం తెలిసిందే. రానున్న ఉప ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యంతర ఏర్పాట్లు చేసినట్లు ఈసీ వివరించింది. పార్టీ పేరు, గుర్తులపై తుది నిర్ణయం తీసుకునేంత వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఇప్పటికే ఆయా స్థానాలకు బరిలో దిగిన వారిని ఆయా కొత్త పార్టీల అభ్యర్థులుగా పరిగణించాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించింది. దీనిపై మమత సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# జగన్ ఇంట్లోనే లిక్కర్ స్కెచ్!

**ఆయనకు 3200 కోట్లు అందాయ్!**

**మద్యం స్కాం కేసులో మాజీ ఓఎస్డీ సత్యప్రసాద్ సంచలన వాంగ్మూలం**

**డిస్టిలరీస్ నుంచి నెలకు 60 కోట్లు వసూలు**

**కమీషన్ ఇస్తేనే బ్రాండ్‌కు బూస్ట్.. ఇవ్వని కంపెనీలకు మొండిచేయి**

**ఆటోమెటిక్ ఓఎఫ్ఎస్‌కు మాన్యువల్ మలుపు**

**సాఫ్ట్‌వేర్ నిలిపివేత.. మెయిల్‌తో ఆర్డర్లు.. 29 డిపోల డేటా చేరవేత**

**సత్యప్రసాద్ వాంగ్మూలాన్ని నమోదు చేసిన విజయవాడ ఏసీబీ కోర్టు..**

**విచారణ ఎల్లుండికి వాయిదా**



**అమరావతి/విజయవాడ, సెప్టెంబరు 18 మీడియా టుడే** గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో అసలు లబ్ధిదారు నాటి సీఎం జగన్మోహన్‌రెడ్డేనని అప్పటి రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ ఓఎస్డీ సత్యప్రసాద్ సంచలన వాంగ్మూలం ఇచ్చారు. జగన్ ఇంట్లోనే ఈ స్కాం స్కెచ్ వేశారని.. ఆయనకు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, కసిరెడ్డి రాజశేఖరరెడ్డి, బాలాజీ గోవిందప్ప తదితరుల ద్వారా రూ.3,200 కోట్ల ముడుపులు అందాయని వెల్లడించారు. ఈ కేసులో తాను అప్రూవర్‌గా మారతానని సత్యప్రసాద్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆయన వాంగ్మూలాన్ని విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయాధికారి ఎల్.తేజోవతి శుక్రవారం నమోదు చేశారు. అనంతరం విచారణను 21వ తేదీకి వాయిదా వేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిగా పనిచేసిన సత్యప్రసాద్ వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భారీ మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించారు. ఈ కేసులో 40 మంది నిందితుల ప్రమేయంపై సిట్ అధికారులు కీలక ఆధారాలు సేకరించారు. సత్యప్రసాద్ శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో పలువురు న్యాయవాదులు, సిట్ అధికారుల సమక్షంలో ఐదు గంటల పాటు న్యాయమూర్తికి లిక్కర్ స్కాం వివరాలను పూసగుచ్చినట్లు తెలియజేశారు. వాంగ్మూలంలో ఆయన ఏం చెప్పారంటే.. 'ఎక్సైజ్ శాఖలో 2007లో చేరిన నేను బేవరేజెస్ కార్పొరేషన్‌లో పనిచేస్తుండగా.. కేంద్ర సర్వీసుల నుంచి వచ్చిన వాసుదేవరెడ్డి ఎండీగా వచ్చి చేరారు. నేను వేరే శాఖకు డిప్యుటేషన్‌పై వెళ్లే ప్రయత్నంలో ఉండగా వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి బావమరిది మదన్‌మోహన్‌రెడ్డిని కలిశాను.. నాన్ కేడర్ ఐఏఎస్ లేదా తుడా కార్యదర్శిగా పోస్టింగ్ అడిగాను.. అయితే మద్యం విక్రయాలు, కమీషన్ల వ్యవహారం చూడాలని నాకు చెప్పారు. కన్‌ఫర్డ్ ఐఏఎస్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. నాతో పాటు బేవరేజెస్ కార్పొరేషన్ సీజీఎం ఆంజనేయప్రసాద్‌కు కమీషన్ల వసూలు బాధ్యత అప్పగించారు. ఏపీ స్పెషల్ కార్పొరేషన్ నుంచి చౌక మద్యం బ్రాండ్ల క్యాప్స్, సమాచారాన్ని సేకరించి వారికి ఇచ్చా.. ఆ తర్వాత తాడేపల్లిలోని జగన్ నివాసంలో జరిగిన సమావేశంలో లిక్కర్ పాలసీని ఖరారుచేశారు. ఈ భేటీలో విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, కసిరెడ్డి, సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కుమారుడికి 40 ఎకరాలు ఎలా వచ్చాయ్?

**ఫాంహౌస్ సర్వే తర్వాతేవెల్లడిస్తాం**

**కేసీఆర్‌కు రెండెకరాల్లో ఇల్లుంటే ఎన్నికల అఫిడవిట్‌లో ఎందుకు ప్రస్తావించలేదు**

**సిద్దిపేట ఆక్రమిత భూముల్లో పేదలకు ఇళ్లు**

**22ఏ పరిష్కారానికి కమిటీ: పొంగులేటి**

**సిద్దిపేట ఆక్రమణల్లో ఇందిరమ్మ టవర్స్**

**అసైన్డ్ పట్టాలున్న వారి జోలికి పోము**

**రంగనాయక సాగర్ భూములపైనా విచారిస్తాం: పొంగులేటి**



**హైదరాబాద్, సెప్టెంబరు 18 మీడియా టుడే** కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వ భూమి ఉన్నట్లు సర్వేలో తేలితే చట్ట ప్రకారం స్వాధీనం చేసుకుని, అర్హులైన పేదలకు, ముఖ్యంగా దళితులకు పంపిణీ చేస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివ?సరెడ్డి అన్నారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో తనకు భూములే లేవని ప్రకటించిన కేసీఆర్‌కు ఇప్పుడు వందల ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కేటీఆర్ కొడుకు పేరిట 40 ఎకరాల భూమి ఉన్నట్లు చూపారని మంత్రి ప్రస్తావించారు. నూనూగు మీసాల పిల్లోడు ఏ వ్యాపారం చేసి, ఇంత భూమిసంపాదించారని ప్రశ్నించారు. శాసనసభ లాబీల్లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో భూములపై నెలకొన్న వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలంటే రికార్డులు, భౌతిక పరిస్థితి రెండింటినీ సమన్వయం చేయాల్సి ఉంటుందని చెప్పారు. రికార్డుల్లో ఉన్న భూమి ఎంత? డాక్యుమెంట్లలో ఉన్నది ఎంత? భౌతికంగా ఎవరి స్వాధీనంలో ఉంది? ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? అన్నది సమగ్ర సర్వే ద్వారా తేలుస్తామన్నారు. వాస్తవాలు బయటకు వచ్చిన తర్వాత చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి, తాను మాట్లాడే ప్రతి అంశానికి సంబంధించిన అధికారిక రికార్డులు ఉన్నాయన్నారు.సర్వే పూర్తయిన తర్వాత సాంకేతిక ఆధారాలతో వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పారు. భూముల విషయంలో ప్రభుత్వం ఎవరినీ ఉద్దేశ పూర్వకంగా ఇబ్బంది పెట్టదని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ప్రైవేట్ పట్టా భూములు, భౌతిక స్వాధీనం, ఎన్నికల అఫిడవిట్లలో చూపిన ఆస్తుల మధ్య తేడాలు వంటి వివరాలన్నింటినీ రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సిందేనని చెప్పారు. కేసీఆర్ ఫామ్‌హౌజ్ పరిసరాల్లోని భూముల విషయంలో స్థానికుల నుంచి వచ్చిన సమాచారాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో చేసిన ప్రకటన కూడా స్థానికుల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా చేసిందేనని వెల్లడించారు. పుట్టుకతోనే కేసీఆర్ వందల ఎకరాల భూస్వామి అని చెబుతున్నప్పుడు ఆ భూముల వివరాలు ఎన్నికల అఫిడవిట్లలో ఎందుకు కనిపించలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు చిన్నప్పుడే రెండెకరాల్లో ఇల్లు ఉన్నట్లయితే ఆ విషయాన్ని ఎన్నికల అఫిడవిట్‌లో ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. హరీశ్‌రావు ఎన్నికల అఫిడవిట్‌లో చూపిన భూములు, ప్రస్తుతం ఉన్న భూములు, భౌతికంగా ఆయన ఆధీనంలో ఉన్న భూములు, ట్రస్ట్ పేర్లతో ఉన్న భూములను కూడా పరిశీలిస్తామన్నారు.

# బీజేఎల్పీలో భగ్గుమన్న విభేదాలు

## సభలో ఒకరిద్దరే మాట్లాడటంపై ఇతర ఎమ్మెల్యేల అభ్యంతరం

**హైదరాబాద్, సెప్టెంబరు 18: మీడియా టుడే** బీజేపీ శాసనసభాపక్షం (బీజేఎల్పీ)లో అంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. అసెంబ్లీ లాబీలోని బీజేఎల్పీ కార్యాలయంలోనే ఎమ్మెల్యేల మధ్య శుక్రవారం తీవ్ర వాగ్వాదం జరిగింది. ఒకవైపు సభ కొనసాగుతుండగానే ఎమ్మెల్యేలు వాదించుకోవటం చూసి అసెంబ్లీ సిబ్బంది అవాక్కయ్యారు. సభలో ఇద్దరు సభ్యులు మాత్రమే మాట్లాడుతున్నారని, తమకు అవకాశం ఇవ్వడం లేదని కొందరు ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలిసింది. తాము కూడా ఎన్నికైన ప్రజా ప్రతినిధులమేనని, తమకు ఎందుకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వటం లేదని ఒక ఎమ్మెల్యే నిలదీసినట్లు సమాచారం. అన్ని సబ్జెక్టులూ మీరే మాట్లాడితే ఇక మేమెందుకున్నట్లు? అని ఆయన ప్రశ్నించారని తెలిసింది. ఈ సందర్భంగా ఒక ఎమ్మెల్యే కార్యాలయం నుంచి విసురుగా బయటకు వచ్చి మరో ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ అంశం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు దృష్టికి కూడా వెళ్లినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# ఢిల్లీలో మరో నిర్భయ!

**కదులుతున్న టెంపోలో 17ఏళ్ల బాలికపై గ్యాంగ్‌రేప్**

**ముగ్గురు మైనర్లు సహా నలుగురి ఘోరం**

**ఆపై హత్య.. ఓ పొలంలో శవం విసిరివేత**

**నిందితులు ఆమెకు తెలిసినవారే..**

**1న ఘటన.. 13రోజులకు వెలుగులోకి**

**పీక్కుతిన్న కుక్కలు.. ఆ చోటంతా దుర్గంధం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: మీడియా టుడే** ఓ నిర్మానుష్య ప్రదేశంలో ఆనవాళ్లు కూడా గుర్తించలేని విధంగా పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో 13వ తేదీన ఓ మృతదేహం కనిపించింది. ఎక్కడికక్కడ వీధి కుక్కలు పీక్కుతినేయడంతో మృతదేహం ఆడా.. మగా అనేదీ తెలుసుకోలేనంతంగా.. చివరికి ముఖాన్ని గుర్తుపట్టడమూ సవాలుగా మారింది. మృతదేహం నుంచి ఓ చేయి వేరుపడి పక్కన పడి ఉంది. పరిశీలనగా చూస్తే కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపినట్లు అర్థమవుతోంది. అది 17 ఏళ్ల బాలిక మృతదేహం అని అతికష్టమ్మీద తెలుసుకోగలిగారు!! దేశరాజధాని ఢిల్లీలోని ఉత్తర ప్రాంతం స్వరూప్ నగర్ లోని కుషాక్‌రోడ్‌లోని ఓ పొలంలో ఈ మృతదేహంలభించింది!! ఇంతకీ ఆమెను ఎవరు? ఎందుకు చంపారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేయగా మానవతావాదులకు ఒళ్లు జలదరింపజేసేలా వాస్తవాలు వెలుగుచూశాయి! ఆమెపై ముగ్గురు మైనర్లు సహా నలుగురు దారుణంగా అత్యాచారం జరిపారు. నిందితులంతా ఆమెకు పరిచయస్తులే! సెప్టెంబరు 1న ఓ స్నేహితుడిని కలిసేందుకు ఆమె ఇంట్లోంచి బయటకు వెళ్లింది. ఆ స్నేహితుడు ఆమెతో పాటు తనకు తెలిసిన ముగ్గురు మైనర్లను ఓ టెంపోలో ఎక్కించుకొని బయలుదేరాడు. ఆ వాహనంలోనే నలుగురు కలిసి మద్యం తాగారు. ఆ మత్తులో బాలికపై ఒకరి తర్వాత మరొకరు అత్యాచారానికి ఒడిగట్టారు. అనంతరం ఆమెను కత్తులతో పొడిచి చంపేసి.. స్వరరీ?పనగర్ వద్ద మృతదేహాన్ని ఓ పొలంలో పడేశారు. సాధారణంగా బాలికకు ఇల్లు వదిలి వెళ్లాక చాలారోజులకు తిరిగొచ్చే అలవాటు ఉండటంతో ఆమె ఇంటికి తిరిగిరాకపోయినా కూడా ఇన్నాళ్లు బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయలేకపోయారు. 13న స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన వైద్యులు, ఆమెపై సామూహిక అత్యాచారం జరిగినట్లు నివేదిక ఇచ్చారు. ఘటనపై రంగంలోకి దిగిన పోలీసులకు టెంపో మీద నెంబర్ ప్లేట్ అస్పష్టంగా కనిపించడంతో 16, 17 తేదీల్లో 50కి పైగా సీసీ ఫుటేజీలను విశ్లేషించారు. అనంతరం ప్రధాన నిందితుడు, ఢిల్లీలోని ఖడ్డా కాలనీకి చెందిన శివమ్ అలియాస్ సుధామ అలియాస్ చూచా (19) అనే యువకుడు సహా 16-17 ఏళ్ల వయసున్న ముగ్గురు మైనర్లనూ అదుపులోకి తీసుకున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ కేబీఆర్ జాతీయ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని నిలిపివేసి వాటి స్థానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను ఎందుకు ఏర్పాటు చేస్తుంది - సేవ్ కేబీఆర్

### డీపీఆర్ పూర్తి వాస్తవ వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి - సేవ్ కేబీఆర్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 18:** హైదరాబాద్‌లోని కాసు బ్రహ్మానంద రెడ్డి (ఖదీ=) జాతీయ పార్కును మరియు దాని చుట్టూ ఉన్న పర్యావరణ సున్నిత మండలాన్ని (జుఎశీ-ావఅంఴఅజవ్ుశీఅవ) కాపాడుకోవడానికి పౌరులు, పర్యావరణ ప్రేమికులు 'సేవ్ కేబీఆర్' (చుఖజవఖదీ=) ఉద్యమాన్ని చేపట్టారు.ప్రభుత్వ ప్రతిపాదిత ఫ్లైఓవర్లు, అండర్ పాస్ నిర్మాణాల (ఎ-జఖ× / ా=ఙూ ప్రాజెక్ట్‌లు) వల్ల వందలాది ఏళ్ల నాటి చెట్లు నరికివేతకు గురవుతుండటంతో ఈ ఆన్‌లైన్ పిటిషన్ ఉద్యమం తీవ్రరూపం దాల్చింది.కేబీఆర్ జాతీయ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని నిలిపివేసి, వాటి స్థానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంపై స్పందించాలని చాలా మీడియా సంస్థలు సేవ్ కేబీఆర్ (ఘుఖజవఖదీ=) బృందాన్ని అడిగారు.దీనిపై సేవ్ కేబీఆర్ ఇచ్చిన వివరణ.ప్రతిపాదిత బహుళ ఫ్లైఓవర్ల నుండి ఒకే ఎలివేటెడ్ కారిడార్ వైపు ప్రభుత్వం మళ్లడానికి గల కారణాలు:(1): క్షేత్రస్థాయిలో పౌరుల నిరంతర ప్రతిఘటన,(2): సుప్రీంకోర్టు జోక్యం - కేబీఆర్ జాతీయ పార్క్ చుట్టూ ఉన్న 25--35 మీటర్ల పర్యావరణ సున్నిత ప్రాంతం (జుఝ్గా)లో చెట్లను నరకడాన్ని నిరోధిస్తూ, కాజల్ మహేశ్వరి వర్సెస్ తెలంగాణ రాష్ట్రం కేసులో ఎస్ఎల్పీ (సి) నెం. 17054/2026 కింద సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వు ఇప్పటికీ అమలులో ఉంది.(3): ప్రభావిత భూ యజమానులు హైకోర్టులో వేసిన న్యాయపరమైన సవాళ్లు.అయితే, అది ఒక ఎలివేటెడ్ కారిడార్ అయినా లేదా బహుళ ఫ్లైఓవర్లు అయినా, ఎప్పటిలాగే జవాబుదారీతనం విషయంలో రాజీ పడకూడదు. రాష్ట్ర ప్రభుత్వం మరియు జీహెచ్ఎంసీ ముందుకు వెళ్లే ముందు డీపీఆర్, వివరణాత్మక ట్రాఫిక్ అధ్యయనాలు, పర్యావరణ అంచనాలు మరియు వాటికి మద్దతుగా ఉన్న సాంకేతిక అధ్యయనాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.ప్రజా ఖజానా ఇప్పటికే గణనీయమైన ఖర్చులను భరించిన తర్వాత, దాదాపు 1,000 చెట్లు నష్టపోయిన తర్వాత, న్యాయం కోసం పౌరులు తమ వ్యక్తిగత సమయాన్ని, శక్తిని, నిధులను కోర్టు కేసులపై వెచ్చించిన తర్వాత - కొత్త ప్రతిపాదన యొక్క అవసరాన్ని, సాధ్యతను మరియు పర్యావరణ పరిణామాలను నిర్ధారించకుండా, కేవలం తాము ఆందోళన చెందుతున్నామని చెప్పి, డిజైన్‌ను మార్చి ముందుకు సాగడం జీహెచ్ఎంసీ మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు తగదు.ఇది కేవలం ఒక ఫ్లైఓవర్ లేదా ఒక కారిడార్‌కు సంబంధించిన విషయం కాదు. పర్యావరణ సున్నిత మండలాన్ని (జుఝ్గా) ప్రభావితం చేసే ఏ ప్రాజెక్టుతోనైనా ముందుకు వెళ్లే ముందు, ప్రభుత్వం ఇప్పుడు పారదర్శకమైన, శాస్త్రీయమైన మరియు చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించి, ఆ ప్రాంతంపై సుప్రీంకోర్టు విచారణల ఫలితాన్ని గౌరవిస్తుందా లేదా అనేదే అసలు విషయం.

# మట్టి వినాయక విగ్రహాలను దర్శించుకున్న త్రిపురారం ఎంపీడీవో

**త్రిపురారం మండలం, నల్లగొండ జిలా ,, మీడియా టుడే, నల్లగొండ బ్యూరో**

త్రిపురారం మండల కేంద్రంలోని 1వ వార్డు,10వ వార్డులో ప్రతిష్ఠించిన మట్టి వినాయక విగ్రహాలను త్రిపురారం ఎంపీడీవో కూనిరెడ్డి విజయకుమారి గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకుప్రాధాన్యతనిస్తూ.త్రిపురారంలో ొదటిసారి వార్డులలో మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు .మట్టి విగ్రహాల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు.మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గారి మట్టి విగ్రహ సూచన మేరకు విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన 1వ వార్డు,10వ వార్డు సభ్యులను విగ్రహదాతలను మరియు కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి. వారి సేవలను మెచ్చుకున్నారు.ప్రజలందరూ ఐకమత్యంతో ఇలాంటి ఆధ్యాత్మిక,సామాజిక,మరియు పర్యావరణహిత కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమనివారుపేర్కొన్నారు.ఈ ార్యక్రమంలో త్రిపురారం గ్రామ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్, త్రిపురారం (మాజీ సర్పంచ్) అనుముల శ్రీనివాస్ రెడ్డి,1వ వార్డు మెంబర్ చింతకాయల యాదయ్య, జూనియర్ అసిస్టెంట్ సరిత, పరమేష్ రెండు వార్డుల



గణేష్ కమిటీ సభ్యులు,ప్రశాంత్,నరేష్, తాటి సుధాకర్ రెడ్డి, పద్మ, కళమ్మా,అరవింద్,రవి, జితేందర్, మహేష్,భరత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో చేతివాటం ప్రదర్శిస్తే క్రిమినల్ కేసులు

### మీడియా కథనాలపై రాష్ట్ర విజిలెన్స్ అధికారుల విచారణ.




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 18):**

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించి మీడియాలో ఇటీవల ప్రచురితమైన వివిధ వార్తా దిన పత్రికల కథనాలపై రాష్ట్ర విజిలెన్స్ అధికారి బాలరాం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం, అచ్చంపేట పట్టణంలో పర్యటించి విచారణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సంబంధిత ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ అధికారులతో సమావేశమై, మీడియా కథనాల్లో ప్రస్తావించిన అంశాలపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు సంబంధించిన అంశాలపై అధికారుల నుంచి వివరణలు తీసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర విజిలెన్స్ అధికారి బాలరాం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో అధికారులు లేదా ఇతర వ్యక్తులు ఎవరైనా చేతివాటం ప్రదర్శించినట్లు తేలితే ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం వారికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.బిజినపల్లి, అచ్చంపేట పట్టణాల్లో లబ్ధిదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం లేదా ఇతర అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే, బాధ్యులపై కేసులు నమోదు చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విచారణ సందర్భంగా సంబంధిత అధికారులు అవసరమైన వివరాలు, వివరణలను విజిలెన్స్ అధికారులకు అందించారు. మీడియా కథనాల్లో పేర్కొన్న అంశాలపై నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన తదుపరి చర్యలు చేపడతామని అధికారులు తెలిపినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# జపాన్ అధ్యయన పర్యటన పూర్తి చేసుకున్న చారుగుండ్ల రాజశేఖర్‌కు శుభాకాంక్షలు

### జిల్లా విద్యాశాఖాధికారి అశోక్

**గరిడేపల్లి: సెప్టెంబర్ 18: మీడియా టుడే:** తూర్పు దేశాల విద్యా వ్యవస్థపై అధ్యయనం విదేశీ విద్యా విధానాన్ని పరిశీలించేందుకు తెలంగాణ ప్రభుత్వం తరపున సూర్యాపేట జిల్లా నుండి జపాన్ సందర్శనకు వెళ్లిన ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్ తమ పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు.?ముఖ్య విషయాల పరిశీలనసెప్టెంబర్ 5 నుండి 12 వరకు జరిగిన ఈ పర్యటనలో జపాన్‌లోని విద్యా విధానం, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, విద్యార్థుల్లో స్వీయ పరిశుభ్రత పాటించే పద్ధతులు, మరియు అక్కడ అమలవుతున్న నూతన విద్యా దృక్పథాలను ఆయన సమగ్రంగా అధ్యయనం చేశారు.?జిల్లా విద్యాశాఖాధికారి అభినందనలు సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అశోక్, ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్‌ను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.? అధికారికి సత్కారంఈ సందర్భంగా ఉపాధ్యాయులు మారం పవిత్ర, తాళ్లూరి సాయి ఈశ్వరి, మరియు చారుగుండ్ల రాజశేఖర్ కలిసి జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ గారిని ఘనంగా చిరు సత్కారం చేశారు.





# శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా ఇన్వెస్టిటూర్ సెరిమని వేడుకలు



**సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 18 మీడియా టుడే**

పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల ఆవరణలో ఉత్సాహభరిత వాతావరణంలో శుక్రవారం జరిగిన పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి జయ ప్రకాష్ ఏజీఎం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, తమకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రమశిక్షణతో అడుగులు వేస్తూ విద్యార్థులు చేసిన మార్చ్‌పాస్ట్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు సందడి చేశాయి. డంబెల్స్‌తో విద్యార్థులు చేసిన విన్యాసాలు, లేజియం ప్రదర్శన, కోలాటం, కర్రలతో చేసిన నృత్య విన్యాసాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. విద్యార్థుల సమన్వయం, నైపుణ్యం, ఉత్సాహానికి కార్యక్రమం వేదికగా నిలిచింది. ప్రదర్శనలను తిలకించిన అతిథులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో పిన్సిపల్ పోసాని వెంకటరమణారావు, ప్రైమరీ కోఆర్డినేటర్ కవిత, పిపిటి కోఆర్డినేటర్ శ్రీలత, జోనల్ పిఈటి ఉపేందర్, ఇన్చార్జిలు ప్రేమ్ సాగర్, నాగమల్లేశ్వరి, సంధ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తదానం చేసిన జైలర్

### వృత్తిరీత్యానే కాదు సమాజసేవలో ముందు ఉంటాం అని చెబుతున్న ఆ వో ప అధ్యక్షుడు



మానవత్వం చాటుకున్న జైలర్

**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 18**

జగిత్యాల పట్టణానికి చెందిన జైలరు మరియు ఆ వో ప అధ్యక్షుడు వృత్తిరీత్యానే కాదు సమాజసేవలో కూడా ముందుంటామని మాటల ద్వారా కాదు చేతుల ద్వారా నిరూపించారు. కట్కూరి సంతోష్ కుమార్ ఈమధ్య ఆ వో ప అధ్యక్షుడిగా కూడా ఎన్నికయ్యారు.. బుగ్గారం మండల కేంద్రానికి చెందిన మల్లేశం అనే వ్యక్తికి ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం కాగా రోగి బంధువులు ఓ పాజిటివ్ రక్తం కోసం పలువురిని సంప్రదించారు.. రోగి యొక్క కుమారుడు తన తండ్రికి అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉందని సంతోష్ కు సమాచారం అందించగా సంతోష్ ద్వారా సమాచారం అందుకున్న జైలర్ మోగిలేష్ వెంటనే స్పందించి ముందుకు వచ్చారు. ఇరువురు భారతి బ్లడ్ బ్యాంకు వెళ్లి రక్తం ఇచ్చి ప్రాణాన్ని కాపాడారు..ఆపదలో ఉన్న వ్యక్తి కి రక్తదానం చేసిన ఇద్దరు వ్యక్తులు మానవత్వాన్ని చాటుకున్నారు... అత్యవసర సమయంలో రక్త దానం చేసిన ఇరువురిని పలువురు అభినందించడం జరిగింది

# గరిడేపల్లి చెరువుల్లో అరుదైన అతిథులు


### నీటి కుక్కల సంచారంతో ప్రకృతి ప్రేమికుల మురిపెము



?గరిడేపల్లి, సెప్టెంబర్ 18 : మీడియా టుడే: మండల కేంద్రంలోని గరిడేపల్లి తాళ్లచెరువులో గురువారం అరుదైన వన్యప్రాణులు అయిన నీటి కుక్కలు (ఒటర్లు) సందడి చేశాయి. చెరువు నీటిలో వేగంగా ఈదుతూ, అప్పుడప్పుడు బయటకు వచ్చి తిరుగుతున్న దృశ్యాలను స్థానికులు, బాటసారులు ఆసక్తిగా తిలకించారు. కొందరు తమ సెల్‌ఫోన్లలో ఈ దృశ్యాలను చిత్రీకరించారు.?సాధారణంగా నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాలకే పరిమితమయ్యే ఈ నీటి కుక్కలు తాజాగా మండలంలోని గరిడేపల్లి తాళ్లచెరువుతో పాటు రావి చెరువు, పొనుగోడు చెరువుల్లో కనిపించడం విశేషం. చెరువులలో అనుకూలమైన నీటి వనరులు, సమృద్ధిగా ఆహారం లభిస్తుండటం వల్లే ఇవి ఇక్కడికి వచ్చి ఉంటాయని చెరువు చైర్మన్ చామకూరి దశరథ్ పేర్కొన్నారు.?అరుదుగా కనిపించే ఈ నీటి కుక్కలను చూసేందుకు స్థానికులు, ప్రకృతి ప్రేమికులు ఆసక్తి చూపారు. ఈ అరుదైన వన్యప్రాణుల సంచారానికి ఎలాంటి భంగం కలగకుండా అధికారులు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

# కేంద్రీయ విద్యాలయంలో కేటగిరీ మార్పుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ములుగు జిల్లా, సెప్టెంబర్ 18( మీడియా టుడే)**



కేంద్రీయ విద్యాలయంలో 2026--27 విద్యా సంవత్సరానికి బాలవాటిక - 2 ప్రవేశ ప్రక్రియలో ఎస్సీ కేటగిరీకి చెందిన విద్యార్థిని ఎస్టీ కేటగిరీలో నమోదు చేసి లాటరీలో పరిగణించారని ఆరోపిస్తూ పసులాది ముఖేష్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తన కుమారుడు పసులాది విహాన్ స్వేరో బాలవాటిక--2 ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నారని,దరఖాస్తు సంఖ్య బీవీ287 అని తెలిపారు. విద్యార్థి ఎస్సీ కేటగిరీకి చెందినప్పటికీ, ప్రవేశ రికార్డులో ఎస్టీ కేటగిరీగా నమోదు చేసినట్లు కనిపిస్తోందన్నారు. ఎస్టీ కేటగిరీలో నిర్వహించిన లాటరీలో విద్యార్థికి 12వ సంఖ్య వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కేటగిరీ నమోదు కారణంగా విద్యార్థి తన అసలు ఎస్సీ కేటగిరీలో పరిగణించబడలేదనే సందేహం ఉందని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఇప్పటికే కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసి సంబంధిత అంశాన్ని పరిశీలించాలని సూచించినట్లు తెలిపారు.విద్యార్థి దరఖాస్తు, కేటగిరీ నమోదు వివరాలు,లాటరీ ప్రక్రియను పరిశీలించి తప్పిదం జరిగినట్లు తేలితే నిబంధనల ప్రకారం సరిదిద్ది, విద్యార్థికి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు పసులాది ముఖేష్ తెలిపారు.

# రైస్ మిల్లర్ల నిరవధిక సమ్మెపై డీఎంకు రిప్రజెంటేషన్



**ములుగు, సెప్టెంబర్ 18 ( మీడియా టుడే):**

తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు ములుగు జిల్లాలోని రైస్ మిల్లర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో సమ్మె కొనసాగుతున్న విషయాన్ని జిల్లా ఇండస్ట్రీస్ డీఎం సిద్ధార్థరెడ్డికి తెలియజేస్తూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు రిప్రజెంటేషన్ అందజేశారు.జిల్లాలోని రైస్ మిల్లర్లు రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు సమ్మెలో పాల్గొంటున్నారని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి తగిన పరిష్కారం చూపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, కార్యదర్శి సహోదర్ రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షుడు అక్కల రఘోత్తం, జిల్లాలోని పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# యువతలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - హెచ్ఐవి రహిత జిల్లాగా ఖమ్మం ను తీర్చిదిద్దాలి**

**ఎస్ఆర్డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన**

**బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం (అర్బన్)**
ఖమ్మం :ఖమ్మం జిల్లాను హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు .తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలోని ఎస్ఆర్డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎస్ఆర్డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, లింక్ వర్కర్లు తదితరులు హెచ్ఐవి,ఎయిడ్స్ నివారణ,నియంత్రణ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు అవగాహన, జాగ్రత్తలు, బాధ్యతాయుతమైన ఆరోగ్య అలవాట్లు ఎంతో కీలకమని అన్నారు. ముఖ్యంగా యువతలో ఎయిడ్స్ పై శాస్త్రీయమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎయిడ్స్ తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి సామాజిక మద్దతు అందించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు.జిల్లావ్యాప్తంగా హెచ్ఐవి నివారణ, నియంత్రణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు, అధిక ప్రమాదానికి లోనయ్యే వర్గాల్లో అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎచ్ఐవి ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి నిర్ధారణ, చికిత్స, అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జానపద కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాతా సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ కథన విధానం 'పల్లె సుద్దులు' ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ, చికిత్స మరియు వివక్ష నిర్మూలనపై యువత, ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. రామారావు, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వేణు మాధవ్, అదనపు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ ఢ లెప్రసి) డాక్టర్ ఎల్. ప్రవీణ, ఎస్ఆర్డబిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ జాకీరుల్లా, ఆర్ఆర్సీ కోఆర్డినేటర్ డాక్టర్ బి. చెంచు రత్నయ్య, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. సునంద, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం అధికారులు, సిబ్బంది, కె.సి. పుల్లయ్య స్వచ్ఛంద సేవా సిబ్బంది, జనవాణి స్వచ్ఛంద సేవా సిబ్బంది, లింక్ వర్కర్స్ స్వచ్ఛంద సేవా సిబ్బంది, ఎ. శంకర్, అప్పా ప్రెసిడెంట్, డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగాపురంలో ఒకటి రెండవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహా కార్యక్రమం



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే సెప్టెంబర్ 18:**
మండల పరిధిలోని నర్సింగాపురం ఒకటవ రెండవ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం రోజు పోషణ మహా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, శూన్యం నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని సంపూర్ణంగా నివారించడమే పోషణ మాసం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు బలవర్ధకమైన పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే టేక్ హోమ్ రేషన్ (త్ర ) ను ఉపయోగించి వివిధ పౌష్టికాహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవచ్చో, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను తల్లులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు .పౌష్టికాహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమని సూపర్వైజర్ సరళ వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గోపాల్ దాస్ లలిత వెంకటయ్య, ఉపసర్పంచ్ కప్పల రంగయ్య, ఏఎంసి డైరెక్టర్ వ ల్లోజు రమేష్, గ్రామ కార్యదర్శి కళ్యాణి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సరళ, వార్డు సభ్యులు ముత్యం, వినోద్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు టీ నిర్మల,బి పద్మ, ఆయా బి ఉప్పలమ్మ,గర్భిణీలు బాలింతలు, తల్లులు పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# నోటీసుల విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలి**

**ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి**



**ములుగు జిల్లా వెంకటాపురం మండలం సెప్టెంబర్18(మీడియా టుడే)**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా జారీ చేసిన నోటీసుల విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎన్నికల నమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి తనిఖీ చేశారు. ఓటర్ల నుంచి అందిన దరఖాస్తులు, జారీ చేసిన నోటీసులు, వాటిపై చేపడుతున్న విచారణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నోటీసులకు సంబంధించిన విచారణను క్షేత్రస్థాయిలో సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఓటర్ల వివరాలను నిర్ధారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో తప్పులకు తావులేకుండా బూత్ స్థాయి అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భవానీ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నగేష్, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతి యువకుల్లారా కోదాడకు కదలిరండి

**మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల చొరవతో మెగా జాబ్ మేళాలో 300 ప్రముఖ కంపెనీలు.**



**నడిగూడెం, సెప్టెంబర్ 18(మీడియా టుడే)–:**
నేడు కోదాడ లోని సిసి రోడ్ స్కూల్ నందు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల ఆధ్వర్యంలో నిరుద్యోగుల కొరకు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కోసం నడిగూడెం గ్రామ మరియు మండల కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గల తో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు కోదాడకు తరలివచ్చి ఈ మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ నిరుద్యోగులకు పిలుపునిచ్చారు శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో జాబ్ మేళాకు సంబంధించిన ప్రచార కార్యక్రమంలో నిర్వహించి పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ బట్టి కాగితాలతో పొట్ట చేత పట్టుకొని ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు అప్పుచేసి కిరాయి ఇళ్లల్లో హాస్టల్లో ఉంటూ రాత్రి పగలు కష్టపడి చదువుతూ ఒకవైపు ఆకలి చంపుకొని బిస్కెట్లు టీలతో ఉద్యోగం కోసం ఉద్యోగాలు లేక ఉపాధి కోసం ప్రైవేటు ఉద్యోగల కోసం హైదరాబాద్ విజయవాడ కోదాడ సూర్యాపేట ఖమ్మం ఇతర పట్టణాలలో ఉంటున్న నిరుద్యోగ యువత యువకులు ఇది మంచి అవకాశం అన్నారుగత 32 సంవత్సరాలుగా ఈ ప్రాంతం కోసం వారి జీవితాలను త్యాగం చేసి ఈ ప్రాంతాల భావితరాల కోసం ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం విద్యాలయా తాగునీరు సాగునీరు లు హాస్పటల్లో రోడ్లు ప్రాజెక్టులు లిఫ్ట్ ఇరిగేషన్లు కు లక్షల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూనే మరోవైపు ఈ ప్రాతం లో ఉన్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికై సుమారు 300 ప్రముఖ కంపెనీలు తో మాట్లాడి ఈ జాబ్ మేళాను మన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పదో తరగతి నుండి ఉన్నత చదువు చదివిన నిరుద్యోగ యువకులు పాల్గొని ఉద్యోగుల పొంది జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ద విజయ్ నాయక్ ఉపసర్పంచ్ ఎలుగురి నాగరాజు వార్డ్ మెంబర్ దున్న శ్రీకాంత్ కాసాని మాధవి గోపి. ఉపాధ్యాయులు శ్రీధర్ ఈశ్వర్ శ్రీనివాస్ వెంకన్న నాగరాజు ఉపేందర్ ధనుజయ్ మహేష్ కృష్ణ శ్రీనివాస్ నాగరాజు సైలెజ హేమలత నాగరాణి నగేష్ ఉపేందర్. నాయకులు పల్లపు గోపాల్ శ్రీను వినోద్ సన్నీ విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు

# హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయి ఎస్,జి, ఎఫ్, కబడ్డీ పోటీలు ప్రారంభం

**క్రీడాజ్యోతి వెలిగించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



**గరిడేపల్లి: సెప్టెంబర్ 18: మీడియా టుడే:**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జెడ్ పి హెచ్ ఎస్ ) ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ( ఎస్ జి ఎఫ్ ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, క్రీడాజ్యోతిని వెలిగించి, రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఎంఈఓ పానుగోతు ఛత్రు నాయక్ మాట్లాడుతూ.. ఈ నెల 18, 19 తేదీలలో రెండు రోజుల పాటు ఈ క్రీడా పోటీలు కొనసాగుతాయని తెలిపారు. మొదటి రోజు (18న) అండర్–14, అండర్–17 విభాగాల బాలికలకు, రెండవ రోజు (19న) అండర్–14, అండర్–17 విభాగాల బాలురకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీలు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతాయని చెప్పారు.?విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఎంఈఓ అన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారుల కోసం అవసరమైన మౌలిక వసతులు, మైదానాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు ట్రోఫీలు, షీల్డులు, మెడల్స్ అందజేయడంతో పాటు ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు ( పి డి , పి ఈ టి లు), క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు.?ఈ కార్యక్రమంలో గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు పైడిమర్రి రంగనాథ్, కటికం రమేష్, టీఎస్పీఎస్సీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సూర్యాపేట జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుండు రామంజిగౌడ్, సర్పంచుల పురం మండల అధ్యక్షుడు కటికం వేణు, ఉప సర్పంచ్ సంజీవ,కాంగ్రెస్ నాయకులు బండ నర్సిరెడ్డి, ఓరుగంటి చిరంజీవి, చాందిమియా, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన గోవిందరావుపేట తహసీల్దార్

**రూ.14 వేల లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు**

**భూమి పౌతి మార్పిడి కోసం లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు**




**ములుగు జిల్లా, మీడియా టుడే:**
ములుగు జిల్లా గోవిందరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించారు. భూమి పౌతి మార్పిడి ప్రక్రియ కోసం రూ.14 వేల లంచం తీసుకుంటుండగా తహసీల్దార్ సృజన్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. ఫిర్యాదు ఆధారంగా ముందస్తు ప్రణాళికతో ఏసీబీ అధికారులు ఈ చర్య చేపట్టినట్లు తెలుస్తోంది.భూమికి సంబంధించిన పౌతి మార్పిడి ప్రక్రియ కోసం కుటుంబ సభ్యుల నుంచి తహసీల్దార్ లంచం డిమాండ్ చేశారన్న ఫిర్యాదు ఏసీబీ అధికారులకు అందినట్లు సమాచారం. దీంతో ఫిర్యాదును పరిశీలించిన అధికారులు పక్కా ప్రణాళికతో లంచం తీసుకుంటున్న సమయంలో తహసీల్దార్‌ను రెడ్‌హ్యాండ్ డెడ్‌గా పట్టుకున్నట్లు తెలుస్తోంది.తహసీల్దార్ సృజన్ కుమార్‌ను ఏసీబీ అధికారులు తమ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అదే సమయంలో తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు సోదాలు నిర్వహిస్తూ, లంచం వ్యవహారానికి సంబంధించిన పత్రాలు, ఇతర ఆధారాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలోని సంబంధిత రికార్డులు, లావాదేవీలపై కూడా అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ఘటనతో గోవిందరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో ఒక్కసారిగా కలకలం నెలకొంది. భూమి పౌతి మార్పిడి వంటి ప్రభుత్వ సేవలకు సంబంధించి లంచం డిమాండ్ చేశారన్న ఆరోపణలపై ఏసీబీ రంగంలోకి దిగడంస్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సోదాలు, విచారణ పూర్తయిన అనంతరం ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న నగదు, సేకరించిన ఆధారాలు, కేసు నమోదు తదితర అంశాలపై అధికారికంగా వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. అధికారిక ప్రకటన వెలువడిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.

# ఎస్ఐఆర్ నోటీసుల హియరింగ్,ధృవ పత్రాలు అప్ లోడింగ్‌లో ఏలాంటి తప్పులు లేకుండా చూడాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి**



**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 18**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నోటీసుల హియరింగ్, ధృవపత్రాల అప్ లోడింగ్‌లో ఏలాంటి తప్పులు జరుగకుండా పటిష్టంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అదేశించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నోటీసుల హియరింగ్, ధృవపత్రాల ఆప్ లోడింగ్ ప్రక్రియలో భాగంగా శుక్రవారం ఉప్పల్, హబ్సిగూడ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ɹ×= హియరింగ్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, జిల్లా ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఉప్పల్ జోనల్ కమీషనర్ రాధిక గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలు సిఈఓకు పుష్పగుచ్చం అందించారు.ఓటును నిర్ధారించే ప్రక్రియ, ఎన్నికల సంఘం నిర్ధారించిన ధృవీకరిణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలన మరియు ధృవీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) హియరింగ్ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను, సూపర్వైసర్లను, బిఎల్ఓలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశించారు. జిల్లాలో మ్యాప్పింగ్ జరగకుండా ఉన్న ఓటర్లు మరియు ఓటర్ కార్డ్ లో ఉన్న వ్యత్యాసాల (బాఅశీఝశ్రీఅవం) కేటగిరీలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, నోటీస్ అందిన ఓటర్లు హియరింగ్‌కు హాజరయ్యే అభ్యర్థుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధృవీకరించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.అర్హత కలిగిన ఓటర్ల వివరాలు క్రమపద్ధతిలో నమోదు అయ్యేలా, సంబంధిత పత్రాల పరిశీలన లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత సిబ్బందిని నియమించి, రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనులను కొనసాగించాలని సూచించారు. హియరింగ్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిఎల్ఓలు నిర్వహిస్తున్నరిజిష్టర్లను, కంప్యూటర్లో ధవృపత్రాల అప్ లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహసీల్దార్ పూల్ సింగ్, డిప్యూటి కమీషనర్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్ వైజర్లు , బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు ఉచిత వైద్య సాయం

**తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధుల చికిత్సకు ఆర్థిక సహాయం**

**డాక్టర్ అంబేద్కర్ మెడికల్ ఎయిడ్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**




**ములుగు జిల్లా సెప్టెంబర్18(మీడియా టుడే)** తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అర్హులైన రోగులు 'డాక్టర్ అంబేద్కర్ మెడికల్ ఎయిడ్ స్కీమ్' కింద అందించే వైద్య సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు కోరారు.శుక్రవారం కలెక్టర్ ఒక ప్రకటనలో పథకానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి సంస్థ డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.తీవ్రమైన వ్యాధులతో బాధపడుతూ ప్రత్యేక వైద్య చికిత్స, శస్త్రచికిత్స అవసరమైన ఎస్సీ, ఎస్టీ వర్గాల రోగులకు ఆర్థిక సహాయం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దరఖాస్తుదారు తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందినవారై ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలకు మించకూడదని తెలిపారు.గుండె సంబంధిత శస్త్రచికిత్సలు, మూత్రపిండ వ్యాధులకు డయాలసిస్, క్యాన్సర్‌కు కీమోథెరపీ, రేడియోథెరపీ, మెదడు సంబంధిత శస్త్రచికిత్సలు, మూత్రపిండాలు, కాలేయం తదితర అవయవాల మార్పిడి, వెన్నెముక శస్త్రచికిత్సలతోపాటు ఇతర ప్రాణాంతక వ్యాధుల చికిత్సకు ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందవచ్చని పేర్కొన్నారు.ఆసుపత్రి ధ్రువీకరించిన అంచనా చికిత్స వ్యయంలో నిబంధనల మేరకు వందశాతం సహాయాన్ని, ఆయా చికిత్సలకు నిర్దేశించిన గరిష్ఠ పరిమితికి లోబడి మంజూరు చేస్తారని పేర్కొన్నారు. మంజూరైన మొత్తాన్ని రోగికి నగదు రూపంలో అందించకుండా, చికిత్స నిర్వహించే ఆసుపత్రి బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేస్తారని తెలిపారు.అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రులు, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం గుర్తింపు పొందిన ఆసుపత్రులతోపాటు డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో చికిత్స పొందే రోగులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అర్హులైన రోగులు డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ నిర్దేశించిన నమూనాలోని దరఖాస్తు పత్రాన్ని వినియోగించాలని, అవసరమైతే అదే నమూనాలో సాధారణ కాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తుకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, రోగి ఫొటోతోపాటు సంబంధిత ఆసుపత్రి వైద్య పర్యవేక్షకుడు ధ్రువీకరించిన చికిత్స అంచనా వ్యయం, ప్రతిపాదిత చికిత్స, శస్త్రచికిత్స తేదీ వివరాలను జతచేయాలని తెలిపారు.మూత్రపిండాలు, ఇతర అవయవాల మార్పిడి చికిత్స కోసం దరఖాస్తు చేసుకునేవారు అవయవ దాత వివరాలతోపాటు రోగికి, దాతకు మధ్య ఉన్న బంధుత్వాన్ని నిర్ధారించే ధ్రువపత్రాలను కూడా సమర్పించాలని పేర్కొన్నారు.పూర్తిచేసిన దరఖాస్తును ప్రతిపాదిత శస్త్రచికిత్స, డయాలసిస్, కీమోథెరపీ, ఇతర చికిత్స తేదీకి కనీసం 15 రోజుల ముందుగా దరఖాస్తులను డైరెక్టర్, డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్, 15, జన్‌పథ్, న్యూఢిల్లీ--110001 చిరునామాకు పంపించాలని తెలిపారు.పథకం మార్గదర్శకాలు, దరఖాస్తు నమూనా, ఇతర పూర్తి వివరాల కోసం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ అధికారిక వెబ్‌సైట్ ఎస్ఓఎస్.గ్రశీజ.ఇఅను సందర్శించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ రోగులకు ఈ పథకంపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. అర్హులైన రోగులు అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకొని వైద్య సహాయం పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఏధిర పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టొప్పో

**సిబ్బంది హాజరు, మందుల నిల్వ, వైద్య సేవలపై సమీక్ష**



**ములుగు జిల్లా వెంకటపురం, సెప్టెంబర్18(మీడియా టుడే)** ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ లెనిన్ వత్సల్ టొప్పో, ఐఏఎస్ గారు శుక్రవారం వెంకటపురం మండలం ఏధిర గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి, మంజూరైన సిబ్బంది సంఖ్య, పోస్టులు, ఖాళీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధులకు హాజరైన సిబ్బందిని వ్యక్తిగతంగా ధృవీకరించారు. సిబ్బంది క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని వైద్య అధికారిని ఆదేశించారు .అనంతరం ఫ్రీజర్‌లో భద్రపరిచిన కోల్డ్ స్టోరేజ్ వ్యాక్సిన్లు, ఇంజెక్షన్లను పరిశీలించారు. వ్యాక్సిన్ నిల్వకు నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులో ఉందా అని ఆరా తీశారు. జనరల్ మెడిసిన్ స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి మందుల నిల్వ, తయారీ, గడువు తేదీలను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌ను స్వీకరించిన మందుల స్టాక్ నమోదు, సబ్ సెంటర్లు మరియు పీహెచ్‌సీ ఫార్మసీలకు పంపిణీ వివరాల కోసం ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులకు అవసరమైన మందులతో పాటు పాముకాటు, కుక్కకాటువ్యాక్సిన్లను తగినంతగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఇన్‌పేషెంట్ వార్డుల్లోని సౌకర్యాలు, మరుగుదొడ్ల పనితీరును పరిశీలించిన పీవో, పీహెచ్‌సీలో నమోదవుతున్న వ్యాధుల వివరాలను వైద్య అధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నివాస ప్రాంతాల్లో తరచూగా వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు .ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు, పౌర సరఫరాల ద్వారా నిత్యావసర సరుకుల సరఫరా వంటి విషయాలపై ఆరా తీశారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రాత్రి వేళల్లో సిబ్బంది అందుబాటులో ఉండటం, వారికి వసతి సౌకర్యాలు ఉన్నాయా అనే అంశాలను వైద్య అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా అవసరాలు ఉంటే ఐటీడీఏ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారితో సమన్వయం చేసుకుని తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.అత్యవసర వైద్య సేవలపై ఆరాపీహెచ్‌సీకి 108 అంబులెన్స్, బైక్ అంబులెన్స్ సేవల లభ్యతపై కూడా పీవో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యవసర రోగులను పీహెచ్‌సీ లేదా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించేందుకు అలుబాక గ్రామం కేంద్ర స్థానంలో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంటాయని వైద్య అధికారి తెలిపారు.ప్రజలకు వైద్య సేవలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని, మందులు, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పీవో సూచించారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ



**త్రిపురారం సెప్టెంబర్ 18 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)** త్రిపురారం దుబ్బ : ప్రాథమిక పాఠశాల దుబ్బ క్వార్టర్స్‌లో విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు పి. హనుమా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రిపురారం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరేష్, మండల విద్యాధికారి ఆర్. రవి నాయక్ హాజరై విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి సమయపాలన, క్రమశిక్షణ, పట్టుదలతో విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.సబ్ ఇన్‌స్పెక్టర్ నరేష్ విద్యార్థులతో తన వ్యక్తిగత జీవిత అనుభవాలను పంచుకుంటూ, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. ఆయన ప్రసంగం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది.విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆట వస్తువుల కొనుగోలుకు రూ.5,116 (ఐదు వేల నూట పదహారు రూపాయలు)వ్యక్తిగతంగావిరాళంగాఅందజేస్తున్నట్లు ఎస్సై నరేష్ ప్రకటించారు.అనంతరం పాఠశాల పరిసరాలను, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను, జాతీయ నాయకుల చిత్రాలతో అలంకరించిన పాఠశాల వాతావరణాన్ని వారు పరిశీలించారు. పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం, విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహం పట్ల ఎస్సై నరేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మండలంలోని ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలిచేలా పాఠశాలను తీర్చిదిద్దుతున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులను అభినందించారు. మండల విద్యాధికారి ఆర్. రవి నాయక్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎల్. వెంకట్రాం, సిహెచ్. శివశంకర్, కె. రామ్ నర్సయ్య, జి. రమేష్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల్లో సీసీ కెమెరాలు

**ఫార్మసిస్టుల బాధ్యతకు భరోసా- ప్రిస్క్రిప్షన్ మందుల విక్రయాలపై నిఘా**



**ములుగు జిల్లా సెప్టెంబర్18(మీడియా టుడే)** మెడికల్ షాపుల్లో మందుల విక్రయాలపై మరింత నిఘా పెంచేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కీలక ప్రతిపాదన చేసింది. ప్రిస్క్రిప్షన్ మందుల విక్రయాలు జరిగే ప్రాంతాలను సీసీ కెమెరాల పర్యవేక్షణలోకి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ డ్రగ్స్ రూల్స్, 1945లో మార్పులకు సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ ప్రతిపాదనలో భాగంగా రిటైల్ మెడికల్ షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు, రికార్డుల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను సూచించారు.

**మందుల విక్రయాల్లో పారదర్శకతకు చర్యలు**

మెడికల్ షాపుల్లో వైద్యుల ప్రిస్క్రిప్షన్ ఆధారంగా విక్రయించే మందులపై నియంత్రణను మరింత పటిష్ఠం చేయడమే ప్రతిపాదన ఉద్దేశంగా పేర్కొన్నారు. ముఖ్యంగా షెడ్యూల్ హెచ్, హెచ్1, ఎక్స్ కేటగిరీలకు చెందిన మందుల అనధికార విక్రయాలను అరికట్టేందుకు పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రతిపాదించారు. ఔషధాల విక్రయాలు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించేందుకు సీసీ కెమెరాల వ్యవస్థ ఉపయోగపడనుంది.

**మూడు నెలల పాటు సీసీ కెమెరాల రికార్డులు**

ముసాయిదా ప్రతిపాదన ప్రకారం రిటైల్ మెడికల్ షాపుల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాల రికార్డులను కనీసం మూడు నెలల పాటు భద్రపరచాల్సి ఉంటుంది. ఈ నిబంధన అమలులోకి వస్తే మందుల విక్రయాలకు సంబంధించిన వ్యవహారాలను అవసరమైన సందర్భాల్లో పరిశీలించేందుకు అవకాశం ఉంటుంది. అయితే ఇది ప్రస్తుతం ప్రతిపాదన దశలోనే ఉంది.

**ఫార్మసిస్టుల బాధ్యత మరింత కీలకం**

మెడికల్ షాపుల్లో మందుల విక్రయాల సమయంలో రిజిస్టర్డ్ ఫార్మసిస్టుల బాధ్యత కీలకంగా ఉంటుంది. వైద్యుల సూచనల మేరకు మందులు అందించడం, విక్రయాల రికార్డులను నిర్వహించడం, ఔషధ నిబంధనలను పాటించడం వంటి అంశాల్లో ఫార్మసిస్టులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది. సీసీ కెమెరాల పర్యవేక్షణతో మందుల విక్రయాల్లో పారదర్శకత పెరగడంతో పాటు ప్రజలకు నాణ్యమైన ఔషధ సేవలు అందేలా చర్యలు బలోపేతం కావచ్చని భావిస్తున్నారు.

**ప్రజా ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం**

ప్రిస్క్రిప్షన్‌మందుల అనధికార విక్రయాలను నియంత్రించడం, మందుల దుర్వినియోగాన్ని అరికట్టడం, మెడికల్ షాపుల్లో నిబంధనల అమలును పటిష్ఠం చేయడం ఈ ప్రతిపాదన ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదాపై సంబంధిత వర్గాల నుంచి అభిప్రాయాలను స్వీకరించనుంది. ప్రతిపాదనపై తుది నిర్ణయం అనంతరం నిబంధనల అమలుపై స్పష్టత రానుంది.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు




**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే సెప్టెంబర్18:** మండల కేంద్రంలో నీ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ దూలం మమత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన అంతం చేసి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ ను పొందిన రోజు రాష్ట్ర ప్రజలకు పండుగ దినం గా అభివర్ణించారు. పోరాట అమరులను స్మరించుకుని వారికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజనేయులు ఉపసర్పంచ్ ఎండీ షన్ను ఏ ఎంసి డైరెక్టర్ జత్తుల వెంకన్న, గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమాలు

**పిల్లలు పోషకాహార లోపానికి గురికాకుండా ప్రతి కుటుంబం బాధ్యత తీసుకోవాలి**

**కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, చిన్నారులు, గర్భిణులు**



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 18 (మీడియా టుడే)** : ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని తీగలవాయి-2 అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడం, ఆరోగ్యకరమైన ఆహార ప్రాధాన్యతపై తల్లిదండ్రులు, గర్భిణులు, సంరక్షకులకు అవగాహన కల్పించారు.పోషణ మాసంలో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తీగలవాయి-2 అంగన్వాడీ కేంద్రంలో కూడా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదలలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు వివరించారు.పిల్లలు ఎలాంటి పోషకాహార లోపానికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై ఉందని తెలిపారు. చిన్నారులకు సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు వారి ఆరోగ్యం, పరిశుభ్రత, ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అలాగే తల్లిదండ్రులు పిల్లల పట్ల కేవలం సంరక్షకులుగానే కాకుండా వారి ఆరోగ్యం, పోషణ విషయంలో బాధ్యతాయుత భాగస్వాములుగా వ్యవహరించాలని కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ పోషణ కార్యక్రమాల్లో భాగస్వాములై పనిచేసినప్పుడే చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని సమర్థవంతంగా నివారించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, చిన్నారులు, గర్భిణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్యం, పోషకాల సంబంధించిన అంశాలపై అవగాహన కల్పిస్తూ పోషణ మాసం ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ సీతారాములు, ఏసీడీపీఓ కమల, సూపర్‌వైజర్ అనూష, అంగన్వాడీ టీచర్లు వసంత, భవాని, సూర్య, ఆయాలు శకుంతల, జ్యోతి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారం మండలంలోని పాఠశాలల్లో డీఈఓ ఆకస్మిక తనిఖీలు



**త్రిపురారం సెప్టెంబర్ 18 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)** జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు త్రిపురారం మండలంలోని వివిధ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్రిపురారం ఉన్నత పాఠశాల, దుబ్బ క్వార్టర్ ప్రాథమిక పాఠశాల, పెద్దదేవులపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించి విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు.త్రిపురారం ఉన్నత పాఠశాలలో 6వ తరగతి విద్యార్థులను చదివించి, రాయించి వారి సామర్థ్యాలను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. బాగా చదివే విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులపై మరింత శ్రద్ధ తీసుకుని, ప్రతి తరగతిలో ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో చదవడం, రాయడం, విషయాన్ని అర్థం చేసుకోవడం వంటి నైపుణ్యాలను సాధించేలా బోధించాలని సూచించారు. అప్పుడే పాఠశాలలో గుణాత్మక విద్య అందుతున్నట్లు భావించగలమని తెలిపారు.ఏ ఉపాధ్యాయుడు కూడా టీచింగ్--లెర్నింగ్ మెటీరియల్ (టాఎల్ఎం) లేకుండా తరగతి గదిలో బోధనకు వెళ్లరాదని సూచించారు. రెమెడియల్ బోధన, డిజిటల్ విద్యా విధానాలను ఉపయోగించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలని కోరారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు గణితం, సైన్స్ సబ్జెక్టుల్లో నైపుణ్యం సాధించేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం దుబ్బ క్వార్టర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీఈఓ.. ఉపాధ్యాయులు, దాతల సహకారంతో సమకూరుతున్న వసతులను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు.పెద్దదేవులపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించిన ఆయన తరగతి గదుల్లో కొనసాగుతున్న ఖాన్ అకాడమీ కార్యక్రమాన్ని ఐఎఫ్‌పీ ప్యానెల్ ద్వారా విద్యార్థులతో చేయించారు. డిజిటల్ విధానాలను వినియోగిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రాథమిక పాఠశాలలో ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ రవి, చల్ల రవికుమార్, హనుమాన్ నాయక్, అత్తి వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శనివారం, సెప్టెంబర్ 19, 2026

# బాలాపూర్ గణనాథుని దర్శనానికి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

## ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు రావాలని మర్యాదపూర్వక ఆహ్వానం



**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 18 న్యూస్**

ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి హాజరై గణనాథుని దర్శించుకోవాలని బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డితో పాటు బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు సంబంధించిన విషయాలను వివరించారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని సీఎంకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రతి ఏడాది బాలాపూర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించే గణేష్ ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ముఖ్యంగా బాలాపూర్ గణేష్ లడ్డూ వేలం కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ఈ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై గణనాథుని దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, కార్యక్రమాల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై కూడా చర్చించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకోవాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ కమిటీ అధ్యక్షులు కళ్ళెం నిరంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు సంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాలాపూర్ గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ కోసం సూర్యాపేట పట్టణ బంద్ సంపూర్ణం

**సూర్యాపేట, సెప్టెంబర్ 18 (మీడియా టుడే)**
జాతీయ రహదారి 65 కు సమాంతరంగా బుల్లెట్ ట్రైన్ మరియు రైల్వే కారిడార్ నిర్మాణం చేపట్టాలని బుల్లెట్ ట్రైన్ సాధన పోరాట కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సూర్యాపేట పట్టణ బంద్ శుక్రవారం స్వచ్ఛందంగా, ప్రశాంతంగా జరిగింది. సూర్యాపేట బస్ డిపో ఎదురుగా తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రారంభమైన బంద్ 8 గంటలకు కొందరు నేతల అరెస్టుతో బంద్ పట్టణంలోకి చేరింది. వివిధ సంఘాలు భారీ ర్యాలీలతో బంద్ జయప్రదం చేసేందుకు మోటార్ సైకిల్ ర్యాలీలతో పట్టణం లో దద్దరిల్లింది అప్పటికే స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్న వర్తక, వాణిజ్య, వ్యాపార, ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలు, వర్క్ షాప్ లు, హోటళ్ల షాపింగ్ మాల్ లు, కిరాణా షాపులు, ఆటో నగర్, బైక్ మెకానిక్ ల అసోసియేషన్ ఇలా ఒక్కటేమిటి పట్టణంలోని అన్ని రంగాల సంస్థలు మూసివేసి సంఘీభావం ప్రకటించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, సూర్యాపేట బార్ అసోసియేషన్, ఆటోనగర్ కార్మిక సంఘం, హోటల్ యజమానుల సంఘం, టైలర్స్ అసోసియేషన్, లాయర్ లు తదితర సంఘాలు,క్లాత్ మర్చంట్ అసోసియేషన్, దివ్యాంగుల అసోసియేషన్, తదితర సంఘాలు బందుకు మద్దతుగా ర్యాలీలు తీశారు. ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు ,ముస్లిం మైనారిటీ నేతలు,మహిళా సంఘాల బాధ్యులు, బందులో, ర్యాలీ లో పాల్గొన్నారు. అన్ని పార్టీల నేతలు, విద్యార్థి, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, బుల్లెట్ ట్రైన్ సాధన కమిటీ ప్రధాన బాధ్యులు పట్టణ బందులో పూర్తిగా పాల్గొని ముందుండి నడిచారు. మధ్యాహ్నం దీక్షా శిబిరం నుండి కొత్త బస్టాండ్ వరకు అన్ని సంఘాలు సంస్థలు పార్టీలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. దీనిలో స్థానిక శాసనసభ్యులు,మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, జుట్టు కొండ సత్యనారాయణ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ,కొనకంచి వీరభద్రయ్య, అనంతుల యల్లయ్య, యాదగిరి రావు, గండూరు శంకర్ యమా ప్రభాకర్, ఇరుగు కోటేశ్వరి జహంగీర్,పోలెబోయిన కిరణ్, గంట నాగయ్య, బిలిదే శ్రీను బండారు రాజా కర్నాటి కిషన్,రవి సలిగంటి వీరేందర్ ముప్తి సయ్యద్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్,రాందేనిఅదినారాయణ,యాతకుల ాజయ్య, సంపత్ సింహాద్రి సుమన్ నాయక్ నాగు నాయక్ మురళి తదితరులు పాల్గొన్నారు. శంషాబాద్ నుండి చెన్నై కి వయా జాతీయ రహదారి 65 సూర్యాపేట కు మద్దతుగా సూర్యాపేట పట్టణ బందును, విజయవంతం చేసి ప్రజల ఆకాంక్షను బలంగా రాష్ట్ర స్థాయికి చేరిందని ఉద్యమ కమిటి అభిప్రాయం వ్యక్తం చేసింది. బంధు మొత్తాన్ని కవర్ చేస్తూ ఎప్పటికప్పుడు ప్రచారంలోకి తీసుకువచ్చి మద్దతుగా నిలిచిన ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా, సోషల్ మీడియా బాధ్యులకు బుల్లెట్ ట్రైన్ ఉద్యమ కమిటీ ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉద్యమ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి , గౌరవ సలహా దారులు పెద్దిరెడ్డి గణేష్ , రమణాచారి, పెద్దిరెడ్డి రాజా, ధర్మార్జున్,మల్లు నాగార్జున రెడ్డి , తండు శ్రీనివాస్ యాదవ్, డేవిడ్ కుమార్ , బూర వెంకటేశ్వర్లు ,కొత్తపల్లి శివకుమార్, రేణుక, నెమ్మది వెంకటేశ్వర్లు, వేల్పుల వెంకన్న, అనంతుల మధు,జర్నలిస్టు భూపతి




రాములు, యాదగిరి,సట్టు నాగయ్య, వెలుగు వనిత, శోభారాణి విద్యార్థి సంఘం నాయకులు బషీపంగు సునీల్, ఎనిగా సంతోష్ రెడ్డి, పోరెళ్ల విప్లవ్ కుమార్, గుగులోత్ సురేష్ నాయక్, దారావత్ శివ నాయక్, సందీప్, మహేందర్, వంశీ తదితరులు పాల్గొన్నారు. అక్రమ అరెస్టు లు : బుల్లెట్ ట్రైన్ సాధనలో ముందస్తుగా బందుకు పిలుపునిచ్చి పట్టణ ఆర్టీసీ డిపో ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రజల పక్షాల ఆధ్వర్యంలో తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ఏడున్నర గంటల వరకు డిపో ముందు ఆంధ్ర వ్యక్తం చేశారు. ఎక్కడి బస్సులు అక్కడే నిలిచిపోయాయి. పట్టణ సిఐ పోలీసులు రంగ ప్రవేశం చేసి ఉద్యమకారులను అరెస్టు చేశారు. కన్వీనర్ ప్రొఫెసర్ జానకి రెడ్డి, చలమల నరసింహ, బూర వెంకటేశ్వర్లు,వెలుగు వనిత, సట్టు నాగయ్య, యార్క చర్ల శోభారాణి, రేణుక, పద్మ, ఇమామ్ బి, రామ్మూర్తి గౌడ్, యాదగిరి, మీనయ్య తో పాటు మొత్తం 14 మందిని అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టు లకు నిరసనగా అఖిల పక్షాల నిరసన వ్యక్తం చేశారు.

# బుల్లెట్ ట్రైన్ పాత అలైన్‌మెంట్‌నే కొనసాగించాలి

## ప్రస్తుత అలైన్‌మెంట్‌తో తెలంగాణకు ప్రయోజనం లేదు: మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

**సూర్యాపేట, సెప్టెంబర్ 18 (మీడియా టుడే):**
సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్, రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుల్లెట్ ట్రైన్, రైల్వే కారిడార్ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, అఖిలపక్ష నేతలు, పట్టణ వ్యాపారులు, వివిధ రంగాల ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బుల్లెట్ ట్రైన్‌కు పాత అలైన్‌మెంట్‌నే కొనసాగించాలని జగదీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుత అలైన్‌మెంట్ తెలంగాణకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని అన్నారు. భవిష్యత్‌లో ప్రయోజనం లేని ఫ్యూచర్ సిటీ నుంచి బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని ప్రతిపాదించడం ఎవరి ప్రయోజనం కోసం అని ప్రశ్నించారు. చౌటుప్పల్, సూర్యాపేట, కోదాడ మీదుగా రైల్వే మార్గం ఏర్పాటు చేస్తే నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలతో పాటు తెలంగాణలోని అనేక ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. జనసాంద్రత లేని మార్గంలో ముఖ్యమంత్రి కొనుగోలు చేసిన భూముల ప్రయోజనం కోసం రైల్వే లైన్‌ను తీసుకెళ్లడం వల్ల తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే లాభం చేకూరుతుందని ఆరోపించారు. సకల జనుల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బుల్లెట్ ట్రైన్ పాత అలైన్‌మెంట్‌ను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్--65 హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారికి సమాంతరంగా బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని కేటాయించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని




రంగాల ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించి భారీ ర్యాలీలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. సూర్యాపేట ప్రజల ఆకాంక్ష మేరకు స్థానిక ఎమ్మెల్యేగా జేఏసీ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తనవంతు మద్దతు ఉంటుందని జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. వెంట అఖిలపక్ష నేతలు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# యూపీఐ చెల్లింపు ఛార్జీలు రద్దు చేయాలి

## సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్




**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 18 న్యూస్**

యూపీఐ డిజిటల్ చెల్లింపులపై ప్రతిపాదిత ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నారాయణగూడ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఫోన్‌పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు సేవలపై ఛార్జీలు విధించడం వల్ల సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులపై అదనపు భారం పడుతుందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. హైదరాబాద్ డివిజన్ నాయకుడు బి.ఎస్. కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు లింగం గౌడ్, వరలక్ష్మి మాట్లాడుతూ.. యూపీఐ ఛార్జీల పేరుతో ప్రజలు, చిన్న వ్యాపారులపై భారం మోపుతున్నారని విమర్శించారు. రూ. 2,000 వరకు యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండవని చెబుతున్నప్పటికీ, డిజిటల్ చెల్లింపులపై ఎలాంటి అదనపు భారం విధించకూడదని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తూ, నగదు రహిత లావాదేవీలను విస్తరించిందని, ఇప్పుడు యూపీఐ లావాదేవీలపై ఛార్జీల ప్రతిపాదన తీసుకురావడం సరికాదని నాయకులు అన్నారు. అమెరికా, వీసా, మాస్టర్‌కార్డ్ సంస్థల ఒత్తిడి కారణంగానే ఇటువంటి చర్యలకు కేంద్రం ఉపక్రమిస్తోందని వారు ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనాలు కల్పిస్తూ సామాన్య ప్రజలపై పన్నులు, ఛార్జీల భారం మోపడం సరికాదని పేర్కొంటూ ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారం మోపే విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు నారాయణ, వెంకటేశ్, కొల్లూరు భీమేష్, కుంబోజి కిరణ్, నరేందర్ ముస్తాదు, వై. సత్తయ్య, మాజిద్, సుధాకర్, శ్రీను, రమేష్ తదితరులతో పాటు వైఎల్‌పీ, డీఎస్, యూటీయూ, యూసీఐ నాయకులు పాల్గొన్నారు.

# నేడే జాబ్ మేల

## నిరుద్యోగులు జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలి

### భారీ వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కోదాడ, సెప్టెంబర్ 18 (మీడియా టుడే)–:**
కోదాడ నియోజకవర్గంలో ఎన్నడు జరగని రీతిలో మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి సహకారంతో నిరుద్యోగులకు ఉపాధి మార్గం చూపించాలనే లక్ష్యంతో నేడు కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి స్కూల్ ఆవరణ నందు 300 పైగా ప్రముఖ ప్రైవేట్ కంపెనీలలో కోదాడ మరియు చుట్టుపక్కల నియోజకవర్గాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతున్నది. ఇట్టి జాబ్ మేళాలో పాల్గొనవలసిన వారు ముందుగా నెశీఝఎవవస్త్రుఝయిశీఎఎవశ్రీఝ. జశీఎ లో రిజిస్టర్ చేసుకొని నేడు కోదాడ పట్టణం నందు సిసి రెడ్డి కాన్వెంట్ స్కూల్ నందు ఇంటర్వ్యూలకు నేరుగా హాజరై మీ విద్యార్హతకు సంబంధించిన ఉద్యోగ ఉపాధిని పొందుకోవాల్సిందిగా కోరుతున్నాను ఇట్టి గొప్ప అవకాశాన్ని మన ప్రియతమ నాయకులు నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఉత్తమ్ పద్మావతి సహకారంతో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుంది కనుక నిరుద్యోగులందరూ ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని.

# నేడే మెగా జాబ్ మేళా

## నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

### జాబ్ మేళాకు హాజరై.. ఉద్యోగం సాధించండి- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ, సెప్టెంబర్ 18 (మీడియా టుడే):**
కోదాడ పట్టణంలో సీసీ రెడ్డి కాన్వెంట్ పాఠశాలలో నేడు నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కోరారు. వివిధ ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ఓ నిరుద్యోగి... జాబ్ మేళాకు హాజరై జాబ్ కొట్టు**
**నీ భవిష్యత్తుకు నేటి తోనే బాట వేయి**

అనే నినాదంతో యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తూ, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ జాబ్ మేళాకు హాజరై తమ ప్రతిభను నిరూపించుకోవాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సూచించారు.

# అయ్యా సార్లు 8 సం,, రాలు అయ్యే నన్ను పట్టించుకోండి!అని విన్నవించుకున్నాను?

## ఇది ఎస్సీ కమ్యూనిటీ హాల్ దుస్థితి

### బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు మేడి రాజు ఆవేదన



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే**
**సెప్టెంబర్ 18 రామన్నపేట ప్రతినిధి**

రామన్నపేట మండలం ఉత్త టూర్గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రస్తుతం అధ్వానంగా మారి, ప్రజలకు ఉపయోగపడని పరిస్థితిలో ఉందని టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మేడి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై 2018 లో ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేసి,ఎస్సీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. దాదాపు గా 8 సం రాలు అయినా రోజులు గడుస్తున్నాయి కానీ ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని ఆయన 8 సం రాల దీర్ఘ కాల ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను మరమ్మతులు చేసి, అవసరమైన మౌలిక వసతులు కల్పించి, గ్రామంలోని ఎస్సీ కుటుంబాలు,యువత, మహిళలు మరియు ప్రజా కార్యక్రమాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన బాధ తత్వ హృదయంతో కోరారు. 2018లో ఇచ్చిన వినతిపత్రానికి ఇప్పటికైనా స్పందించి,కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మేడి రాజు డిమాండ్ చేశారు.

# నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం.



**నడిగూడెం, సెప్టెంబర్ 18(మీడియా టుడే)–:** నడిగూడెంమండల ంలోని వల్లాపురం గ్రామంలో నూతన గ్రామపం చాయతీ, మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఉపాధి హామీ పనుల కింద 30 లక్షల రూపాయల తో ఈ భవనాలను ర్మించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో మల్సూర్ నాయక్, స్థానిక సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో,సర్పంచ్ కేసగాని సరితలక్ష్మణ్ మాట్లాడుతూ ఈ భవనాలు నిర్మాణం పూర్తయితే ప్రజలకు పరిపాలన సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సమావేశాల నిర్వహణకు విలవుతుందని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండడానికి ఈ భవనాలు ఉపయోగపడతాయని తెలిపారు. భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఈపిఆర్ లావణ్య,గ్రామ కార్యదర్శి రణబోతు మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కోట చంద్రశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు మహిళా సమైక్య సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నిండుచర్ల వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కోర్ట్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన గణనాథుని పూజలు

**నూతి.విజయ్ కుమార్**

**మీడియాటుడే ,సెప్టెంబర్ 17**



గణనాథుని పూజలు ముగించుకొని నిమజ్జ నానికి తరలి వెళ్తున్న గణనాథుని లడ్డు ఉప్పల్ కోర్టులో ఉన్న న్యాయ వాదులు వేలంపాట నిర్వహించారు ఈ వేలం పాటలో హైకోర్టు న్యాయవాది కోండ్రోన్ పల్లి గిరిబాబు గారు లడ్డున కైవసం చేసుకున్నారు అనంతరం కోర్టులు ఏర్పాటు చేసినట్టి గణనాధునికి నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించిన న్యాయవాదులు రంగారెడ్డి జిల్లా కోర్టు ఉపాధ్యక్షులు రమేష్ కుమార్ బొట్టు గారు మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గారు ఆర్గనైజింగ్ సెక్రెటరీ నర్సింగ్ నరేష్ గారు రామకృష్ణ గారు బరంపేట చందు గారు రజనీకాంత్ రెడ్డి గారు ప్రసన్నకుమార్ గారు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా,దృఢ సంకల్పంతో అడుగు వేసినటువంటి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



నిరుద్యోగ యువతకు ఇది ఒక సువర్ణ అవకాశం జాబ్ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలి అని కోరినటువంటి చిలుకూరు మండల పార్టీ అధ్యక్షుడు కీతా.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పింప్రాతి హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు గన్నా అశోక్...రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో, కోదాడ ఎమ్మెల్యే లిశ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి పర్యవేక్షణలో ఈ నెల 19న కోదాడలో లిమెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు ప్రస్తుతానికి ఇప్పటి వరకు 330 కంపెనీలలో 30,500 మంది నిరుద్యోగులు ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్నారు. కావున ఇంకా చేసుకొని వారు త్వరగా౹ు= కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. మీ రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసుకోండి. ఈ సమాచారాన్ని మీ స్నేహితులు, నిరుద్యోగ యువతకు షేర్ చేయండి అని తెలిపారు ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం ఒక ఇంటికి భరోసా సమాజంలో గౌరవం మరియు ఆర్థిక ఎదుగుదలకు ఎంతో అవసరం అని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టెన్త్, ఇంటర్,డిగ్రీ,బీటెక్ తదితర ఉన్నత విద్యలు అభ్యసించి ఎటువంటి జాబ్ లేకుండా ఉన్నటువంటి నిరుద్యోగులకు కొంత ఉపాధి ఊరట కలిగించేందుకే ఈ ప్రయత్నం అని దీని ద్వారా సమాజంలో ఎంతో కొంత మార్పు వచ్చింది యువత చెడు వ్యసనాల బారిన పడకుండా కుటుంబ నిర్వహణ ఆర్థిక ఎదుగుదల్లో ఉంటారని ఉద్దేశంతో ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని స్థానిక మంత్రి మరియు ఎమ్మెల్యే ఏర్పాటు చేస్తున్నారని తెలియపరచడం జరిగింది చిలుకూరు మండల పరిధిలోని అన్ని గ్రామల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మీ గ్రామాలలో ఉన్న నిరుద్యోగులను గుర్తించి వారిని మీ వెంట తీసుకొని జాబ్ మేళా లో పాల్గొనవాల్సింది మండల పార్టీ అధ్యక్షుడు కీత వెంకన్న, ప్రధాన కార్యదర్శి పింప్రాతి హనుమంతరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గన్నా అశోక్ లు మండల వ్యాప్తంగా అందరికీ తెలియపరిచారు

## త్రిపురారం మండల యువతీ, యువకులకు ముఖ్య విజ్ఞప్తి

**త్రిపురారం సెప్టెంబర్ 18 మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో )**




ఎస్సై పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ త్రిపురారం మండల పరిధిలోని గ్రామాల్లో ఎస్సై పోలీస్ కాన్స్టేబుల్ (పీసీ ) ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతీ, యువకులకు ఒక మంచి అవకాశం.నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు.ఉచిత కోచింగ్యువతీ, యువకులకు ప్రత్యేక హాస్టల్ వసతిహాస్టల్ వసతి కూడా ఉచితంఎంట్రన్స్ టెస్ట్:20.09.2026మిర్యాలగూడఈ ఎంట్రన్స్ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచిత కోచింగ్ మరియు హాస్టల్ వసతి కల్పించబడుతుంది.కావున త్రిపురారం మండలంలోని గ్రామ సర్పంచులు ఈ సమాచారాన్ని తమ గ్రామాల లోకల్ వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసి, ూ×/పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతీ, యువకులు ఎంట్రన్స్ టెస్ట్‌కు హాజరయ్యేలా ప్రోత్సహించగలరు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు రేపు త్రిపురారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు.?? వాట్సాప్ నంబర్: 8712670196అభ్యర్థులు పై నంబర్‌కు వాట్సాప్ మెసేజ్ ద్వారా కూడా తమ వివరాలను తెలియజేయవచ్చు.

## బాలాపూర్ గణనాథుని దర్శనానికి డిప్యూటీ సీఎంకు ఆహ్వానం



**బాలాపూర్,(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 18:**

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు హాజరై గణనాథుని దర్శించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డితో పాటు బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవాల విశిష్టత, ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉత్సవాల వివరాలను డిప్యూటీ సీఎంకు వివరించారు. గణేష్ ఉత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు సంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోటి ఎకరాలు 22A లో ఉందని

# కేటీఆర్, హరీష్ రావు దుష్ప్రచారం చేస్తున్నారు

**నిర్మల జగ్గారెడ్డి -బీఆర్ఎస్ హయాంలో ధరణి తెచ్చి, 22.93 లక్షల ఎకరాలు 22ఏ లో పెట్టారు**

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ విస్తీర్ణాన్ని ఏడు లక్షల ఎకరాలకు తగ్గించాం**

**ప్రస్తుతం 22ఏలో కేవలం 3.75 లక్షల ఎకరాలు మాత్రమే ఉంది**

**ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు**

**తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో అక్రమంగా అసైన్డ్ భూములను బీఆర్ఎస్ వాళ్లు దోచుకున్నారు**

**కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ దోచుకున్న భూముల వివరాలన్నీ బయటపెడతాం**

**డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 18.**

కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్, హరీష్ రావు 22(ఏ) జాబితా విషయంలో దుష్ప్రచారం సాగిస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ధరణి తీసుకొచ్చి, ఏకంగా 22.93 లక్షల ఎకరాలు 22(ఏ)లో పెట్టిన వాళ్లే.. ఇప్పుడు అవాకులు, చవాకులు పేలుతున్నారని విమర్శించారు. డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత జాబితాలో ఉన్న భూముల విస్తీర్ణాన్ని 7 లక్షల ఎకరాలకు తగ్గించామని ఆయన వివరించారు. ప్రస్తుతం 22 ఏ లో కేవలం 3.75 లక్షల ఎకరాల భూమి మాత్రమే ఉందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. కేటీఆర్, హరీష్ రావు మాత్రం ప్రజలను గందరగోళానికి గురి చేసేలా కోటి ఎకరాలు 22(ఏ) లో ఉందని దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో, ధరణిని అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ నేతలు అసైన్డ్ భూములను దోచుకున్నారని ఆయన వివరించారు.బీఆర్ఎస్ నేతలు దోచుకున్న భూముల వివరాలను బయట పెడతాం,తొమ్మిదిన్నరేళ్ల పాలనలో అడ్డగోలుగా పట్టాలు సృష్టించి, బీఆర్ఎస్ నేతలు దోచుకున్న భూముల వివరాలన్నింటినీ బయట పెడతామని ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం వెల్లడించారు. కేసీఆర్ ఆర్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరిగిందన్నారు. బిల్లులు రాక ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం కట్టిన బిఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. అప్పుల భారం ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రజా పాలనలో హామీలన్నింటిని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుక్షణం తపిస్తున్నారని అన్నారు.దళితులను అవమానించిన బీఆర్ఎస్ నేతలుఫామ్ హౌస్ ముందు డప్పు కొట్టిన దళితులను అవమానించేలా, ఆ రోడ్లను పసుపు నీళ్లతో శుద్ధి చేశారని ఆయన అన్నారు. స్పీకర్ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 30 నెలల్లో ఇచ్చిన, ఇవ్వని హామీలను నెరవేరుస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో కొత్త పాలసీలు తెచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని వివరించారు.బీఆర్ఎస్ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకొని, ఎంపీగా గెలిచిన రఘునందన్ రావు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అని మాట్లాడడం విడ్డూరంగా ఉందని విలేకరులు అడిగిన ప్రశ్నకు సత్యం శ్రీరంగం సమాధానం ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకోవడం వల్లనే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారని అన్నారు. విలేకరుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ చేర్యాల ఆంజనేయులు, సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘు గౌడ్, మునిపల్లి సత్యనారాయణ, కూన సంతోష్, పట్టణ అధ్యక్షులు కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు రాజకీయ అవకాశం ఎప్పుడొస్తుంది?

**ప్రచారానికి యువత.. పోరాటాలకు యువత.. మరి నాయకత్వానికి ఎందుకు కాదు?**

**"యువతే భవిష్యత్తు" అనే మాటలు ఎన్నికల వేళ నిర్ణయాలుగా మారుతాయా?- బెల్లి జగదీష్ యాదవ్, అడ్వకేట్**

**ములుగు సెప్టెంబర్ 18 (మీడియా టుడే )**

"యువతే దేశానికి వెన్నెముక.. యువతే భవిష్యత్తు.. యువతే రేపటి నాయకత్వం".. రాజకీయ వేదిక ఏదైనా ఈ మాటలు వినిపిస్తూనే ఉంటాయి. యువతను ప్రోత్సహిస్తామని, కొత్త తరం నాయకత్వాన్ని తయారు చేస్తామని పార్టీలు చెబుతుంటాయి. కానీ అసలు ప్రశ్న మాత్రం ఒక్కటే..యువతపై నిజంగా నమ్మకం ఉంటే.. ఆ నమ్మకం రాజకీయ అవకాశాల్లో ఎందుకు కనిపించదు? ఎన్నికలు వచ్చినప్పుడు ప్రచార వాహనాలపై ముందుండేది యువతే. ఇంటింటికీ తిరిగి ఓట్లు అడిగేది యువతే. సభలకు జనాన్ని సమీకరించేది యువతే. సోషల్ మీడియాలో పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది యువతే. రోడ్లపై నిరసనలు, ధర్నాలు, పోరాటాల్లో ముందుండేది కూడా యువతే.అయితే ఎన్నికల్లో ప్రజల ముందుకు అభ్యర్థిగా నిలబడే అవకాశం వచ్చినప్పుడు మాత్రం యువత వెనక్కి ఎందుకు వెళ్లాలి?

**జెండా మోసే చేతులు.. నాయకత్వం ఎందుకు కాదు?**

రాజకీయ పార్టీలకు కార్యకర్తలు అవసరం. అందులో యువత కీలకం. కానీ యువతను కేవలం జెండాలు మోసే శక్తిగా, నినాదాలు చేసే గొంతుగా, ప్రచారం నిర్వహించే బలంగా మాత్రమే చూడటం సరిపోతుందా? యువతలో నాయకత్వ సామర్థ్యం ఉంటే దాన్ని గుర్తించాలి. ప్రజల్లో తిరుగుతున్నారా? ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారా? పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నారా? ప్రజలతో సంబంధం ఉందా? నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఉందా? ఇవన్నీ పరిశీలించి ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీలపై కూడా ఉంది.యువతను ఉపయోగించు కోవడం ఒకటి.. యువతను నాయకత్వంగా తీర్చిదిద్దడం మరొకటి.

**"అనుభవం లేదు" అనే మాటకు ముగింపు ఎప్పుడు?**

యువతకు టికెట్ ఇవ్వాలంటే అనుభవం కావాలని అంటారు. కానీ అనుభవం ఎలా వస్తుందిఅవకాశం లేకుండా అనుభవం వస్తుందా?బాధ్యత ఇవ్వకుండా నాయకత్వం తయారవుతుందా?పోటీకి నిలబెట్టకుండా ప్రజల్లో ఎవరి సామర్థ్యం తెలుస్తుంది? అనుభవం పేరుతో ప్రతి ఎన్నికలో పాత ముఖాలకే అవకాశం ఇస్తే.. కొత్త నాయకత్వం ఎప్పుడు ఎదుగుతుంది? యువతకు చిన్నస్థాయి బాధ్యతలు, సంస్థాగత పదవులు, ప్రజా సమస్యలపై పనిచేసే అవకాశాలు, నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించినప్పుడే భవిష్యత్ నాయకత్వం తయారవు తుంది.



**టికెట్ హక్కు కాదు.. కానీ అవకాశం మాత్రం కావాలి**

ప్రతి యువకుడికి ఎన్నికల టికెట్ ఇవ్వాలనే నిబంధన లేదు. టికెట్ అనేది రాజకీయ పార్టీల నిర్ణయం. గెలుపు అవకాశాలు, ప్రజాదరణ, సామాజిక సమీకరణాలు, పార్టీ బలం వంటి అనేక అంశాలను పార్టీలు పరిగణనలోకి తీసుకుంటాయి.అయితే అదే సమయంలో..ప్రజల్లో పనిచేసిన యువతను కేవలం కార్యకర్తగా మాత్రమే చూడాలా?ప్రజా సమస్యలపై సంవత్సరాలుగా పోరాడుతున్న యువకుడి సామర్థ్యాన్ని పరిశీలించకూడదా? పార్టీ కోసం సమయం, శ్రమ, శక్తిని పెట్టిన యువ నాయకత్వానికి ఒక దశలో ప్రత్యక్ష రాజకీయ అవకాశం ఇవ్వకూడదా?

**ఇదే అసలు చర్చ**

యువత కూడా ప్రశ్నించాలి.. తమను తాము కూడా ప్రశ్నించుకోవాలి.అవకాశం కావాలని కోరే యువత కూడా కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.ప్రజల కోసం నేను ఏం చేశాను?నా ప్రాంతంలోని సమస్యలు నాకు తెలుసా?ప్రజలు నన్ను ఎందుకు నమ్మాలి?పదవి లేకపోయినా ప్రజల మధ్య ఉన్నానా?ఎన్నికలు లేనప్పుడు కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నానా?ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగిన యువతే నాయకత్వ అవకాశాలను కోరే నైతిక బలాన్ని సంపాదించగలదు.

**ఐదేళ్లు ప్రజలతో ఉంటే.. ఎన్నికల సమయంలో గుర్తింపు అవసరం ఉండదు**

ఎన్నికలకు ఆరు నెలలు ముందు ప్రజల మధ్య కనిపించడం రాజకీయ నాయకత్వానికి సరిపోదు. ప్రజా సమస్య వచ్చినప్పుడు ముందుకు రావాలి. విద్య, ఉపాధి, రైతులు, యువత, రోడ్లు, తాగునీరు, ఆరోగ్యం వంటి స్థానిక సమస్యలపై నిరంతరం స్పందించాలి.ఎన్నికల కోసం ప్రజల వద్దకు వెళ్లే యువత కాదు.. ప్రజల కోసం ఎన్నికలను ఎదురుచూడని యువత కావాలి.అలాంటి నాయకత్వం ప్రజల్లో ఏర్పడితే.. టికెట్ కోసం పార్టీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుంది. ప్రజలే తమ నాయకత్వాన్ని గుర్తించే పరిస్థితి ఏర్పడుతుంది.

**పార్టీలకు ఇది కూడా ఒక పరీక్షే**

యువతను సభలకు తీసుకురావడం సులభం. కానీ నిర్ణయాలు తీసుకునే టేబుల్ వద్ద కూర్చోబెట్టడం అసలు పరీక్ష.యువతను "భవిష్యత్తు" అని పిలవడం సులభం. కానీ ఆ భవిష్యత్తుకు నేటి నుంచే బాధ్యతలు అప్పగించడం మాత్రం రాజకీయ సంకల్పాన్ని కోరుతుంది. కొత్త నాయ కత్వం రావాలంటే కొత్తవారికి అవకాశం ఇవ్వాలి. అవకాశం ఇచ్చినవారిలో సామర్థ్యం ఉన్నవారిని గుర్తించాలి. సామర్థ్యం ఉన్నవారికి బాధ్యతలు పెంచాలి. ఇదే సహజమైన నాయకత్వ వికాస ప్రక్రియ.చివరికి ప్రశ్న యువతదే కాదు.. పార్టీలదీయువతను కేవలం ప్రచార బలంగా చూస్తారా?లేక రాజకీయ నాయకత్వంగా తీర్చిదిద్దుతారా? జెండాలు పట్టే చేతులకు బాధ్యతలు ఇస్తారా?నినాదాలు చేసే గొంతులకు నిర్ణయాల్లో స్థానం కల్పిస్తారా?ప్రజల కోసం పోరాడే యువతను ప్రజాప్రతినిధులుగానిలబడేస్థాయికితీసుకెళ్తారా?"యువతే భవిష్యత్తు" అని చెప్పడం ఇక సరిపోదు. ఆ భవిష్యత్తుకు వర్తమానంలోనే ఎంత స్థానం ఇస్తున్నారన్నదే అసలు ప్రశ్న.రాజకీయాల్లో తరాల మార్పు మాటల్లో కాదు.. అవకాశాల్లో కనిపించాలి.యువతను ప్రోత్సహిస్తున్నామని చెప్పే ప్రతి రాజకీయ పార్టీకి ఇదొక ప్రశ్న.అవకాశం కోసం ఎదురుచూస్తున్న ప్రతి యువకుడికి ఇదొక సవాలు.యువతకు జెండా ఇచ్చే రాజకీయాలు కావాలా?లేక జెండాతో పాటు నాయకత్వ బాధ్యత కూడా ఇచ్చే రాజకీయాలు కావాలా?సమాధానం ఎన్నికల వేళ తీసుకునే నిర్ణయాల్లోనే కనిపించాలి.

# దానం నాగేందర్‌పై హైకోర్టు తీర్పు

**కాంగ్రెస్‌కు చెంపపెట్టు: బీఆర్ఎస్ నేత ఎం.డి. జానీ**

**ములుగు, సెప్టెంబర్ 18:( మీడియా టుడే)**




దానం నాగేందర్ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ నేత ఎం.డి. జానీ అన్నారు. ఒక పార్టీ గుర్తుపై పోటీ చేసి ప్రజల ఓట్లతో గెలిచిన అనంతరం మరో రాజకీయ పార్టీలోకి వెళ్లడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, ఓటర్ల విశ్వాసానికి విరుద్ధమని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఒక పార్టీపై, ఆ పార్టీ అభ్యర్థిపై నమ్మకంతో ఓటు వేసి గెలిపిస్తారని, ఆ తర్వాత ప్రజల తీర్పును పక్కనపెట్టి పార్టీ మారితే తనను గెలిపించిన ఓటర్లకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. "ఒక పార్టీ గుర్తుపై గెలిచి.. మరో పార్టీలో చేరడం సరైన రాజకీయ పద్ధతి కాదు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉంది. పార్టీ మారాలనే నిర్ణయం తీసుకుంటే ముందుగా పదవికి రాజీనామా చేసి తిరిగి ప్రజల ముందుకు వెళ్లి వారి తీర్పు కోరాలి. ప్రజల ఓట్లతో వచ్చిన పదవిని కొనసాగిస్తూ రాజకీయ పార్టీ మార్చడం ఓటర్ల విశ్వాసాన్ని అవమానపరచడమే" అని ఎం.డి. జానీ అన్నారు. దానం నాగేందర్ అనర్హతకు సంబంధించి హైకోర్టు తీర్పు ప్రజా తీర్పు విలువ, ప్రజాప్రతినిధుల బాధ్యత, పార్టీ ఫిరాయింపుల అంశంపై మరోసారి చర్చకు దారితీసిందని పేర్కొన్నారు. ప్రజలు ఏ పార్టీకి ఓటు వేసి గెలిపించారో ఆ ప్రజా తీర్పును గౌరవించాలని, రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీ మారే ముందు ప్రజల విశ్వాసాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. హైకోర్టు తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తోందని, ప్రజా తీర్పు ప్రాధాన్యతను కాపాడే దిశగా ఈ పరిణామాన్ని చూస్తున్నామని ఎం.డి. జానీ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, వారి తీర్పును గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

# రోడ్డు పూర్తిచేయకుంటే దీక్షకు పూనుకుంటా

**" గుండ్లపల్లి--పొత్తూర్" రోడ్డుపై సర్కారుకు అల్టిమేటం**

**అసెంబ్లీలో రోడ్ల దుస్థితిని ప్రస్తావించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 18 :**
కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి పొత్తూర్ వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని, లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో మానకొండూర్ నియోజకవర్గంలోని రోడ్ల సమస్యలను ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీ సమావేశాల్లో చాలా సార్లు రోడ్ల గురించి ప్రస్తావించడం జరిగిందని, పంచాయతీరాజ్, రోడ్లు--భవనాల శాఖల పరిధిలో పలు రోడ్ల నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కాగితాలపై అనుమతులు మంజూరవుతున్నప్పటికీ, అందుకు అనుగుణంగా నిధులు విడుదల కాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణాలు పూర్తికాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడటంతోపాటు ప్రభుత్వ ప్రతిష్టకు కూడా కొంత ఇబ్బంది కలుగుతోందని ఆయన స్పష్టం చేశారు.గుండ్లపల్లి--పొత్తూర్ రోడ్డు నిర్మాణం విషయంలో కాంట్రాక్టర్ పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదని, గతంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని కవ్వంపల్లి తెలిపారు. సమస్యను పరిష్కరించి పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్‌ను కోరుతున్నప్పటికీ ఆయన సుముఖంగా లేరని సభ దృష్టికి తీసుకెళ్లారు.పాత బిల్లులను వెంటనే చెల్లించి గుండ్లపల్లి--పొత్తూర్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని ఇప్పటికే ఆ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చానని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణం పూర్తికాకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టక తప్పదని ఆయన స్పష్టం చేశారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.

## గణపతి బప్పా మోరియా




**మీడియాటుడే సెప్టెంబర్ 17**
రామంతాపూర్ దీతీం సీనియర్ నాయకురాలు లక్ష్మి భాయ్ ఆధ్వర్యంలో భవాని నగర్ లోని గణేష్ మండపం వద్ద అన్నదానం కార్యక్రమం జరిపించారు.

## తెలంగాణ సాయుధ వారోత్సవాల ముగింపు

**భూమి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన గట్టు గోపాలకృష్ణయ్య**

**సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ**



**నడిగూడెం, సెప్టెంబర్ 18(మీడియా టుడే)-:**
తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం రోజు కరివిరాల గ్రామంలో తెలంగాణ ల పోరాటం యోధుడు కామ్రేడ్ గట్టు గోపాలకృష్ణయ్య స్తూపం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఎగరవేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విజ్ఞప్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన గట్టు గోపాల కృష్ణయ్య ప్రాణాలు అర్పించారనిఅన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోరుట్ల శ్రీనివాస్ ఎస్కే మస్తాన్ పుచ్చ అంజయ్య గార్లపాటి వెంక రెడ్డి సయ్యద్ హుస్సేన్ రణబోతు సతీష్ రెడ్డి శాఖ కార్యదర్శి కేసగాని భద్రయ్య మిడిదొడ్డి నాగయ్య మద్రిపల్లిపాపయ్య

## కొండాపూర్‌లో విద్యుత్ సమస్య పరిష్కరించాలి

**సర్పంచ్ సొప్పరి పుష్ప తానేష్**

**జగదేవ్ పూర్ :సెప్టెంబర్ 18, (మీడియా టుడే)**



జగదేవ్‌పూర్: మండలంలోని కొండాపూర్ గ్రామంలో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించాలని సర్పంచ్ సొప్పరి పుష్ప తానేష్ కోరారు. ఈ మేరకు శుక్రవారం గజ్వేల్ విద్యుత్ శాఖ డీఈ, ఏఈలను కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామంలో చాలా కాలంగా తక్కువ వోల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న 15 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 25 కేవీ డీటీఆర్ ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యను పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుని విద్యుత్ సౌకర్యాన్ని మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ పుష్ప తానేష్ తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

## నల్లమలలో ఫోర్ జి నెట్వర్క్ సేవలు

**జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**




**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 18):**
నాగర్ కర్నూలు జిల్లాలోని నల్లమల అడవి ప్రాంతం తోపాటు మారుమూల ప్రాంతాలలో బిఎస్ఎన్ఎల్ 4జి సాచురేషన్ మోడ్స్ కమ్యూనికేషన్ టవర్ల ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ ఆదేశించారు. చెంచు గిరిజన ప్రాంతాలకు మెరుగైన నెట్వర్క్ అందేలా చర్యలు చేపట్టాలని చూపించారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు ఇబ్బంది కలగకుండా నిబంధన మేరకు టవర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## గ్రామ పంచాయతీ కార్మికుడు గొర్ల రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 18:రామన్నపేట,ప్రతినిధి**



శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుని గొర్ల నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి రామన్నపేట మండల కేంద్రానికి చెందిన గొర్ల నాగరాజు కొంతకాలం నుండి గొంతు క్యాన్సర్ తో బాధపడుతూ గురువారం రోజున మరణించడం జరిగింది అట్టి కుటుంబానికీ 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ఇవ్వాలని సిపిఐ ఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు కోరారు. సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగరాజు భార్యకు ఉపాధి కల్పిస్తూ నాగరాజు కి ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారు పోశనకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్, సిఐటియు నాయకులు పల్లె సత్యం,చల్ల చిన్నరాజు,గంజి అశోక్, కడారి రాములు,బచ్చ లింగస్వామి,మాల్గా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## చందాపూర్ మాజీ సర్పంచ్ బిజ్జల వెంకటేశ్వర్లు మృతి

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 18):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం చందాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బిజ్జల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన ఆయన మృతి చందాపూర్ లో విషాదఛాయలు అలముకున్నాయి. వెంకటేశ్వర్లు మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు తమ సంతాపం చేశారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి, సెప్టెంబర్ 18.**
గణనాథుని నిమజ్జనాలు జరగనున్న సంగారెడ్డి మహబూబ్ సాగర్, సదాశివపేట ఊబ చెరువులను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.శోభాయాత్ర మార్గాల్లో రోడ్ల పరిస్థితి, మరమ్మతులు, నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్, లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీసంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వినాయక శోభాయాత్రలు, నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు, సదాశివపేట ఊబ చెరువులను జిల్లా ఎస్పీ సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా అవసరమైన లైటింగ్, క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. గణేష్ శోభాయాత్రలు జరిగే మార్గాల్లో రోడ్ల పరిస్థితి, అవసరమైన మరమ్మతులు, నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్, భద్రతా లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వెంబడి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపిఎస్., సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన సంతోష్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉడుతల సుక్కమ్మ మృతదేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 18:రామన్నపేట,ప్రతినిధి**







రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన ఉడతల శ్రీను తల్లి సుక్కమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మునిపంపుల గ్రామానికివెళ్లిమృతదేహానికి పూలమాల లువేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబో యిన మల్లేశం, పల్లివాడ ఇంద్రపాల నగరం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్,గర్దాస్ విక్రమ్, మాజీ ఎంపీటీసీ సర్పంచులు గాదె పారిజాత,డోగ్గిపర్తి జానకి, రాములు,రేఖ యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ల అశోక్,ఉప సర్పంచ్,తాళ్ల క్రాంతి కుమార్,నాయకులు బత్తుల వెంకన్న,ఆవుల నరేందర్,మామిడి పాండు రెడ్డి,మామిళ్ళ కుమార్, ఆవుల శ్రీధర్,వార్డు మెంబర్లు మేకల రాములు,కునూరు లక్ష్మమ్మ,నాయకులు కాయ యాదయ్య, గుండాల గణేష్, కునూరు లింగస్వామి,ఎడవెల్లి నరసింహ,యాదయ్య, వెంకన్న,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో గోవిందరావుపేట తహసీల్దార్

**భూమి మార్పిడికి రూ.14 వేలు డిమాండ్**

**రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు**




ములుగు,(గోవిందారావుపేట) సెప్టెంబర్ 18 మీడియా టుడే
భూమి మార్పిడి కోసం రూ.14 వేల లంచం తీసుకుంటున్న గోవిందరావుపేట తహసీల్దార్ సృజన్‌కుమార్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శుక్రవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం డిమాండ్ చేశారంటూ అందిన ఫిర్యాదు మేరకు పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు దాడి చేపట్టారు.లంచం తీసుకుంటున్న సమయంలో తహసీల్దార్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు కార్యాలయంలోసోదాలు తనిఖీలు నిర్వహించారు.లంచం ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించారు.ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య మాట్లాడుతూ.. భూమి మార్పిడి కోసం తహసీల్దార్ సృజన్‌కుమార్ డబ్బులు డిమాండ్ చేశారంటూ ఫిర్యాదు అందిందని తెలిపారు.పక్కా సమాచారంతో దాడి చేసి రూ.14 వేల లంచం తీసుకుంటున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు వెల్లడించారు.తదుపరి తహసీల్దార్‌ను వరంగల్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు.

## క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలించిన టిఆర్వీకె భువనగిరి ప్రధాన శాస్త్రవేత్తలు

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు18(మీడియా టుడే):**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎంమండలం ఆత్మకూరు క్లస్టర్ పరిధిలో గల రైతుల పంటచేనులను క్షేత్రస్థాయిలో పరిశీలన నిమిత్తం సందర్శించిన టిఆర్వీకె భువనగిరి ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ డి .శ్రీలత , కెవికె కంప సాగర్ శాస్త్రవేత్తలు రాములమ్మ ,స్వాతి ఆత్మకూరు(ఎం)మండలంలోని ప్రధాన పంటలైన వరి,పత్తి , కంది మరియు ఆముదం పంటలను పరిశీలించి తగిన సూచనలు, సస్యరక్షణ చర్యలకు సంబంధించి రైతులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాతుపాటి శ్రీనివాసులు, ఆత్మకూరు(ఎం)క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి రాజశేఖర్, రైతు సోదరులు మజ్జిగ అశోక్, పినింటీ మోహన్ రెడ్డి,కె బీరయ్య,యాస రవిందర్ రెడ్డి,బిక్షపతి,తదితర రైతులు పాల్గొనడం జరిగింది.

## తిమ్మాపురం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం


**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు18(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం రోజు అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ లో బాగంగా పోషణ మాసం కార్యక్రమంలో పిల్లలకు, తల్లులకు, బాలింతలకు పౌష్టికాహారంపైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొస్న లక్ష్మికిష్టయ్య యాదవ్, అంగన్వాడీ సూపర్వైజర్ జి వాణిశ్రీ, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఆయా ఎండీ నస్రీన్, ఆశకార్యకర్త రాచమల్ల రజిత, పిల్లలు, తల్లులు, బాలింతలు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల క్లస్టర్‌లో ఎన్ఎఫ్ సిఆర్పీల పనితీరుపై సమీక్ష

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు18(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో అమలు చేస్తున్న నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్ )కార్యక్ర మంలో భాగంగా నిర్వహి స్తున్న కార్యక్రమాల పురోగతిని ఎన్ఎంఎన్ఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ విక్రమ్ సమీక్షించారు. స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్ సమక్షంలో ప్రకృతి వ్యవసాయం డ సీఆర్పీల పనితీరు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న సహజ వ్యవసాయ కార్యక్రమాలు, రైతులకు కల్పిస్తున్న అవగాహన తదితర అంశాలను సమీక్షించారు. సహజ వ్యవసాయ పద్ధతులపై రైతులకు మరింత అవగాహన కల్పించి, కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు జంగ రవి, మేడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని వస్తువులు వాడుతున్నందున రాజస్థాన్ స్వీట్ హౌస్ సీజ్ చేసిన ఫుడ్ ఆఫర్



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు18(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో రాజస్థాన్ టీ స్టాల్ సీజ్ చేయడం జరిగింది. ఫుడ్ ఆఫీసర్ నాణ్యత లేని వస్తువులు వాడడం వల్ల అంత నాసిరకం వస్తువుల వల్ల ఫుడ్ఆఫీసర్ వచ్చి సీజ్ చేయడం జరిగినది. ఇలాంటి ఆలోచన ఇలాంటి నాసిరకం ఉన్న వస్తువులు ఎవరైనా వాడేది ఉంటే ముందు జాగ్రత్త పాటించాలని కోరుచున్నాము లేదంటే చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోబడుతున్నది కాబట్టి మన గ్రామంలో కూడా ఎవరైనా ఇలాంటి అభద్రతా లోపానికి గురైతే తస్మా జాగ్రత్త అంటు గ్రామస్తులు హెచ్చరించారు.

# ఎఐకెఎంఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి బాహుపేటలో ఇంటింటి ప్రచారం



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు18(మీడియా టుడే):** అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కె ఎం ఎస్) జాతీయ మహాసభలు సెప్టెంబర్ 28,29,30 తేదీలలో ఖమ్మంలో జరగనున్నాయి. ఈ మహాసభలను విజయవంతం చేయాలని యాదగిరిగుట్ట మండలం బాగుపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల నుండి తోచిన విధంగా ఆర్థిక సహకారాన్ని పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీ పీ ఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్. సీత ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పంజాల మురళి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన బి స్మార్ట్ జిల్లా కమిటీ



**ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు18(మీడియా టుడే):** బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొండూరి మల్లేశం గౌడ్, కోశాధికారి సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు తీగల జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఆబోతుల కీర్తి జిల్లా విద్యాధికారి బిక్షపతిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ జిల్లా బీబీనగర్ మండల అధ్యక్షులు కోణార్కరావు, కాశీ విశ్వనాథ్, మంజు బాబా, తదితరులు పాల్గొన్నారు.


# సోలింపురం నల్ల పోచమ్మ దేవాలయాన్ని సందర్శించిన బైరి విశ్వనాథం గౌడ్




**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు18(మీడియా టుడే):** జనగామ జిల్లా తరిగొప్పల మండలం సోలింపురం గ్రామంలో నల్ల పోచమ్మ దేవాలయం సందర్శించిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ భైరి విశ్వనాథం గౌడ్ - విజయలక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భైరి నిహారిక -విష్ణు, బైరగోని కవిత- శ్రీనివాస్, కొయ్యాడి యాదగిరి, హిమశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత గాలికి వదిలేసిన హోటళ్లలో అధికారుల కొరడా

## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో హోటళ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్ శివశంకర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు18(మీడియా టుడే):** టీజీ ఎస్ఎఎఫ్ఈ(౧+ రాూఖీజు) కమిషనర్ ఆదేశాల మేరకు యాదాద్రి జోనల్ అధికారిని వి జ్యోతిర్మయ్ ఆధ్వర్యంలో హోటళ్లు, రెస్టారెంట్లు, ధాబాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తనిఖీల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివశంకర్రెడ్డి ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో పలు హోటళ్లను తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ద్వారక హోటల్లో సుమారు 25 కిలోల పాడైపోయిన ఆహార పదార్థాలను గుర్తించి ధ్వంసం చేశారు. అనుమానాస్పద రంగులను కూడా గుర్తించారు. లోపాలను సరిదిద్దుకోవాలని ఇంప్రూవ్మెంట్ నోటీసు జారీ చేయుటకు ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ అధికారిని పి స్వాతికి సిఫారసు చేయడం జరిగింది. అనుమానాస్పద ఆహార పదార్థాల నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. బాబా రామ్దేవ్ హోటల్లో తనిఖీలు నిర్వహించగా ఫుడ్ లైసెన్సు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించి నోటీసు జారీ చేశారు. లైసెన్సును ప్రాంగణంలో ప్రదర్శించకపోవడం తోపాటు ఆహార పదార్థాలకు సరైన లేబుళ్లు లేకపోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, అపరిశుభ్రమైన పరిసరాల్లో ఆహారాన్ని నిల్వ చేయడం వంటి లోపాలు గుర్తించారు. హోటల్లో పురుగులు పట్టిన ఆహార పదార్థాలు, కాలం చెల్లిన కూల్డ్రింక్స్, నూనెలు, ఉల్లిపాయలు, చెకోడీలు, సమోసాలు, పకోడీలు తదితరాలను గుర్తించారు. సుమారు 150 కిలోల ఆహార పదార్థాలను వినియోగానికి అనర్హమైనవిగా గుర్తించి ధ్వంసం చేశారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా వాటిని డంపింగ్ యార్డుకు తరలించారు. హోటల్ పరిసరాల్లో డ్రైనేజీ లీకేజీ, దుర్వాసన, ఈగలు, పందులు, కోతులు సంచరిస్తుండటంతో తీవ్ర పారిశుద్ధ్య లోపాలు ఉన్నట్లు గుర్తించారు. వారి వ్యాపారాన్ని తాత్కాలికంగా ఆపివేయడం జరిగింది. లోపాలను పూర్తిగా సరిదిద్దుకోవడంతోపాటు ఫుడ్ లైసెన్సు పొందిన తర్వాతే తిరిగి వ్యాపారం ప్రారంభించాలని సూచించారు. ఇంప్రూవ్మెంట్ నోటీసు జారీకి సిఫారసు చేశారు. తనిఖీల్లో అనుమానాస్పద వంట నూనె, బాస్మతి బియ్యం నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. పరీక్షల నివేదిక ఆధారంగా నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి తెలిపారు. ఆహార వ్యాపారులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలు, పరిశుభ్రత, పారిశుద్ధ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.

# ఆలేరు నియోజకవర్గ మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

## యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి ఆలయ ఆదాయంలో వాటా ఇవ్వాలి

## ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి: ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు18(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలకు తగిన స్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపాలిటీలకు ఆదాయ వనరులు పరిమితంగా ఉన్నప్పటికీ ప్రజలకు మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సేవలను అందిస్తున్నాయని తెలిపారు. యాదగిరిగుట్టకు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, యాదగిరిగుట్ట ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన అనేక సేవలను మున్సిపాలిటీ అందిస్తోందని తెలిపారు. గతంలో యాదగిరిగుట్ట గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో ఆలయ ఆదాయంలో 30 శాతం వరకు గ్రామ పంచాయతీకి కేటాయించేవారని, ప్రస్తుతం మున్సిపాలిటీగా మారిన తర్వాత ఆ విధమైన ఆదాయ వాటా అందడం లేదని పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి స్వంత ఆదాయం పరిమితంగా ఉన్నందున ఆలయ ఆదాయం నుంచి నిధులు కేటాయించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం భూసేకరణలో భాగంగా ఇళ్లు, షాపులు, భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సైదాపూర్లోని 329.314 సర్వే నంబర్ పరిధిలో ఉన్న అర్హులైన వారికి పట్టాలు అందించాలని కోరారు. గతంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాదయాత్ర సందర్భంగా బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాదగిరిగుట్ట అభివృద్ధి పనుల్లో భాగంగా బ్రిడ్జి నిర్మాణం కారణంగా సుమారు 200 మంది వ్యాపారులు తమ షాపుల వారికి ఉపాధి తగ్గిందని తెలిపారు. షాపులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, బాధితుల జీవనోపాధికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి యాదగిరిగుట్టను సందర్శించిన సమయంలో బ్రిడ్జి తొలగింపు చేస్తామని బాధితుల సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని తెలిపారు. ఆలేరు మున్సిపాలిటీ పేరుకే మున్సిపాలిటీగా ఉండకుండా అవసరమైన నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆలేరును రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డిని బీర్ల అయిలయ్య కోరారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం ఆలేరు ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అని, ఈ డిమాండ్ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల నెరవేరు తోందని తెలిపారు. ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గం ముందంజలో ఉందని, లబ్ధిదారులు సొంత ఇళ్లు నిర్మించుకొని సంతోషంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించి, ప్రజల చిరకాల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కోరారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ప్రస్తావనకు కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఉథం ఇచ్చారు. యాదగిరిగుట్ట దేవాలయానికి రోజుకు లక్ష మంది భక్తులు వస్తున్నారని అందుకే మున్సిపాలిటీకి నిధులు కేటాయించాలని కోరుతూ 200 షాపులకు ఇబ్బంది కరంగా ఉన్న బ్రిడ్జిని తొలగించాలని కోరారు. అదేవిధంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ గా మార్చాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర నిత్యస్ఫూర్తిదాయకం

## గోరేటి వెంకన్న ప్రజా వాగ్గేయ కారుడు



**ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు18(మీడియా టుడే):** తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలు పోషించిన పాత్ర మరువలేనిదని ప్రజా వాగ్గేయకారుడు, శాసనమండలి సభ్యులు గోరేటి వెంకన్న అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో పాలకుర్తి నుంచి ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాట వీర వనితల స్ఫూర్తి యాత్ర గురువారం రాత్రి ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చేరుకున్న సందర్భంగా నిర్వహించిన ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మహిళలు నిజాం నిరంకుశ పాలన, దొరల దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని తెలిపారు. చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి తదితర వీర వనితలు తమ పోరాటాలతో మహిళల్లో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపారని పేర్కొన్నారు. అన్యాయానికి, దోపిడీకి వ్యతిరేకంగా తిరగబడితే సాధించగలమనే విశ్వాసాన్ని తెలంగాణ సాయుధ పోరాటం ప్రజల్లో కల్పించిందన్నారు. ఆ వీరవనితల జీవితాలు, పోరాట చరిత్రను నేటి మహిళలు, యువత చదివి స్ఫూర్తి పొందాలని గోరేటి వెంకన్న పిలుపునిచ్చారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ పాలకుర్తిలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ప్రారంభమైన వీర వనితల స్ఫూర్తి యాత్ర ఆరుట్ల కమలాదేవి స్వగ్రామమైన కొలనుపాక కు చేరుకుని ముగిసిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలు భూమి, భుక్తి, విముక్తి కోసం సాగించిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని తెలిపారు. మహిళా పోరాట యోధుల త్యాగాలు నేటి తరానికి నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర తో సంబంధం లేని బ్రిటిష్ వారికి, దోపిడి దార్లకు ఆనాడు ఏజెంట్ గా పనిచేసిన మతోన్మాద పార్టీ నేడు చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు చేస్తూ ప్రజల మధ్య అనైక్యత కు కుట్రలు చేస్తున్నారని నిత్యం మతసామరస్యంతో ఉండే యావత్ తెలంగాణ సమాజం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నాటి విరవనితాల పోరాట స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో సమాన హక్కులు, గౌరవం, సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో వీరవ నితల స్ఫూర్తి యాత్ర బృందం సభ్యులు ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి, కే ఎన్ ఆశాలత, బుగ్గ వీటి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా అధ్యక్షురాలు,అవ్వరు రామేశ్వరి జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, కొలనుపాక గ్రామ సర్పంచ్ యాకమ్మ,రాష్ట్ర కమిటీ సభ్యులు మెరుగు రమణ, వరలక్ష్మి, కొండా అనురాధ, సరోజ, ఆలేరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు ఇంతియాజ్ ఇర్ఫాన, ఐద్వా నాయకురాలు మోరిగాడి స్వరూప, అయిలి చంద్రకళ, మల్లెపల్లి లలిత, మాయ రాణి , ఆవుల కలమ్మ తదితరులు పాల్గొన్నారు.


# టీపీసీసీ అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారెడ్డిని సన్మానించిన సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు18(మీడియా టుడే):** సేవాదళ్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జిల్లా కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చిన సందర్భంగా సేవాదళ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి సన్మానించిన రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్శ్రీ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జిల్లా కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యారెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ అవినీతి బాగోతంపై మాట్లాడుతూ పదేళ్ల పాలన ప్రజలకు చేసింది ఏమీ లేదని, అసెంబ్లీకిరాని కేసీఆర్ , ఫామ్ హౌస్ పాలన సాగిస్తూ , ప్రజలను మోసం చేస్తూ గత పది సంవత్సరాలు చేసిన అప్పుల పాలనలో, ప్రజలకు ఏ మేలు చేయక, నేడు ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీకి రాక, రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక, కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని ఈ సమావేశంలో తెలియజేశారు. గత ప్రభుత్వం కబ్జా కాలంలో పేద రైతులు 50. నుంచి 40 సంవత్సరాలు ఉన్న భూమి పట్టాదారు పేరు మీద బదలాయించి ధరణి పేరుతో పాస్ బుక్ ఇచ్చినారు దగా మోసం గత ప్రభుత్వం కేసీఆర్ చేసిన మోసం ఎకరాల భూమిలో ప్రభుత్వ భూమిని బినామీ పేర్లతో కుటుంబ సభ్యులకు పంపిణీ చేసినాడు. అట్టి ప్రభుత్వ భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులకు పంపిణీ చేస్తానని అన్నారు. తొందర్లో పంపిణీ చేపడతారని ఈ సమావేశంలో తెలియజేశారు కుటుంబ పాలన వద్దు, ప్రజా పాలన ముద్దు అని రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ముక్కర్ల మల్లేష్ యాదవ్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, సేవాదళ్ నాయకుడు సామల రవీందర్, శ్రీనివాస్, రాజశేఖర్,అంజి గౌడ్, జల్తా రాజు, సురేందర్, యాదగిరిగుట్ట సేవాదళ్ ప్రెసిడెంట్ అంకం రాజేష్, గుండ్లపల్లి భరత్ గౌడ్, బంధారపు బిక్షపతి గౌడ్, ఎరుకల హేమెంధర్ గౌడ్, యాదగిరిగుట్ట ఐ ఎన్ టి యు సీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం రోడ్ల సమస్యపై అసెంబ్లీలో లేవనెత్తిన మల్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18(మీడియా టుడే)



నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నిలిచిపోయిన రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు. ఇబ్రహీంపట్నం నుంచి రాయపోల్, ముకునూర్, దండుమైలారం, నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పనులు ప్రారంభించి మధ్యలో నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నాగార్జునసాగర్ ప్రధాన రహదారి నుంచి యాచారం మండలంలోని నందివనపర్తి, కుర్మిద్ద, మల్కీజ్‌గూడ, మేడిపల్లి మీదుగా ఫ్యూచర్‌సిటీకి వెళ్లే రోడ్ల పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. నెలల తరబడి పనులు నిలిచిపోవడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలపై రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందిస్తూ వర్కింగ్ సీజన్ కారణంగా పనుల్లో కొంత జాప్యం జరిగినట్లు తెలిపారు. త్వరలోనే పనులను తిరిగి ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఆన్లైన్లో పంటలు నమోదు చేసుకోవాలి ఏవో డాకేశ్వర్ గౌడ్

**సజావుగా సాగుతున్న ఆన్లైన్ పంట నమోదు**

**( డిజిటల్ క్రాప్ సర్వే)- ఏవో డాకేశ్వర్ గౌడ్**



చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 18

చిన్నంబావి: వానాకాలం 2026కి సంబంధించిన ఆన్లైన్లో పంటల నమోదు ప్రతి గ్రామంలో వాలంటరీ ద్వారా అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అనుసంధానంతో ప్రతి సర్వే నెంబర్లు వేసిన పంట వివరములను ఆన్లైన్లో పొందుపరుస్తారు అని అన్నారు. ఈ పంట వివరాల ప్రకారమే ప్రభుత్వం వారు పంట కొనుగోలు చేస్తారు. కనుక వాలంటరీలు గ్రామానికి వచ్చినప్పుడు వాళ్లకు సహకరించి పంట నమోదు చేయించుకోగలరన్ని ఏవో డాకేశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం చిన్న మారూర్ గ్రామంలో పంట నమోదు కార్యక్రమమును పరిశీలించి పంటలను ఆన్లైన్లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో డాకేశ్వర్ గౌడు, ఏ ఈ ఓ రజిత , వాలంటరీ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా BJYM ఇంచార్జ్‌గా చింతల రాఘవేందర్ ముదిరాజ్

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), సెప్టెంబర్ 18:



భారతీయ జనతా యువమోర్చా (బీజేవీ) రాష్ట్ర వ్యాప్తంగా సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా వివిధ జిల్లాలకు ఇంచార్జులను నియమించింది. ములుగు జిల్లా బీజేవీ ఇంచార్జ్‌గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల రాఘవేందర్ ముదిరాజ్ను నియమిస్తూ బీజేవీ రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందే ఉత్తర్వులు జారీ చేశారు. తనకు అప్పగించిన బాధ్యతలపై రాఘవేందర్ ముదిరాజ్ స్పందిస్తూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందేకు, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లాలో బీజేవీను గ్రామస్థాయి వరకు బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. యువత సమస్యలపై పోరాటం చేస్తూ, "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" వంటి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తామని పేర్కొన్నారు. అలాగే యువతను బీజేపీ వైపు ఆకర్షించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని రాఘవేందర్ ముదిరాజ్ తెలిపారు.

# వినాయక మండపానికి రూ.33 వేల విరాళం

యాచారం, సెప్టెంబర్ 18(మీడియా టుడే):



మండలంలోని తాడిపర్తి గ్రామంలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వినాయక మండప నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం రాము రూ.33 వేల విరాళం అందజేశారు. తన కుమారుడు షణ్ముఖ తేజ్ పుట్టినరోజు సందర్భంగా నీలం రాము దంపతులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం యూత్ సభ్యులకు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా నీలం రాము మాట్లాడుతూ యువత భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు. తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా ఈ సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.

# గణిత శాస్త్రంలో కందుల రజనికి పీహెచ్.డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 18 :**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కందుల రజని డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సమీప బీజగణి తాలలో రఫ్ సెట్ల సిద్ధాంతానికి చేసిన కృషి'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. నరసింహస్వామి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అనిశ్చితి, అసంపూర్ణ సమాచారాన్ని పరిష్కరించ దంలో, డాక్టర్ రజని పరిశోధన రఫ్ సెట్ సిద్ధాంతం, సమీప బీజగణిత నిర్మాణాల అధ్యయనాన్ని ముందుకు తీసుకువెళ్తుందని తెలియజేశారు. ఆమె కృషి రఫ్ సమీప బీజగణితాల భావనను పరిచయం చేస్తుందని, రఫ్ ఐడియల్స్, రఫ్ సబ్ స్ట్రక్చర్లు, వాటి బీజగణిత ధర్మాలు, పరస్పర సంబంధాలను పరిశీలిస్తుందని వివరించారు. ఇది అనిశ్చితిలో బీజగణిత నిర్మాణాలను అన్వేషించడానికి ఒక చట్రాన్ని అందిస్తుందన్నారు. ఆమె చేసిన గణనీయమైన పరిశోధన కృషి, ఆమె అకడమిక్ నైపుణ్యాన్ని, గణిత పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలనే ఆమె నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. దీనిని అనుబంధ రంగాలలో కూడా వినియోగించే అవకాశం ఉందన్నారు. డాక్టర్ రజని సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు, ఈ విశిష్ట విద్యా సాధనకు, గణిత శాస్త్ర రంగానికి ఆమె చేసిన విలువైన కృషిని అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలి

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 18 :**

ఖైరతాబాద్‌లో కొలువుదీరిన బడా గణేష్‌ను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు నీలం మధుకు తీర్థప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనాలతో సత్కరించారు. ఖైరతాబాద్ బడా గణేష్ ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులను ఆకర్షించే మహా గణపతిగా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని, ఈ పవిత్ర క్షేత్రాన్ని ప్రతిసారి లాగే ఈ సారి కూడా దర్శించుకోవడం ఆనందంగా ఉందని నీలం మధు తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొంటూ, ప్రతి ఇంటా విఘ్నేశ్వరుని కృపతో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్, ఫౌండర్ వీణ మాధురి, రాజశేఖర్, మొగోల్, రాజు, బాబుల్, సందీప్, రాకేష్, అభిషేక్, ఉత్సవ కమిటీ సభ్యులు, ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హజరత్ సయ్యదినా కమల్ షావలి దర్గాలో ఘనంగా దీపారాధన



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), సెప్టెంబర్ 17:**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని హజరత్ సయ్యదినా కమల్ షావలి రహమతుల్లా అలై దర్గాలో గురువారం సాయంత్రం దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జామా మసీదు ఇమామ్ సయ్యద్ అహ్మద్ అలీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా దర్గా సేవకులు మొహమ్మద్ సలీం ఖాన్, మహేశ్వరం మాజీ సర్పంచ్, రంగారెడ్డి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ నియోజకవర్గ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ సమీర్, మహేశ్వరం ముస్లిం సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, బీఆర్ఎస్ నాయకులు షేక్ అహ్మద్ పాల్గొన్నారు. అలాగే జామా మసీదు మౌజన్ మహమ్మద్ ముస్తాక్ ఖాదిరి, మహమ్మద్ అశ్వక్ ఖాదిరి, చిన్న మసీదు ఇమామ్ సయ్యద్ అమీర్ అలీ, మౌజన్ సయ్యద్ షాబాజ్ అలీ, గ్రామ ముస్లిం పెద్దలు మహమ్మద్ అబ్దుల్ హమీద్, మహమ్మద్ మిర్జా సాజిద్ అలీ, గ్రామ యువకులు మొహమ్మద్ రిజ్వాన్, మహమ్మద్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజల శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు.

# ఆశీస్సుల దీపం - వికసిత భారత్ 2047 : ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 18 :**

భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పటాన్‌చెరు నియోజక వర్గంలో "ఆశీస్సుల దీపం -- వికసిత భారత్ 2047" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అధ్యక్షతన, ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా పటాన్‌చెరు పట్టణంలోని ఇక్రిసాట్ గేట్ సమీపంలో ఆశీస్సుల దీపాలను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి అశోక్‌నగర్--రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లింగంపల్లి బ్రిడ్జి వద్ద ఆశీస్సుల దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ, 2014 నుంచి భారత ప్రధానమంత్రిగా సేవలందిస్తూ వస్తున్నారు. దేశ అభివృద్ధి, మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, జాతీయ భద్రత తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా స్మరించుకోవడం జరిగింది. "వికసిత భారత్ 2047" లక్ష్యాన్ని ఉద్దేశిస్తూ, భారతదేశం మరింత అభివృద్ధి చెందాలని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ కార్యకర్తలు ఆశీస్సుల దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు,మండల--మున్సిపల్--డివిజన్ అధ్యక్షులు, పదాధికారులు, మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకులు, వివిధ సెల్స్ మరియు విభాగాల కన్వీనర్లు, బూత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఫార్ములా ఈ కేసు పేరుతో కేటీఆర్‌ను ఇంకెన్ని రోజులు వేధిస్తారు

**భూక్య జంపన్న**




**ములుగు ప్రతినిధి సెప్టెంబర్ 18 ( మీడియా టుడే ):**

ఫార్ములా ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరైన నేపథ్యంలో, కేసు పేరుతో ఆయనను ఇంకా ఎన్నిరోజులు ఇబ్బందులకు గురిచేస్తారని బీఆర్ఎస్ ములుగు నియోజ కవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ప్రశ్నించారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంతో పాటు తెలంగాణను ఈ-మొబిలిటీ, ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో ముందంజలో నిలబెట్టాలనే లక్ష్యంతో అప్పటి మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఫార్ములా ఈ రేస్ నిర్వహించారని తెలిపారు. అంతర్జాతీయ మోటార్‌స్పోర్ట్స్ ఈవెంట్ల ద్వారా పెట్టుబడులు, పర్యాటకం, టెక్నాలజీ, నగర బ్రాండ్ ఇమేజ్ పెరిగే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో ఏదైనా తప్పు జరిగిందని ప్రభుత్వం భావిస్తే, న్యాయస్థానంలో ఆధారాలతో నిరూపించాలని, న్యాయ ప్రక్రియను గౌరవించాలని జంపన్న అన్నారు. కేసులను రాజకీయ ప్రచారానికి ఉపయోగించకుండా రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. తెలంగాణకు పరిశ్రమలు, పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు, కొత్త టెక్నాలజీ అవసరమని, కేసుల రాజకీయాల కంటే అభివృద్ధికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.

# పుష్కరాల పనులు గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా: బాసర: (మీడియా టుడే) సెప్టెంబర్ 18, 2026**

బాసరలో పుష్కరాల పనులపై అధికారులతోసమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్. గోదా వరి పుష్కరాల పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బాసర ఈవో కార్యాల యంలో గోదావరి పుష్కరాల పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాసరలో పుష్కరాలకు వచ్చే భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు, వీఐపీ, వీవీఐపీ భక్తులకు ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరాల నిర్వహణ, భక్తుల రద్దీ నియంత్రణ, సంఖ్య లెక్కింపు అంశాల్లో కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలన్నారు. చేపట్టే పనులను సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని స్పష్టం చేశారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. భక్తుల రద్దీ మేరకు తగిన రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, త్రాగునీటి వసతి కల్పించాలని చెప్పారు. హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం పుష్కరాల కొరకు బాసరలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని కలెక్టర్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యుఎస్, నీటిపారుదల శాఖల ఈఈ లు సుభాష్, సందీప్, అనిల్, ఆలయ ఈవో అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న సప్తహ కార్యక్రమం



**నారాయణఖేడ్ :సెప్టెంబర్ 18**

నారాయణఖేడ్ మండల ప్రాంతంలోని సంజీవన్ రావుపేట్ గ్రామం లోని శ్రీ అనంతశయన గణేష్ మండలి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభ స్వామి దేవాలయంలో శ్రీ గణేష్ ఉత్సవ అఖండ హరినామ సప్తహ భాగంలో మొదటిరోజు గురువర్యులు శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజు గారిచే సప్త పూజ కార్యక్రమం చేసి సప్త ప్రారంభించడం జరిగింది మొదటి రోజు కీర్తన సేవ రంగ వైభవంగా హరి భక్త పారాయణ్ జ్ఞానేశ్వర్ మహారాజ్ అంతర్గాం గారిచే నిర్వహించబడింది అదేవిధంగా రెండో రోజు కీర్తన సేవా భాగంలో హనుమాన్లు మహారాజ్ బండా రంజల్ గారిచే నిర్వహించను బడింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు భజన మండలి వార్కారి సాంప్రదాయంతో రంగ వైభవంగా కీర్తన సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అన్నదాన ప్రసాదం కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో శ్రీ అనంతశయన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది .

## రాంటెక్‌లో మట్టి గణపతికి ప్రత్యేక పూజలు

**- కాలుష్య రహిత సమాజం కోసం విద్యార్థి వినూత్న సంకల్పం**



**ముధోల్ రాంటెక్ సెప్టెంబర్ 18**
**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

వినాయక చవితి సందర్భంగా రాంటెక్ గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి కొండల్‌వాడి మధు మారుతి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మట్టి గణపతిని స్వయంగా తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలుష్యానికి దూరంగా, పర్యావరణహిత పద్ధతిలో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలనే సంకల్పంతో మట్టిని తీసుకొచ్చి గణపతి విగ్రహాన్ని రూపొందించారు.ప్రస్తుతం వినాయక విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనిక రంగుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో మట్టి గణపతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని విద్యార్థి మధు మారుతి పేర్కొన్నారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి హాని తగ్గించడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించవచ్చన్నారు .గ్రామంలో పలువురు భక్తులు వివిధ రకాలుగా తయారు చేసిన గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాను మాత్రం పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతిని తయారు చేసి పూజించడం ద్వారా ఇతరులకు కూడా ఆదర్శంగా నిలవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.కాలుష్యం లేని సమాజాన్ని నిర్మిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం' అనే సందేశంతో మధు మారుతి చేపట్టిన ఈ ప్రయత్నం గ్రామస్థుల దృష్టిని ఆకర్షించింది. చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణపై బాధ్యతతో ఆలోచించి మట్టి గణపతిని తయారు చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.వినాయక చవితి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పర్యావరణహిత విగ్రహాలను ఏర్పాటు చేసి, కాలుష్య నియంత్రణకు సహకరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. విద్యార్థి మధు మారుతి చేపట్టిన ఈ పర్యావరణహిత కార్యక్రమం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్థులు తెలిపారు.

## స్నేహ యూత్ ఆధ్వర్యంలోని వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

**నిర్వహించిన : మెరుగు ప్రమోద్ యాదవ్**

**అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా రాష్ట్ర నాయకులు సి.ఎన్ రెడ్డి**

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 18**




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూర్ గ్రామంలో శుక్రవారం రోజు స్నేహ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించిన స్నేహ కార్యకర్తలు స్నేహ యూత్ ఆధ్వర్యంలో స్థాపించిన వినాయక విగ్రహం మండపం వద్ద అన్నదాన కార్యక్రమం కీర్తిశేషులు మెరుగు గోవింద్, అండాలు ల జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రమోద్ యాదవ్, పూజ శ్రీ, వేదాన్ష్ యాదవ్, తనుశ్రీ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సి.ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జినుకుల వెంకటేష్, ఆవుల బిక్షం, బోగారం దాస్, పూడూరు వెంకటేష్, జినుకల స్వామి, ఎర్రగుంట శివరాత్రి సంపత్ స్నేహ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురారంశాంతినగర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**త్రిపురారం సెప్టెంబర్ 18**
**మీడియా టుడే ( నల్గొండ జిల్లా బ్యూరో )**



త్రిపురారం మండల కేంద్రంలోని శాంతినగర్ రెండో వార్డులో కొలువుదీరిన గణనాథుని సన్నిధిలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శాంతినగర్ వాస్తవ్యులు మెరుగు రాములు, పద్మ ఆధ్వర్యంలో భక్తులకు అన్న మహా ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ అనుముల నాగమణి రెడ్డి, మొదటి వార్డు మెంబర్ చింతకాయల యాదయ్య, రెండో వార్డు మెంబర్ రావుల పార్వతమ్మ, కాంగ్రెస్ నాయకులు మజ్జిగపు శ్రీనివాస్ రెడ్డి, అనుముల నిఖిల్ రెడ్డి, బీజేపీ నాయకులు రెమడాల రమేష్, జానకిరామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుత్తాటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకున్న భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన శాంతినగర్ పెద్దలు, మహిళలు, యువత మరియు యూత్ కమిటీ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# బుల్లెట్ ట్రైన్ సాధనే లక్ష్యంగా ఉద్యమిద్దాం

**- పటేల్ రమేష్ రెడ్డి.**



**సూర్యాపేట, సెప్టెంబర్ 18 (మీడియా టుడే):**
సూర్యాపేటకు ముందుగా ప్రకటించిన విధంగా జాతీయ రహదారి--65 మీదుగా బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ కేటాయించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు.బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షల్లో భాగంగా శుక్రవారం ఆత్మకూరు మండలం గట్టిగల్లు గ్రామానికి చెందిన గీత కార్మికులు 36వ రోజు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. గత 60 రోజులుగా ఉద్యమం కొనసాగుతున్నా, 36 రోజులుగా దీక్షలు చేస్తున్నా పాలకులు పట్టించుకోక పోవడం విచారకరమన్నారు.బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌ను మార్చడంలో పాలకుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. సూర్యాపేట ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన బుల్లెట్ ట్రైన్ సాధించే వరకు ఉద్యమానికి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. ఇప్పటికే ఉద్యమం మారుమూల ప్రాంతాల్లోని సామాన్య ప్రజల వరకు చేరిందని, సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కేటాయించకపోతే జిల్లా ప్రజలు ఊరుకునే పరిస్థితి లేదన్నారు.ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న గీత కార్మికులకు పూలదండలు వేసి స్వాగతం పలికారు. గీత కార్మికులు మడ్డి వెంకన్న, గుండు లింగయ్య, భూపతి వెంకన్న, గుండు నారాయణ, పల్స వెంకన్న, అంజయ్య, గిలకత్తుల అంజయ్య, మట్టి చిన్న వెంకన్న, మడ్డి వెంకటనారాయణ, గుండు చిన్న లింగయ్య తదితరులు తమ వృత్తికి సంబంధించిన మోకు, ముస్తాదులతో దీక్షలో కూర్చోవడం పలువురిని ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, మల్లు నాగార్జున రెడ్డి, జర్నలిస్టు భూపతి రాములు, డేవిడ్ కుమార్, వెలుగు వనిత, వేల్పుల వెంకన్న, చలమల నరసింహ, బొమ్మగాని శ్రీనివాస్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రము ఆవిష్కరణ

**మీ ఆలోచనను వ్యాపారంగా మార్చండి-మేము మీకు సహాయం చేస్తాము-డాక్టర్ బి.ధర్మానాయక**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడ ే,సెప్టెంబర్ 18: రామన్నపేట,ప్రతినిధి**
విద్యను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలను,స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బిఆర్ఏఓయూ) ఆధునిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు, విద్యా విధానాలను అమలు చేస్తోందని విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి.ధర్మ నాయక్ తెలిపారు. శుక్రవారం రోజు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రశీలో కౌన్సిలర్ల సమావేశం నిర్వహించి కరపత్రమును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ బి. ధర్మ నాయక్ మాట్లాడారు.2026 విద్యా సంవత్సరానికి యూజీ, పీజీ,డిప్లొమా,సర్టిఫికెట్ తదితర కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని, అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 30లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో విద్యార్థులు తమకు అనుకూ లమైన సమయంలో, సొంత వేగంతో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులు విశ్వవిద్యా లయ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఆధ్వర్యంలో మారుతున్న కాలానికి, ఉద్యోగ,ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులను రూపొందిస్తున్నట్లు తెలిపారు. యూజీ, పీజీ కోర్సులతో పాటు డిప్లొమా ,సర్టిఫికెట్, నైపుణ్యా ధారిత కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. సాంకేతికతను వినియోగించి విద్యను మరింత సులభతరం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు.మహిళా విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలపై శిక్షణమహిళా విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనలను ప్రోత్సహించి,వారిని భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు బిఆర్ఏఓయూ--డబ్ల్యూ ఈ హబ్ సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. "మీ ఆలోచనను వ్యాపారంగా మార్చండి.. మేము మీకు సహాయం చేస్తాము"అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు వ్యాపారాభి. వృద్ధి, ఆవిష్కరణలు, నైపుణ్య శిక్షణ,మార్గదర్శకత్వం అందించనున్నట్లు పేర్కొన్నారు. యూనివర్సిటీతో వివిధ సంస్థలతో ఒప్పందాలు.. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు విద్యార్థులకు చదువుతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ బి.ధర్మా నాయక్ తెలిపారు.ఇప్పటికే టీసీఎస్,ఐకాన్, రామానంద తీర్థ ఇన్‌స్టిట్యూట్,రాశి, వి-హబ్ వంటి సంస్థలతో ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పనకు ఒప్పందాలు కుదుర్చుకున్నటు ్లగుర్తుచేశారు. ప్రతి విద్యా సంవత్సరంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి యూజీ,పీజీ ప్రవేశాలు అత్యధికంగా ఉంటాయని,ఈ ఏడాది కూడా అడ్మిషన్లలో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు.సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. రత్న మంజుల,కళాశాల అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ జె.చిన్నబాబు,సహాయకులు ఆంజనేయులు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నేడు కోదాడలో కొలువుల పండగ

**-యువతే లక్ష్యం.. కొలువుల కల్పనే ధ్యేయం- యువత భవిష్యత్తుపై ఉత్తమ్ దంపతుల ప్రత్యేక దృష్టి-**

**-ఒకే వేదికపై వందలాది కంపెనీలు-నిరుద్యోగుల గుమ్మం వద్దకే కొలువులు-**



**కోదాడ, సెప్టెంబర్ 18 (మీడియా టుడే)-:**
ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులు కోదాడ కేంద్రంగా చేపట్టిన "మెగా జాబ్ మేళా" కేవలం ఒక ఉపాధి కార్యక్రమం మాత్రమే కాదు, ప్రాంతీయ రాజకీయాల్లో వారి ముద్రను మరింత బలంగా వేసే వ్యూహాత్మక అడుగు. రాజకీయ ప్రజాకర్షణ హామీలు, విమర్శలకే పరిమితమవుతున్న నేటి రోజుల్లో, వేలాది మంది యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 300కు పైగా దిగ్గజ కంపెనీలను నేరుగా నిరుద్యోగుల గుమ్మం వద్దకే తీసుకురావడం ఉత్తమ్ దంపతుల అరుదైన ముందుచూపునకు, పరిపాలనా ముద్రకు నిదర్శనం. ?రాజకీయాల్లో ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్ ఇవ్వడానికి మాటల కంటే చేతలే మిన్న అని నిరూపిస్తూ, హుజూర్ నగర్ లో విజయవంతమైన నమూనాను ఇప్పుడు కోదాడలో అంతకుమించి పెద్ద ఎత్తున పునరావృతం చేస్తున్నారు.ఒక ఉద్యోగం వస్తే ఓ యువకుడి జీవితం మారుతుంది.. ఆ ఉద్యోగం వెనుక ఓ కుటుంబం భవిష్యత్తు మారుతుంది. అందుకే నిరుద్యో సమస్యను కేవలం రాజకీయ అంశంగా కాకుండా వేలాది కుటుంబాల జీవితాలతో ముడిపడిన సామాజిక సమస్యగా చూడాల్సిన అవసరం ఉంది. ఈ ఆలోచనతోనే కోదాడలో నేడు నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా ఇప్పుడు నియోజకవర్గంలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. యువత ఉద్యోగాల కోసం నగరాల చుట్టూ తిరగకుండా.. కంపెనీలనే కోదాడకు రప్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆలోచనకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి క్షేత్రస్థాయి పర్యవేక్షణ తోడవుతోంది.గతంలో హుజూర్‌న గర్‌లో నిర్వహించిన జాబ్‌మేళాకు వచ్చిన స్పందనను అనుభవంగా తీసుకుని.. కోదాడలో అంతకుమించి పెద్ద స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం చర్చనీయాంశంగా మారింది. ఈసారి సుమారు 300 కంపెనీలు, వేలాది ఉద్యోగ అవకాశాలు, దాదాపు 20 వేల మంది యువత హాజరయ్యేల ఏర్పాట్లు చేస్తున్నారు. అంటే ఒక్క కంపెనీ కోసం వందల కిలోమీటర్లు తిరిగే పరిస్థితికి బదులుగా.. ఒకే వేదికపై అనేక సంస్థలను కలిసే అవకాశం యువతకు దక్కనుంది.

**ఉత్తమ్ దంపతుల ముందుచూపు**

ఇక్కడే ఉత్తమ్ దంపతుల ముందుచూపు ప్రాధాన్యత సంతరించుకుంటోంది. జాబ్‌మేళా ప్రకటించి వదిలేయకుండా.. అభ్యర్థుల నమోదు నుంచి ఇంటర్వ్యూలు, కంపెనీల సమన్వయం, పార్కింగ్, తాగునీరు, భోజనం, భద్రత వరకు ప్రతి అంశంపైనా దృష్టి పెట్టడం కార్యక్రమం నిర్వహణలో ప్రత్యేకతగా కనిపిస్తోంది. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అధికారులతో సమన్వయం చేస్తుండటం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

**హామీలకే పరిమితం కాకుండా**

రాజకీయంగా చూస్తే యువత ఏ నియోజకవర్గానికైనా కీలక శక్తి. ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి వంటి అంశాలు యువత ఆలోచనల్లో ప్రధానంగా ఉంటాయి. అలాంటి సమయంలో కేవలం హామీలకే పరిమితం కాకుండా ఉద్యోగదాతలను-- ఉద్యోగార్థులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ప్రత్యక్షంగా ఫలితాలు సాధించాలనే ప్రయత్నం ఈ కార్యక్రమంలో కనిపిస్తోంది.

**యువత అప్రమత్తంగా ఉండాలి**

అయితే భారీ సంఖ్యలో యువత తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, పార్కింగ్, క్యూల నిర్వహణ, తాగునీరు, భద్రత వంటి అంశాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. అలాగే ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే యువత అప్రమత్తంగా ఉండాలి.

**ఉద్యోగం.. వెలగాలి ఇంటిలో దీపం**

మొత్తంగా చూస్తే.. కోదాడలో జరుగుతున్న ఈ మెగా జాబ్‌మేళా కేవలం ఒకరోజు జరిగే కార్యక్రమం కాకుండా.. వేలాది మంది యువతకు తమ ప్రతిభను నిరూపించుకునే వేదికగా మారాలన్నదే ప్రధాన లక్ష్యం. ఒక ఉద్యోగం ద్వారా ఒక కుటుంబంలో వెలిగే దీపమే.. ఈ కార్యక్రమానికి అసలైన విజయానికి కొలమానం కానుంది.

# 13వ వార్డులో పెన్షన్ల వెరిఫికేషన్

**ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిశీలన**

**ఏటూరునాగారం, సెప్టెంబర్ 18 (మీడియా టుడే):**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ఆకులవారి గణపురం గ్రామపంచాయతీ పరిధిలోని 13వ వార్డులో పెన్షన్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు పెన్షన్ లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా 13వ వార్డు సభ్యురాలు ఆవుల అక్షయ, ఆవుల లక్ష్మీనారాయణ తదితరుల సమక్షంలో లబ్ధిదారుల వివరాలు, అర్హతకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. పెన్షన్ పొందుతున్న వారి వివరాలను నమోదు చేసుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా లబ్ధిదారుల నుంచి అవసరమైన వివరాలను సేకరించి, సంబంధిత రికార్డులతో పరిశీలించారు. అర్హత ఉన్న లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిం చాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

## నడిగూడెం కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్




**నడిగూడెం, సెప్టెంబర్ 18(మీడియా టుడే)–:**
విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ కోరారు శుక్రవారం కళాశాలలో చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెరగాలని, కళాశాలకు క్రమం తప్పకుండా హాజరైన వారే ఉత్తీర్ణత సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి .కళాశాల అధ్యాపకులు ,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే జైలే

## కమిషనర్ కి జైలు శిక్ష

**కోస్గి మీడియా టుడే సెప్టెంబర్ 18:**




కోస్గి అప్పటి మున్సిపల్ కమిషనర్‌కునెల రోజుల జైలురూ. 1,000 జరిమానా.. అప్పీల్‌కు నాలుగు వారాల గడువుకోర్టు పరిధిలోని ఆస్తుల విషయంలో అధికారుల తీరుపై చర్చకోస్గి,: కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి ప్రైవేట్ ఆస్తిలోని నిర్మాణాన్ని కూల్చివేసిన కేసులో కోస్గి అప్పటి మున్సిపల్ కమిషనర్ సీ. శశిధర్‌కు తెలంగాణ హైకోర్టు నెల రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు రూ. 1,000 జరిమానా విధించింది. అయితే అప్పీల్ చేసుకునేందుకు వీలుగా శిక్ష అమలును నాలుగు వారాలపాటు నిలిపివేసింది.కోర్టు వివరాల ప్రకారం.. కోస్గికి చెందిన ఆర్. మురళీధర్‌కు 198.61 చదరపు గజాల స్థలంలో పంచాయతీ అనుమతులతో నిర్మాణం ఉంది. నిర్మాణాన్ని కూల్చివేసే ప్రయత్నాల నేపథ్యంలో ఆయన 2019లో హైకోర్టును ఆశ్రయించగా, నిర్మాణాన్ని కూల్చరాదంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే 2024 ఫిబ్రవరిలో అధికారులు జేసీబీతో నిర్మాణాన్ని కూల్చివేశారని పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్న సమయంలో కూల్చివేత జరగడం సరికాదని స్పష్టం చేసింది. కమిషనర్‌కు కోర్టు ఉత్తర్వుల గురించి తెలియదన్న వాదనను కూడా న్యాయస్థానం అంగీకరించలేదు. కోర్టు ఆదేశాలను అధికారులు తప్పనిసరిగా గౌరవించాల్సిందేనని తీర్పు ద్వారా స్పష్టం చేసింది.న్యాయం జరిగిందన్న వెంకట్ నర్సిములుఈ తీర్పుపై స్పందించిన బీఆర్ఎస్ కోస్గి నాయకుడు వెంకట్ నర్సిములు.. అధికార బలంతో సామాన్యుల ఆస్తుల విషయంలో నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. రాజకీయ పదవులు శాశ్వతం కావని, అధికారంలో ఉన్నవారు చట్టం, న్యాయస్థానాల ఆదేశాలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.తన ఆస్తి విషయంలో కూడా అప్పట్లో రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు వ్యవహరించారని వెంకట్ నర్సిములు ఆరోపించారు.కోర్టు తీర్పు నేపథ్యంలో అప్పటి తహసీల్దార్, ఎస్ఐల పాత్రపై కూడా ఉంది వాటి ఆధారాలు సేకరించి న్యాయపరంగా ముందుకు వెళ్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

**కోర్టు ఆదేశాలే కీలకం**

కోర్టు పరిధిలో ఉన్న ఆస్తులు, నిర్మాణాల విషయంలో అధికారులు న్యాయస్థానాల ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని తాజా తీర్పు మరోసారి స్పష్టం చేసింది. భవిష్యత్తులో కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా కూల్చివేతలు చేపట్టే అధికారులకు ఈ తీర్పు చట్టపరమైన పరిణామాలపై హెచ్చరికగా నిలుస్తుందని ప్రజల్లో చర్చ జరుగుతోంది.

# నిరుపేద కుటుంబానికి అండగా సర్పంచ్

## పెరమళ్ళ సమ్మయ్య దహన సంస్కారాలకు కట్టెలు దానం

**ఏటూరునాగారం, సెప్టెంబర్ 18 (మీడియా టుడే):**




ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపూర్ 13వ వార్డుకు చెందిన నిరుపేద కుటుంబానికి సర్పంచ్ కాకులవారి శ్రీలత లక్ష్మణరావు అండగా నిలిచారు. అదే వార్డుకు చెందిన పెరమళ్ళ సమ్మయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆర్థిక ఇబ్బందులతో దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలుసుకున్న వార్డు సభ్యురాలు అక్షయ వెంటనే సర్పంచ్‌కు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న సర్పంచ్ కాకులవారి శ్రీలత లక్ష్మణరావు స్పందించి, మానవతా దృక్పథంతో పెరమళ్ళ సమ్మయ్య అంత్యక్రియలకు అవసరమైన కట్టెలను దానం చేశారు. నిరుపేద కుటుంబానికి కష్ట సమయంలో అండగా నిలిచి దహన సంస్కారాలకు సహకారం అందించడం పట్ల స్థానికులు సర్పంచ్‌ను అభినందించారు.కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా తన వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని సర్పంచ్ శ్రీలత లక్ష్మణరావు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. ఆపద సమయంలో ఆర్థిక పరిస్థితులను పట్టించుకోకుండా స్పందించి దహన సంస్కారాలకు అవసరమైన కట్టెలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు ఇలాంటి మానవతా సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం ద్వారా పేద కుటుంబాలకు ఎంతో భరోసా కలుగుతుందని అన్నారు.



# సులభంగా.. వేగంగా.. విద్యుత్ బిల్లుల చెల్లింపు

**సమయం, కాలం ఆదా- ఫోన్ కు నెల వారి బిల్లుల సమాచారం**

**లైన్ లో నిలబడి చెల్లించే విధానానికి స్వస్తి -డిజిటల్ విధానానికి ప్రోత్సాహం. అనవసర అపరాధ రుసుములు ఉండవు**

**ఏటా దాదాపు 10 శాతం మేర పెరుగుతున్న ఆన్‌లైన్ చెల్లింపులు**

**ములుగు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి**

**ములుగు జిల్లా సెప్టెంబర్18(మీడియా టుడే)**
విద్యుత్ వినియోగదారులు బిల్లులను సులభంగా, వేగంగా, ఎలాంటి వ్యయప్రయాసలు లేకుండా చెల్లించేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) డిజిటల్ చెల్లింపు విధానాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చిందని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో వినియోగదారులు ఇంటి వద్ద నుంచే తమ విద్యుత్ బిల్లులను చెల్లించే సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని చెప్పారు .వినియోగదారులు గతంలో విద్యుత్ బిల్లుల చెల్లింపు కోసం బిల్ కలెక్షన్ కేంద్రాలకు వెళ్లి, క్యూలో నిలబడి బిల్లులు చెల్లించాల్సి వచ్చేదని, ప్రస్తుతం డిజిటల్ చెల్లింపు విధానంతో ఆ ఇబ్బందులకు పూర్తిగా స్వస్తి పలికారనిచెప్పారు. వివిధ యాప్‌ల ద్వారా చెల్లింపులు ప్రస్తుత సాంకేతిక యుగంలో డిజిటల్ చెల్లింపులు ప్రజల దైనందిన జీవితంలో భాగంగా మారాయని అన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం, భీమ్ తదితర డిజిటల్ చెల్లింపు యాప్‌లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ యాప్ ల ద్వారా వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ నుంచే రెండు నిమిషాల్లో విద్యుత్ బిల్లును చెల్లించవచ్చన్నారు.భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ (బీబీపీఎస్) పరిధిలోని వివిధ బ్యాంకింగ్ యాప్‌ల ద్వారా కూడా విద్యుత్ బిల్లులు చెల్లించే సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. దీంతో వినియోగదారులు తమకు అనుకూలమైన డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఎంచుకుని బిల్లులను సులభంగా చెల్లించవచ్చని ఎస్ఈ వివరించారు.

**టీజీఎన్‌పీడీసీఎల్ యాప్ ద్వారా మరింత సులభంగా**

వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లోని గూగుల్ ప్లే స్టోర్ లో టీజీఎస్పీడీసియల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని విద్యుత్ బిల్లుకు సంబంధించిన ఖాజ నంబర్‌ను నమోదు చేసుకోని, ప్రతి నెలా విద్యుత్ బిల్లును సులభంగా చెల్లించడంతో పాటు బిల్లు వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.డిజిటల్ విధానంలో బిల్లులు చెల్లించడం వల్ల ప్రతి నెలా చెల్లించాల్సిన మొత్తం, బిల్లు వివరాలపై ముందస్తు సమాచారం పొందే అవకాశం ఉంటుంది. అలాగే చెల్లింపుల వివరాలు డిజిటల్‌గా నమోదవడం వల్ల అకౌంటింగ్ ప్రక్రియలో పారదర్శకత, భద్రత పెరుగుతాయని పేర్కొన్నారు.




**ఏటేటా పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు**

టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో డిజిటల్ విధానంలో విద్యుత్ బిల్లులు చెల్లించే వినియోగదారుల సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. గణాంకాల ప్రకారం. ములుగు సర్కిల్‌లో 2025--26 ఆర్థిక సంవత్సరంలో 88465 మంది వినియోగదారులు ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 97188 మందికి పెరిగింది.విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాలకు వెళ్లి క్యూలో నిలబడాల్సిన అవసరం లేకపోవడంతో సమయం, ప్రయాణ వ్యయం, శ్రమ ఆదా అవుతున్నాయని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు, దూర ప్రాంతాల్లో నివసించే వినియోగదారులకు డిజిటల్ చెల్లింపు విధానం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపులో అందుబాటులో ఉన్న డిజిటల్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని సురక్షితంగా, సులభంగా, సకాలంలో బిల్లులు చెల్లించాలని వినియోగదారులను ఎస్ఈ కోరారు.

# ఏఐ నైపుణ్యాలే రేపటి అవకాశాలకు పునాది!

**మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు ఎదగాలి: డాక్టర్ ఆరిమండ సిద్ధార్థరెడ్డి**

**కోడింగ్‌తో పాటు చాట్‌జీపీటీ, జెమినీ ఏఐపై అవగాహన పెంచుకోవాలి: యశ్వంత్ కుమార్ తంగెళ్లమూడి**



**మీడియా టుడే, మేడ్చల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 18):**
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు భవిష్యత్ అవకాశాలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని హోలీ మేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ చైర్మన్ డాక్టర్ ఆరిమండ సిద్ధార్థరెడ్డి సూచించారు. కీసర మండలం భోగారం గ్రామంలోని హోలీ మేరీ క్యాంపస్‌లో నాస్కామ్ సహకారంతో ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహించిన రెండు రోజుల 'వర్క్‌షాప్ ఆన్ జెన్ ఏఐ అండ్ జెన్ ఏఐ టూల్స్' విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించింది.కళాశాల చైర్మన్ డాక్టర్ ఆరిమండ సిద్ధార్థరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐ టూల్స్ వినియోగం, కోడింగ్, సాంకేతిక సమస్యల పరిష్కారం, కోర్ ఇంజనీరింగ్ రంగాల్లో ఏఐ ప్రాధాన్యతపై నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**ఏఐను నేర్చుకుంటే అవకాశాలు విస్తృతం:**

టర్నిన్ ఇన్నోవేషన్ టెక్నాలజీస్, హైదరాబాద్ డైరెక్టర్ శ్రీకాంత్ నివర్తి ముఖ్య అతిథిగా, రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. సుమారు 30 ఏళ్ల సాంకేతిక అనుభవం కలిగిన ఆయన ఏఐ టూల్స్ ప్రాధాన్యత, వాటి ప్రయోజనాలు, భవిష్యత్‌లో అందుబాటులోకి రానున్న అవకాశాలను వివరించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాంకేతిక సమస్యలను వివిధ కోణాల్లో పరిష్కరించే విధానాలు, విషయ పరిజ్ఞానాన్ని విస్తరించుకునే మార్గాలను వివరించారు.కంప్యూటర్ సైన్స్‌తో పాటు ఎలక్ట్రానిక్స్, మెకానికల్ తదితర కోర్ ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన ప్రాథమిక అంశాలపై కూడా విద్యార్థులు పట్టు సాధించాలని సూచించారు. ఆధునిక ఏఐ సాధనాలతో పాటు ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానం బలంగా ఉండటం ముఖ్యమని తెలిపారు.

**కోడింగ్ నేర్చుకుంటే భవిష్యత్‌కు బలం:**

గెస్ట్ ఆఫ్ ఆనర్, రెండో రిసోర్స్ పర్సన్ యశ్వంత్ కుమార్ తంగెళ్లమూడి మాట్లాడుతూ.. విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే కొత్త సాంకేతికతపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. చాట్‌జీపీటీ, జెమినీ ఏఐ వంటి ఆధునిక సాధనాలను పరిశోధిస్తూ, కోడింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

**ప్రాజెక్టులతో ప్రత్యక్ష అనుభవం:**

రెండు రోజుల వర్క్‌షాప్‌లో విద్యార్థులకు పలు చిన్న ప్రాజెక్టులు అప్పగించి, వాటిని స్వయంగా పరిష్కరించేలా నిపుణులు మార్గనిర్దేశం చేశారు. ఏఐ సాంకేతికతను కేవలం తెలుసుకోవడమే కాకుండా ఆచరణలో ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై శిక్షణ అందించారు. దీంతో విద్యార్థుల్లో సమస్య పరిష్కార సామర్థ్యం, సృజనాత్మక ఆలోచన, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే నైపుణ్యాలను పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ప్రతిభకు గుర్తింపు.. విద్యార్థులకు సర్టిఫికెట్లు:**

వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి హెచ్ఐటీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆరిమండ వరప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, రిసోర్స్ పర్సన్స్, విద్యార్థులను అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. రిసోర్స్ పర్సన్స్ శ్రీకాంత్ నివర్తి, యశ్వంత్ కుమార్ తంగెళ్లమూడిని ఆలువాల తోసత్కరించారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా డాక్టర్ ప్రత్యూష్ కుమార్ పట్నాయక్ వ్యవహరించారు. హెచ్ఐటీఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. చంద్రశేఖర్, శాఖాధిపతులు, సీనియర్ ఫ్యాకల్టీ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోస్గి లో సీఎం సోదరుల భూ దందా

## కూల్చిన ఇండ్ల పరిహారం అక్కడ?

**కోస్గి మీడియా టుడే సెప్టెంబర్ 18**
: సీఎం సోదరులు అడ్డుఅదుపు లేకుండా భూములను మింగేస్తున్నారని కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కోస్గి బిఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ మూడేళ్ళ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పూర్తిగా వెనకబడి పోయిందని అన్నారు.రాష్ట్రంలో 22 ఏ పేరుతో భూములన్ని దోచుకోడానికి తెరలేపారని అన్నారు. హకీంపేట పేట లో ఎడ్యుకేషన్ హబ్ పేరిట కోట్ల రూపాయల కుంభకోణానికి తెరలేపింది మీ సోదరులు కాదా సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.హకీంపేటలో ఓ రైతుకు 30 ఏళ్ళుగా మూడు ఎకరాల భూమి మాత్రమే ఉంటే అదే సర్వే నెం భూమి 70 ఎకరాలు ఎలా అయ్యిందో సీఎం సోదరులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజక వర్గంలో ఎక్కడ చూసిన కబ్జాలు కూల్చివేతలు తప్ప మిగతా ఎలాంటి అభివృద్ధి కనపించడం లేదని అన్నారు.కొత్తపల్లి, మద్దూర్, కోస్గి, కోడంగల్ మండలాలలో కూల్చివేతలు చేస్తున్నారు తప్ప పరిహారం ఊసెత్తడం లేదని విమర్శించారు .ఇసుక అక్రమాలకు తెరలేపిన కాంగ్రెస్ నాయకులు ఎర్రమట్టిని కూడా వదలకుండా కంకర రాళ్ళను కూడా మింగేస్తూ అక్రమాలకు పాల్పడింది మీ కాంగ్రెస్ నేతలు కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ భూముల అక్రమాలపై తమ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని వాటిని విజిలెన్స్ కి ఇచ్చి విచారణ చేయిస్తామని అన్నారు. రెండేళ్ళ తర్వాత కబ్జా చేసిన భూములను తిరిగి కక్కిస్తామని అన్నారు.అనంతరం కోస్గి మండల మాజి వైస్ ఎంపిపి సాయిలు గాయ



పడిన వార్త తెలుసుకొని చంద్రవంచ గ్రామానికి వెళ్ళి పరామార్శించారు. ఈ కార్యక్రమంలో కోస్గి బిఆర్ఎస్ ఇంచార్జ్ వెంకట్ నర్సిములు, మాజి జడ్పిటిసి కోట్ల మహిపాల్, నరేందర్ రెడ్డి,ఉసేనప్ప గౌడ్, నారాయణ, బెజ్జు నీలప్ప, వెంకటేష్, బెజ్జు నర్సింహ, నరేష్ యాదవ్, శ్రీశైలం, శివకుమార్ ,కె.శివకుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు సర్వం సిద్ధం

**ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**కోదాడ, సెప్టెంబర్ 18 (మీడియా టుడే):**
కోదాడ పట్టణంలోని సి సి రెడ్డి కాన్వెంట్‌లో నేడు నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తదితరులు శుక్రవారం పరిశీలించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాకు అవసరమైన ఏర్పాట్లు, అభ్యర్థుల సౌకర్యాలు, కంపెనీల ప్రతినిధుల కోసం కల్పిస్తున్న వసతులను వారు పరిశీలించారు.జాబ్ మేళాకు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో హాజరై తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కోరారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ



కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మహా గణనాథుని నిమజ్జన యాత్ర

- దుర్గా నగర్‌లో భక్తిశ్రద్ధలతో కొనసాగిన నిమజ్జన వేడుకలు

- ముఖ్య అతిథులుగా హాజరైన వివిధ పార్టీల నాయకులు, బహుజన ఉద్యమ నేతలు



**మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 18:**
దుర్గా నగర్‌లో పొన్నాల లలిత (ఎక్స్ వార్డు మెంబర్) ఆధ్వర్యంలో మహా గణనాథుని నిమజ్జన యాత్రను ఘనంగా నిర్వహించారు. పొన్నాల మహేందర్ ఆధ్వర్యంలో సాగిన యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తుల సందడితో దుర్గా నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మంద కార్తిక్ మాట్లాడుతూ, గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేశపాక రామచందర్, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు, మేడ్చల్ ఇన్‌చార్జి కొరాపాక అంజి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇటుక కిషన్, హైదరాబాద్ ఇన్‌చార్జి, మల్లికార్జున్ గౌడ్, టేకులపల్లి రామచందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, దళిత రత్న అవార్డు గ్రహీతలు సీనియర్ జర్నలిస్టులు ఏళ్ల సంతోష్ కుమార్, ఇడపాక సురేష్, సీనియర్ జర్నలిస్టులు ఎం చిరంజీవి, శివ అద్వైత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రూ.53,200కు విద్యుత్ గణేష్ లడ్డూ వేలం

**భైంసా సెప్టెంబర్ 18 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



భైంసా పట్టణంలోని విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ గణేష్ మండలి--భైంసా 2026లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన గణేష్ లడ్డూ వేలంపాటలో విద్యుత్ శాఖ ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేలంపాటలో కుబీర్ సెక్షన్ లైన్ ఇన్‌స్పెక్టర్ పుండలిక్ రూ.37,000కు గణపతి లడ్డూను దక్కించుకున్నారు. అలాగే ముధోల్ సెక్షన్ లైన్‌మన్ జగదీష్ రూ.13,100కు గణపతి నోట్‌బుక్, పెన్ను, కుబీర్ సెక్షన్ లైన్‌మన్ దేవిదాస్ రూ.3,100కు గణపతి కండువాను వేలంలో దక్కించుకున్నారు. దీంతో మొత్తం వేలం ద్వారా రూ.53,200 సమకూరింది. విద్యుత్ శాఖ ఉద్యోగులు విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూనే ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ఐకమత్యంతో పాల్గొంటూ తమ భక్తిని చాటుకున్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గణేష్ మండలి ప్రాంగణంలో సందడి నెలకొంది. వేలంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని విరాళాలు అందించిన ఉద్యోగులను మండలి నిర్వాహకులు అభినందించారు. ఉత్సవాలు విజయవంతంగా కొనసాగేందుకు సహకరిస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గణపతి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# పర్యావరణ రహిత వెదురు ఉత్పత్తుల వాడకాన్ని ప్రోత్సహించండి

**జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ఘనంగా వెదురు దినోత్సవం**



**నారాయణపేట, సెప్టెంబర్ 18, మీడియా టుడే ప్రతినిధి**
ప్రపంచ వెదురు దినోత్సవం నారాయణ పేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గవర్నమెంట్ ఉద్యోగుల సమక్షంలో ప్రపంచ వెదురు దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, పట్టణ మేదరి యువజన సంఘం అధ్యక్షుడు సైబ కృష్ణ తెలియజేశారు. తాము ఇప్పటికి వెదురుని నమ్ముకుని వెదురుతో తట్టలు, బుట్టలు, విసనకర్రలు, నిచ్చెనలు, చాటలు మరియు అందమైనటువంటి వస్తువులను వెదురుతో తయారు చేయడమే, మేదరుల ప్రధాన జీవనాధారం అని, మరియు పెళ్లిళ్ల సీజన్లలో మాత్రమే వీరికి తగినంత ఉపాధి లభిస్తుంది. అని అంతేకాక ?కృత్రిమ వస్తువు ప్లాస్టిక్, ఫైబర్ మరియు ఇనుప వస్తువుల వాడకం పెరగడంతో వెదురు ఉత్పత్తులకు మార్కెట్‌లో డిమాండ్ గణనీయంగా తగ్గాయని, అడవుల విస్తీర్ణం తగ్గడం, వెదురు సేకరణకు సరైన అనుమతులు లేకపోవడం వల్ల ముడిసరుకును ఎక్కువ ధరకు బహిరంగ మార్కెట్‌లో కొనాల్సి వస్తోంది. అని ?ప్రభుత్వ పథకాల సబ్సిడీ రుణాలు, చేతివృత్తుల సంక్షేమ పథకాలు మేదరులకు అందేలా చూడాలని పర్యావరణహిత వెదురు ఉత్పత్తుల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా మాకు మేలు జరుగుతుందని ఆయన అధికారులను కోరగా వారు కూడా మనకు అండగా నిలుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆఫీసర్లు అనిల్ కుమార్ ఏవో, అబ్దుల్ ఖలీల్ డి బి సి డి ఓ, రషీద్ డి పి ఆర్ ఓ, సి పి ఓ అధికారులు మరియు మేదరి కులావృత్తిదారులు పోలేపల్లి కేసరి కుమార్, కోన సాయి, పోలేపల్లి దత్తు, కోన మోహన్ ప్రచార కార్యదర్శి గవినోళ్ల శ్రీకృష్ణ, మహిళా సంఘం అధ్యక్షురాలు పావని కుమారి సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# యువత మెగా ఉద్యోగ మేళాను సద్వినియోగపరచుకోవాలి

## మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి



**కోదాడ, సెప్టెంబర్ 18 (మీడియా టుడే)-:** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కోదాడలో నేడు భారీ మెగా జాబ్‌మేళా నిర్వహించినట్లు కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి అన్నారు. మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 300 కి పైగా కంపెనీలు పాల్గొనే అవకాశం ఉండగా, వివిధ రంగాల్లో వేలాది ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్నాయి. కోదాడలోని సెయింట్ జోసెఫ్స్ సీసీఆర్ విద్యానిలయంలో జాబ్‌మేళా ప్రారంభం కానుంది. 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉన్న నిరుద్యోగ యువతతో పాటు అర్హత కలిగిన ఉద్యోగార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్లీశ్వరి కోరారు. ఉద్యోగార్థులు ముందుగానే నమోదు చేసుకుని, తమ విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, రెజ్యూమ్ తదితర అవసరమైన పత్రాలతో జాబ్‌మేళాకు హాజరుకావాలని సూచిరారు. ఒకే వేదికపై వివిధ కంపెనీల ప్రతినిధులను కలుసుకుని ఉద్యోగ అవకాశాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశం యువతకు లభించనుంది. కోదాడతో పాటు సూర్యాపేట, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి కోరారు.

# కెసిఆర్ ఫామ్ హౌస్ వద్ద ల్యాండ్ సర్వే రైతుల ఆగ్రహం

**325 లవణ పట్టా భూములపై ఆరా.. ఫీల్డ్ కు వెళ్లిన సర్వేయర్లు**

**మాకు ఎలాంటి ఇబ్బంది లేదు మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి - రైతులు**

**ఎర్రవల్లి ఫామ్ హౌస్ భూములపై ఉత్కంఠ.. పాత రికార్డుల పరిశీలన**

**రేవంత్ మాటలు తప్పు.. కెసిఆర్ మాకు మేలే చేశాడు - దళిత రైతుల హితవు**

**200 కుటుంబాల భూములపై సర్వే.. పంట పొలాలలో అధికారుల హడావుడి**

**ఎర్రవల్లి పరిధిలో 388 ఎకరాల్లో రెవెన్యూ సర్వే ముమ్మరం --నాలుగు బృందాలుగా రంగంలోకి సర్వేయర్లు**

**- 325 సర్వే నంబర్ లో హద్దుల పరిశీలన --ఎర్రవల్లి 325 సర్వే నంబర్ భూములపై ఉత్కంఠ..**




**మర్కుక్, సెప్టెంబర్ 18 మీడియా టూ డే**
మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ పరిధిలోని భూములపై రెవెన్యూ అధికారులు సర్వేను ముమ్మరం చేశారు. మర్కుక్ మండలం 325 సర్వే నంబర్ పరిధిలోని 388 ఎకరాల భూమిలో బుధవారం సర్వేయర్లు నాలుగు బృందాలుగా జిల్లా సర్వేయర్ అనిల్, శంకర్, డివిజన్ సర్వేయర్ వంశీ, మండల సర్వేయర్ ప్రజ్వల సర్వే చేపట్టారు. ఫీల్డ్ లో సర్వే చేస్తుండగా మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో మరికొందరు సర్వేయర్లు ఉంటూ ఫీల్డ్ లో ఉన్న బృందాలకు ఎప్పటికప్పుడు గైడెన్స్ ఇస్తూ సమాచారం సేకరించారు. ఈ సర్వేలో ప్రభుత్వ ఉన్నతాధికారులు నేరుగా పాల్గొనలేదు. 325 సర్వే నంబర్ లో మొత్తం 388ఎకరాల భూమి ఉంది. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన రైతులు మాట్లాడుతూ 325 సర్వే నంబర్ లో కేసీఆర్ పేరు మీద గానీ, ఆయన కబ్జా చేసింది గానీ ఇంచు కూడా లేదు అని, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడింది తప్పు అని రైతులు స్పష్టం చేశారు. మరికొందరు రైతులు 325 సర్వే నంబర్ పరిధిలో దాదాపు 80 నుండి 90 ఎకరాల్లో చెరువు తవ్వించి దానికి పాండురంగ డ్యాం అని నామకరణం చేశారని, ఆ చెరువు కింద భూములు కోల్పోయిన తమకు ఇంకోచోట భూమి ఇప్పిస్తానని చెప్పి ఇప్పటివరకు ఇప్పించలేదని కొందరు రైతులు ఆరోపించారు. 325 సర్వే నంబర్ లోని లవణ పట్టా భూములు 388 ఎకరాలను తమ పేరు మీద శాశ్వతంగా పట్టా చేయాలని, తమ ఆధీనంలో ఉన్న భూముల జోలికి రావొద్దని రైతులు సర్వే బృందాలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు సేవ్య నాయక్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ 325 సర్వే నంబర్ లో ప్రభుత్వ భూమి పూర్తి విస్తీర్ణం 388.5 గుంటల భూమి ఇది మూడు గ్రామాల శివారులను శివార్ వెంకటాపూర్, వరదరాజపూర్ ఎర్రవల్లి ఆనుకొని ఉన్నదని, ఎర్రవల్లి భూమిని సర్వే చేయమని అధికారులు ఆదేశించారని తెలిపారు. ఈ సందర్భంగా సర్వే బృందాలు ఇక్కడికి చేరుకొని నాలుగు బృందాలుగా ఏర్పడి డిజిపిఎస్ రోవర్తో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రిసర్వే చేయమని చెప్పడంతో డీజీపిఎస్ టెక్నాలజీతోనే నిర్వహిస్తున్నామని ప్రతిది క్షుణ్ణంగా సాటిలైట్ ద్వారా పాయింట్లు తీసుకోవడం జరిగింది. దీని పూర్తి మ్యాపు తయారు చేసిన తర్వాత దీంట్లో వచ్చిన చెరువు, కెనాల్ సాగుకు ఉపయోగపడని భూమి, ఉపయోగపడే భూమి ఎంత ఉన్నది అనేది దాని మీద పూర్తి సమాచారం కొరకు ఈ సర్వే నిర్వహిస్తున్నాం అని, రైతులు ఎలాంటి ఇబ్బందులు చేయకుండా సర్వేకు సహకరిస్తున్నారని తెలిపారు.

# సైబర్ నేరాలు,1930 నెంబర్ పై అవగాహన కలిగి ఉండాలి

## రిసోర్స్ పర్సన్ రమేష్




**పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, నర్సంపేట, సెప్టెంబర్ 18**
మండలం లోని ముగ్ధుంపురం గ్రామంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన మరియు సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగ సేర్ఫ్ ఏ.పై.ఏం. తిలక్, సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ రమేష్ హాజరయ్యారు. సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ మాట్లాడుతు ప్రతి ఒక్కరు ఈ రోజుల్లో చాలా జాగ్రత్తగ, అప్రమత్తంగా ఉండాలి. యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారి మొత్తంలో డబ్బులు నష్టపోతున్నారు. సైబర్ నేరగాళ్లు మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ లు లాంటివి కూడా ఎక్కువయ్యాయి. తమ కుటుంబ సభ్యులలొ ఒకరు ఆపదలో ఉన్నారని లేదా నేరం చేసి మాకు దొరికి పోయాడు కాబట్టి వెంటనే ఎక్కువ మొత్తంలో మాకు డబ్బులు పంపిస్తేనే వదిలేస్తమని బయభ్రాంతులకు గురిచేస్తునారు అలాంటి సమయంలో బాధితులు కంగారు పడకుండా వెంటనే దగ్గరలో ఉన్న ఆ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి తమని తాము కాపాడుకోవచ్చు, రకరకాల ఆప్ లలో గేమ్స్ ఆడి డబ్బులు పోయిన విషాదంలో అనంతరం బయంతో, అవమానంతో ఎవరికి చెప్పుకోలేక ఎదురైన సమస్యను పరిష్కరించుకోలేక ఆత్మహత్య చేసుకొని తమ నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. కాబట్టి ప్రతిఒక్కరు అన్ని విషయాల్లో జాగ్రత్తగ ఉండాలి. సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గోల్డెన్ అవర్ ని. గుర్తుపెట్టుకోవాలీ మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో దానినీ దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. అనంతరం సేర్ఫ్ ఏ.పి.ఏం. మాట్లాడుతు అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్, సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రెస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సేర్ఫ్ సి.సి. మాణిక్యం, వి.ఓ.లు జ్యోతి, రమ, తిరుమల మరియు సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, కళాకారులు వంశీ, గణేష్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పడి మూడేళ్ళయినా నిధులు శూన్యం

**అర్బన్ సమస్యలపై అనేకసార్లు లేఖలు అందజేశారు**


**అసెంబ్లీలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాదు సెప్టెంబర్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినా ప్రత్యేక నిధులు విడుదల కాలేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌పై ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రికి మూడు సార్లు లేఖలు ఇచ్చినా స్పష్టత లేదన్నారు. కళాభారతి, మాధవనగర్ బ్రిడ్జి పనులకు బిల్లులు చెల్లించలేక కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారన్నారు. అలాగే నిజామాబాద్ బస్‌స్టాండ్ పరిస్థితి మండల కేంద్రం బస్‌స్టాండ్‌లా ఉందని, దీని అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సహా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందని విమర్శించారు. ఇక జీజీహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిపై గతంలో సమీక్షలు జరిగినా పరిస్థితుల్లో మార్పు లేదన్నారు .ప్రధానంగా ఆసుపత్రి మార్చురీలో ఫ్రీజర్లు లేక దుర్వాసన వస్తోందని, జనరల్ వార్డుల్లోనూ సమస్యలు ఉన్నాయన్నారు. ఆందోళన. 800 మంది విద్యార్థులకు ఒక బాలికల ప్రభుత్వ పాఠశాల ( పబ్లిక్ స్కూల్ ) ఏర్పాటు ప్రతిపాదన చేసినా నిజామాబాద్‌లో ఇప్పటివరకు ఒక్క ఇటుక కూడా పేర్చలేదని విమర్శించారు.

# జాతీయ క్రీడలకు నల్లమల్ల విద్యార్థి ఎంపిక.

**మీడియా టుడే టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 18):**



అచ్చంపేట నల్లమల్ల ప్రాంతానికి చెందిన విద్యార్థి హరీష్ ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థి హరీష్ జాతీయస్థాయి అత్య-పత్య క్రీడలకు ఎంపికయ్యాడు. జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తమ హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి నల్లమల్ల ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు హరీష్ ను అభినందించారు.

# ఇందూరు యువత సేవా సంస్థ లో సేవా గణపతి వద్ద సుమంగళుల సామూహిక కుంకుమార్చన

### సుమంగళులు.. గరిక పూజతో విశేష పూజా కార్యక్రమాలు



**నిజామాబాద్ ( మీడియా టుడే ) సెప్టెంబర్ 18**

ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో కొలువుదీరిన సేవా గణపతి వద్ద శుక్రవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సుమంగళులు అధిక సంఖ్యలో హాజరై కుంకుమార్చన నిర్వహిస్తూ గణనాథునికి భక్తితో పూజలు చేశారు. కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు తమ కుటుంబాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యం,సకల శుభాలు వెల్లివిరియాలని గణపతిని కొలిచారు. కుంకుమార్చనతో పాటు సేవా గణపతికి గరిక పూజను ప్రత్యేకంగా ఘనంగా నిర్వహించారు. కుంకుమ,గరిక వంటి మంగళద్రవ్యాలతో సేవా గణపతికి పూజలు నిర్వహించడంతో సేవా గణపతి సన్నిధి ఆధ్యాత్మిక శోభతో అలరించింది. భక్తిశ్రద్ధలతో సాగిన పూజా కార్యక్రమంలో మహిళల సామూహిక భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూజా కార్యక్రమాలు పూర్తయిన అనంతరం సేవా గణపతికి సమర్పించిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకురి సాయిబాబు కార్యవర్గ సభ్యులు, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లో నెల వారి మరమ్మతుల విద్యుత్ అంతరాయం

**సైదాపూర్ ప్రతినిధి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 18**



33/11 ఖఎ వెన్నంపల్లి ూబఎర్ఫ్ఱశీఅ పరిధిలో కొత్త పవర్ ట్రాన్స్ఫర్మర్ 5వీూా ఏర్పాటు చేయడం వల్ల సబ్ స్టేషన్ షట్ డౌన్ చేయబడును. మధ్యాహ్నం 03:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. విద్యుత్ అంతరాయం ఉండే ప్రాంతాలు:వెన్నంపల్లి,సోమారం, ఆరెపల్లి,లస్మాన్నపల్లి, రామచంద్రపూర్, ఎలా బోతారం, విద్యుత్ సరఫరాలో కలిగే ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నాము. ఖఎ. రమణారెడ్డి ఏఈ / ఆపరేషన్ / సైదాపూర్విద్యుత్ శాఖ,33/11ఖఎ వెంకట్రావుపల్లి సబ్ స్టేషన్ లో నెల వారి మరమ్మతుల దృష్ట్యా సాయంత్రం 04:30 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. విద్యుత్ అంతరాయం ఉండే ప్రాంతాలు:పోతిరెడ్డి పేట గ్రామంవెంకట్ రావు పల్లి గ్రామం సిరసపల్లి గ్రామం విద్యుత్ సరఫరాలోకలిగేఈఅంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నాము. ఎస్. రమేష్,ఏఈ / ఆపరేషన్ / హుజూరాబాద్ రూరల్.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### - ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలి: సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట.

**భద్రాచలం, సెప్టెంబర్18(మీడియా టుడే):**



వివిధ సమస్యల పరిష్కారం కోసం నమ్మకంతో రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం తహసీల్దార్ కార్యాలయంలోని వివిధ విభాగాలను ఆయన పరిశీలించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, నిబంధనల ప్రకారం సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. మీసేవ ద్వారా వచ్చే ధ్రువపత్రాల దరఖాస్తులను నిబంధనల ప్రకారం సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పరిష్కారం చూపాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో కార్యాలయ ప్రాంగణంలో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులను సమర్థవంతంగా నిర్వహించి వారి మన్ననలు పొందాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ రవికుమార్, డీటీ బాలకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ రామ్ నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్ వెన్కేపల్లి-సైదాపూర్

### 66వ అర్ధ వార్షిక మహాసభ నివేదిక పిఐసి అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి



**సైదాపూర్ ప్రతినిధి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 18**

వెన్కేపల్లి గ్రామంలో సైదాపూర్ మండల కేంద్రం లోని విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్ సర్వ సభ్య సమావేశం సంగం ఆవరణలో పి ఐ సి అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి అధ్యక్ష తన మహాసభ జరుగుతుంది. గౌరవ పాలకవర్గ సభ్యులు సభ్యులందరికీ సకాలంలోనే విచ్చేసి మహాసభలో పాల్గొని విజయవంతం చేయగలరని 66వ ఆర్థిక వార్షిక మహాసభ మహాశయులు సంఘం సభ్యులకు రైతులకు సహకార అధికార అనధికారులు మహాసభ సంఘం మార్చి 2025 - 2026 నాటికి లెక్కలు ఆడిట్ చేయడం జరిగింది. సంఘం 'బి' కేటగిరి 'ఏ' కేటగిరిగా సంఘం మార్పు కబడినదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. ఆడిట్ కానివి ఆస్తి అప్పు పట్టిక లాభ నష్టములు పట్టికలు 01-04-2026 నుండి02-09-2026 వరకు జమ ఖర్చులు పట్టికలు మహాసభ ముందు ఉంచుతున్నాము. క్రమముగా పరిశీలించి ఆమోదించవలసినదిగా కోరుచున్నాము. సంఘంలో చేపట్టిన కార్యక్రమాలను అవగాహనగా పరిశీలించి సంఘం ఏవేని మార్పులు చేర్పులు అవసరమని భావించి రాబోయే సంవత్సరంలో చేపట్టవలసిందిగా పాలకవర్గం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. కొందరు సభ్యులు సంఘం నుండి తిరిగి అప్పు పొందుతూ సంఘమునకు చెల్లించవలసిన అప్పు సకాలంలో చెల్లించుట లేనందున తోటి సభ్యులకు అప్పు పొందే అవకాశం దూరం చేయ చున్నారు. అప్పు వసూలుకు సభ్యులందరూ సిబ్బందులతో సహకరించి సంఘం అభివృద్ధికి తోడు గలరని సకాలంలో అప్పు చెల్లించిన వాయిదా సభ్యులు అందరూ ఫాం -71 నోటీసులు సర్టిఫికెట్లు పంపించడం జరుగును ఈ.పీ.లు చేయడం కోసం ప్రభుత్వానికి అర్బెంటేషన్ ఫీజు చెల్లించవలసి ఉండును. ఫామ్ 6,8,9 నోటీసులు జారీ చేసి జప్తులు భూమి బహిరంగ వేలంపాట వేయడం జరుగును సభ్యులకు సకాలంలో అప్పు చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ లేని రుణాలను ఉపయోగించుకొని సంఘం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అదినంలో ఎఫ్.సి.ఐ. నియామకాలను అనుగుణంగా ఎఫ్. ఏ. క్యూ. ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులను తలారి వ్యవస్థ నుంచి రక్షించుటకు రైతుల వద్ద మద్దతు ధర (ఎం. ఎస్. పి.) తో కొనుగోలు చేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా రవాణా సౌకర్యం, గోనె సంచులు 48 గంటల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతుల ఖాతాలలో డబ్బులను జమ చేయడం జరుగుతున్నది. సంఘం రైతులకు సుతిల్, ప్యాడి తేమ యంత్రం వేయింగ్ మిషన్, ఎఫ్ ఎ క్యూ మిషిన్స్ వసతుల ద్వారా రైతులకు సేవ అందిస్తున్నాము. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దుద్దెనపల్లి, జాగిరిపల్లి, ఎలా బోతారం, గొడిశాల, అమ్మను గుర్తి, బొమ్మకల్, రాయికల్, రాయికల్ తండా, ఘణపూర్, వెంకటేశ్వర పల్లి, పెర్కపల్లి, శివరాంపల్లి, సర్వాయిపేట, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎరువులు అమ్మకాలు వెన్కేపల్లి, బొమ్మకల్, ఎరువులు అమ్మకం జరుగుచున్నవి. సంగం అభివృద్ధి పదంలో నడిపించుటకు సహకరించిన కే. డి. సి. సి. బి. కరీంనగర్ నాబార్డ్ సహకారంలో ఎరువులు పంచుకున్న మార్క్ ఫెడ్, డి. సి. ఎం. ఎస్. కరీంనగర్ ఇఫ్కో కంపెనీలకు కొనుగోలు రైతులకు సంఘ సభ్యులకు 2016-2017 నుంచి 2025-2026 వరకు యాసంగి సీజన్ వరకు సంఘం పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం దుద్దెనపల్లి, జాగిరిపల్లి, ఎలా బోతారం, గొడిశాల, అమ్మనగుర్తి, బొమ్మకల్, రాయికల్, రాయికల్ తండా, ఘనాపూర్, వెంకటేశ్వర పల్లి, పెర్కపల్లి, శివరాంపల్లి, సర్వాయిపేట, ద్వారా 2182320 క్వింటాళ్లు, ఈ యాసంగి సీజన్ 152000 చింతల వడ్లు కొనుగోలు చేసి లాభం సుమారు 45 లక్షలు లాభం వచ్చింది. వడ్లు కొనుగోలు చేసిన సంఘానికి సుమారు 6,40,00,000/- రూపాయల అక్షరాల ఆరు కోట్లనలభైలక్షలరూపాయలు లాభం చేకూర్చి నష్టాల్లో ఉన్న సంఘాన్ని లాభాల దిశలో వెలుగుతున్నామని తెలుపుటకు మా పాలకవర్గం తరుపున సంతోషిస్తున్నాము. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మునిపాల రవి, బొమ్మగాని రాజు, పల్లేని ప్రవీణ్ రావు, చాడ ప్రకాశ్ రెడ్డి, ఓలాద్రి మహిపాల్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్, పంతంగి రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ మాధవి, అగ్రికల్చర్ ఆఫీసర్ మాళవిక,సర్పంచులు రాయిశెట్టి చంద్రయ్య, ఉడిగే విజయ, మునిపాల సునీత, మునిగంటి స్వప్న, పోతురాజు బాబితా,భాషరాజు రజిత, రైతులు పాల్గొనడం జరిగింది.

# స్టార్ హెల్త్' నిజామాబాద్లో విస్తృతమైన సేవలందిస్తున్నాం

**. నిజామాబాద్ ( మీడియా టుడే ) సెప్టెంబర్ 18.**

స్టార్ హెల్త్' నిజామాబాద్లో విస్తృతమైన సేవలంది స్తున్నామని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్గఢ్ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఉచితంగా వైద్యసేవలుశ్రీనివాస్ మాట్లాడుతూ.. డాక్టర్ కన్సల్టేషన్లు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, ఔషధాలు,హెల్త్ కౌన్సెలిం టీకాలపరమైన మద్దతును సంస్థ కార్యాలయంలో ఉచితంగా అందజేస్తున్నా మన్నారు. జిల్లా కేంద్రంలో సంస్థ ఆరోగ్య సేవా కేంద్రం ప్రారంభించినప్పటికీ నుంచి 3,800 మందికి పైగా ప్రజలు సందర్శించారన్నారు .సగటున రోజుకు 15 పైచిలుకు విజిట్స్ నమోదవుతున్నా యన్నారు. స్థానికులు సకాలంలో కన్సల్టేషన్లు, ప్రాథమిక పరీక్షలు, ఔషధాలు తదుపరి మద్దతును పొందేలా ఇక్కడి వైద్యులు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. ఎక్కువగా మధుమేహం.. హైపర్టెన్షన్ నిజామాబాద్ ఆరోగ్య సేవా కేంద్రంలోని డాక్టర్లు ఇచ్చిన వివరాల ప్రకారం ఈ కేంద్రాన్ని తరచుగా సందర్శించే వారిలో 40 నుంచి 80 ఏళ్ల వారు ఎక్కువగా ఉంటున్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు. అత్యధికంగా హైపర్టెన్షన్, జ్వరం, మధుమేహం లాంటి ఆరోగ్య సమస్యలకు వైద్య సహాయం తీసుకుంటున్నారన్నారు. ఇప్పటివరకు ఈ సెంటర్లో 1,900మందికి పైగా మధుమేహం పరీక్షలు,2,700 మందికి పైగా రోగులకు హైపర్టెన్షన్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. స్టార్ హెల్త్ ప్రస్తుతం తమ సీఎస్ఆర్ పోర్ట్ఫోలియో కింద నిజామాబాద్, ఖమ్మం,కరీంనగర్, మహబూబ్నగర్లో మొత్తం నాలుగు ఆరోగ్య సేవా కేంద్రాలను నిర్వహిస్తోం దన్నారు. స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలను మరింతగా అందుబా టులోకి తేవాల్సిన అవసరాన్ని నిజామాబాద్లోని ఆరోగ్య సేవా కేంద్రానికి లభిస్తున్న స్పందన తెలియజేస్తోందన్నారు .క్లినిక్లో ఒక డాక్టర్,నర్సు, సహాయక సిబ్బంది ఉంటారు. హెమోగ్లోబిన్



టెస్టింగ్,ర్యాండమ్ బ్లడ్ షుగర్ టెస్టింగ్, షుగర్, అల్బుమిన్కి సంబంధించి మూత్ర పరీక్షలు, మలేరియాకి సంబంధించి ర్యాపిడ్ డయాగ్నోస్టిక్ టెస్టింగ్ మొదలైన సర్వీసులను ఇది అందిస్తుంది. ఈ కార్యక్రమంలో, తెలంగాణ రీజినల్ హెడ్ సురేష్, ఆరోగ్య సేవా కేంద్రం క్లినిక్ డాక్టర్ సాయి చరణ్,స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పీఆర్వో తేజస్వి బండారి పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ చైర్మన్ గోపాల్ రెడ్డి ని సన్మానించిన ఐఎన్టియుసి నేతలు.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 18):**

అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ గోపాల్ రెడ్డి నియామకం సందర్భంగా తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు గోపాల్ రెడ్డి ని కలిసి శాలువా కప్పి అభినందించారు ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి న్యాయం జరిగే విధంగా అడుగులు వేస్తుందని,అలాగే అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గోపాల్ రెడ్డి కి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇచ్చినందుకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గోపాల్ రెడ్డి గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పాత్ర పోషిస్తూ ఆనాడు టిఆర్ఎస్ పార్టీ ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన అదిరకుండా బెదరకుండా డాక్టర్ వంశీ కృష్ణ కి అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ఆనాటి నుండి నేటి వరకు పనిచేసిన పెద్దలు గోపాల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. గోపాల్ రెడ్డి సన్మానించిన వారిలో ఐఎన్టీయూసీ టౌన్ అధ్యక్షులు సలేశ్వరం, ఐఎన్టీయూసీ అచ్చంపేట మండల అధ్యక్షులు మౌలానా, ఎంపీటీసీ బలమూరు మండల అధ్యక్షులు చందు నాయక్, తదితరులు ఉన్నారు.

# మోడల్ యూఎన్ విద్యార్థులకు ఒక పరివర్తనాత్మక అనుభవం

### - ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్ల

**సైదాపూర్ ప్రతినిధి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 18**

హైదరాబాద్, నాయకత్వ లక్షణాలు, ప్రపంచ అవగాహన, మరియు జీవితానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడనికి మోడల్ యునైటెడ్ నేషన్స్ ( ఏంయూఎన్) విద్యార్థులకు ఒక పరివర్తనాత్మక అనుభవం అందిస్తుందని ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్ల తెలిపారు. హైదరాబాద్ నగర శివార్లలోని గుండ్లపోచంపల్లి, డీ.ఆర్.ఎస్.ఐ.ఎస్ క్యాంపస్ లో శుక్రవారం నగరంలోని వివిధ స్కూళ్ల విద్యార్థులకు ప్రపంచ సమస్యలపై అవగాహన, విధాన రూపకల్పన, సామాజిక భాగస్వామ్యం, మెరుగైన ప్రపంచం కోసం డీ.ఆర్.ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ "మోడల్ యునైటెడ్ నేషన్స్ ( ఏంయూఎన్) 2026 ను నిర్వహించింది. అవినాష్ కొల్ల ఏంయూఎన్-2026 ను ప్రారంభించి మాట్లాడుతూ మోడల్ యుఎన్ విద్యార్థులను తమను తాము ప్రపంచ సమాజంలో భాగంగా భావించేలా ప్రోత్సహిస్తుందని, భిన్న సంస్కృతుల పట్ల అవగాహన, సానుభూతి మరియు బాధ్యతాయుత భావనలను పెంపొందించడం ద్వారా, తమకు ముఖ్యమైన అంశాలపై చర్యలు చేపట్టేలా మరియు స్థానిక, ప్రపంచ స్థాయిలలో మార్పు తీసుకురాగల తమ శక్తిని గుర్తించేలా విద్యార్థులను ప్రేరేపిస్తుందని తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న యునైటెడ్ డిప్లొమాటిక్ కౌన్సిల్ డైరెక్టర్ మనీష్ పత్తిపాటి మాట్లాడుతూ మోడల్ యునైటెడ్ నేషన్స్ అనేది ఒక ప్రయాణం అని, ఇది విద్యార్థులు వ్యక్తిగతంగా మరియు మేధోపరంగా ఎదగడానికి, విద్యార్థులు తమ కోసం తాము వాదించు కోవడం, తమ ఆలోచనలను సమర్థించు కోవడం, అలాగే ప్రపంచం గురించి విమర్శనాత్మకంగా ఆలోచించడం నేర్చుకుంటారని తెలిపారు. డీ.ఆర్.ఎస్.ఐ.ఎస్ డైరెక్టర్ డా. అంజనీ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అంతర్జాతీయ సంబంధాలు, రాజకీయ శాస్త్రం లేదా న్యాయశాస్త్రంపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు, మోడల్ యుఎన్ వారి భవిష్యత్ వృత్తి మార్గాలను నేరుగా ప్రభావితం చేయగల అంశాలు, మార్గదర్శ కులు మరియు సంబంధాలను అందిస్తుందని, చాలా మంది పూర్వ విద్యార్థులు తమ



ఏంయూఎన్ అనుభవాల నుండి ప్రేరణ పొంది, దౌత్యం, ప్రభుత్వం, న్యాయం మరియు లాభాపేక్షలేని సంస్థల వంటి రంగాలలో విజయవంతమైన వృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. డీ.ఆర్.ఎస్.ఐ.ఎస్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులను భాగస్వాములను చేస్తూ, ఐక్యరాజ్యసమితి సూత్రాల గురించి మరియు అది ఎలా పనిచేస్తుందో మరింతగా తెలుసుకోవడానికి డీ.ఆర్.ఎస్.ఐ.ఎస్ ప్రతియేటా మోడల్ యుఎన్ నిర్వహిస్తుందని, ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలోని దాదాపు 15 స్కూళ్ల నుండి 300 మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.ఎస్.ఐ.ఎస్ డైరెక్టర్లు గర్వ్ అగర్వాల్, సృష్టి అగర్వాల్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, ఏంయూఎన్-2026 అధ్యక్షులు మేరీ తనూజ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు రాజ్యాంగ హక్కులపై అవగాహన

## న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన హైకోర్టు న్యాయవాది ఐలాపూర్ మాణిక్‌యాదవ్



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 18 (మీడియా టుడే):**
యువతకు రాజ్యాంగ హక్కులు, చట్టాలు, బాధ్యతలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో హైకోర్టు న్యాయవాది ఐలాపూర్ మాణిక్‌యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి జిల్లా న్యాయస్థానం సహకారంతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అమీన్‌పూర్‌లోని కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది ఐలాపూర్ మాణిక్‌యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడి హక్కులకు రక్షణ కవచమన్నారు. రాజ్యాంగంలోని 14వ అధికరణం సమానత్వ హక్కును, 21వ అధికరణం జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛను పరిరక్షిస్తాయని వివరించారు. విద్యార్థులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలని సూచించారు. రాజ్యాంగ విలువలను అర్థం చేసుకుని సమాజంలో న్యాయం, సమానత్వం కోసం నిలబడాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

**బాలల రక్షణ.. యువత బాధ్యత**

సీనియర్ సివిల్ న్యాయమూర్తి బి. సౌజన్య విద్యార్థులకు బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం, మాదకద్రవ్యాల నివారణ, ర్యాగింగ్ నిరోధం, బాలల హక్కులు, ఉచిత న్యాయ సహాయం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలల రక్షణకు బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం ఎంతో కీలకమని తెలిపారు. బాలలపై నేరాలు జరిగినప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్పందించాలని సూచించారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ర్యాగింగ్ సరదా కాదని, అది ఇతరుల గౌరవం, భద్రతకు భంగం కలిగించే చర్యగా గుర్తించాలని సూచించారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. అర్హులైన వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని వివరించారు.

**మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన**

స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ర్యాగింగ్, అంతర్జాల నేరాలు, చట్టపరమైన బాధ్యతలపై అవగాహన కల్పించారు. చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు విద్యార్థులు సహకరించాలని సూచించారు.

కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులకు రాజ్యాంగం, చట్టాలపై అవగాహన ఎంతో అవసరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సీనియర్ సివిల్ న్యాయమూర్తి బి. సౌజన్య, న్యాయవాది ఐలాపూర్ మాణిక్‌యాదవ్, పోలీసు శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, హైకోర్టు న్యాయవాది ఐలాపూర్ మాణిక్‌యాదవ్, పోలీసు ఉపనిరీక్షకుడు, కళాశాల ప్రధానాచార్యుడు, యాజమాన్య ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. యువతలో రాజ్యాంగ, న్యాయపరమైన అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా జెండా ఆవిష్కరణ, వందేమాతరం సామూహిక గానం

**సైదాపూర్ ప్రతినిధి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 18**
హిమాయత్‌నగర్,తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం, వందేమాతరం 150వ వార్షికోత్సవం పురస్కరించుకుని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి హిమాయత్‌నగర్ డివిజన్ కన్వీనర్ గోపిశెట్టి ప్రమోద్ ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ, వందేమాతరం సామూహిక గానం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ల్యాండ్‌మార్క్ 18, జేకేఎం అవెన్యూ, మాతృశ్రీ అపార్ట్‌మెంట్, గాంధీ కుటీర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ఈ వేడుకల్లో సమితి సభ్యులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఖైరతాబాద్ బడా గణేష్ వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరణ చేసి, వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేయూఎస్ ఖైరతాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కె. నర్సింగ్ గౌడ్, అసెంబ్లీ కో-కన్వీనర్ గోపి, డివిజన్ కన్వీనర్ గోపిశెట్టి ప్రమోద్, డివిజన్ కో-కన్వీనర్లు ధీరేందర్ బియానీ, మల్లికార్జున్, మహేష్, సంతోష్‌లతో పాటు సమితి సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు,



స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకూడదు

**అదనపు కలెక్టర్ భుజంగరావు**

**ధాన్యం కొనుగోళ్లపై కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ, సన్నాహక సమావేశం**




**నిజామాబాదు సెప్టెంబర్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**
ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో శుక్రవారం సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను నిర్వహించనున్న నిర్వాహకులతో సన్నాహక సమావేశం, శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఏమైనా సమస్యలు గమనించిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని. అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట గోడౌన్లకు తరలించేలా తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగుబాయి, తూనికలు కొలతల శాఖ అధికారి షుజాత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని విఘ్నాలను తొలగించాలి

## మహాగణపతికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రఘునందన్ వినతిపత్రం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**
రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలను తొలగించి ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘునందన్ మహాగణపతికి వినూత్న రీతిలో వినతిపత్రం సమర్పించారు. కూకట్‌పల్లి మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డులో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మహాగణపతిని దర్శించుకున్న ఆయన.. విఘ్నేశ్వరుడికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అక్రమాలు, అన్యాయాలు, అవకతవకల నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలని మహాగణపతిని కోరినట్లు తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కల్పించాలని, రాష్ట్రంలోని విఘ్నాలను తొలగించి ప్రజలను కాపాడాలని ఆదిదేవుడిని ప్రార్థించినట్లు చెప్పారు. ప్రస్తుత పాలనపై విమర్శలు చేసిన రఘునందన్, రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే పరిస్థితులు తొలగిపోయి, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని గణనాథుడిని వేడుకున్నట్లు తెలిపారు.

# హమర ప్రసాద్ ని వెంటనే అరెస్ట్ చేయాలి

## లేని పక్షంలో భౌతిక దాడులు తప్పవు

**ప్రజాసంఘనాయకులను ముందస్తుగా అరెస్టుచేసిన అచ్చంపేట పోలీస్ శాఖ.**




**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 18):**
భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై ఒక కల్పిత నాయకుడునీ పుస్తకాన్ని రాసి విడుదల చేయబోతున్నని ప్రచారం చేస్తు మాట్లాడుతున్న హమర ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి రాష్ట్ర హైకోర్టులో దేశద్రోహం కేసు నమోదుచేసి జీవితకాలమన శిక్ష విధిస్తూ, అబద్దాల పుస్తకాన్ని నిషేధించాలని . హమారా ప్రసాద్ వెనకాల అంబేద్కర్ వ్యతిరేకులు ఉండి వ్రాయుస్తు న్నటువంటి పుస్తకం. నిలుపుదల చేసి హమార ప్రసాదును అరెస్టు చేయాలని లేనియెడల భౌతిక దాడులు తప్పక జరుగుతాయని శుక్రవారం ప్రజా సంఘాలు, కుల సంఘాలు హైదరాబాద్కు బయలుదేరుతున్న నాయకులను అచ్చంపేట పట్టణంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం అచ్చంపేట అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం ,తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్ టీ జేఏసీ శ్రీనివాస్, జర్నలిస్ట్ జక్క బాలకృష్ణయ్య కొమ్ము రేణయ్య, అంజి శివ ,ఆనంద్, ప్రభాకర్ అర్జున్, విజయ్ పర్వతాలు,శ్యామ్ పరమేశ్వర్ రామకృష్ణ ఇమ్మడి బాలస్వామి ముందస్తు అరెస్టు చేసి అచ్చంపేట పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపానికి

## సౌండ్ సిస్టమ్ ను బహూకరించిన : వాకిటి అనంతరెడ్డి



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 18**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో గల ఎస్సీ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన గణపతి మండపానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి 20,000/- రూపాయల విలువగల ఆమ్లిఫై యర్ ను బహుకరించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామ ఉప సర్పంచ్ గొడ్డేటి సత్యం యాదవ్ 5,000/- రూపాయల చందాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరూర్ పిఎసిఎస్ డైరెక్టర్ ఆవుల స్వామి, వార్డు సభ్యులు వేముల అనిల్, రేఖ మత్స్యగిరి, కేదారి నరేష్, శివాజీ యూత్ అధ్యక్షులు బత్తిని కర్ణ గౌడ్, ఎర్ర సాయి గౌడ్, పాక మహేష్ యాదవ్, వేముల నరసింహ, వేముల ఎట్టయ్య, భోగారం అంజయ్య, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్లుగా కమలా ప్రసన్న నగర్‌లో వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

## మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**
శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని కమలా ప్రసన్న నగర్‌లో శ్రీ కమలా ప్రసన్న వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా వినాయక నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కాలనీవాసుల సహకారంతో గత 29 సంవత్సరాలుగా నిర్విరామంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 30వ సంవత్సరం సందర్భంగా ప్రత్యేకంగా వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 19వ తేదీ శనివారం అన్న సమారాధన కార్యక్రమాన్ని, 22వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు వినాయకుని లడ్డూ వేలంపాటను నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కాలనీ పురవీధుల గుండా వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కాలనీ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు.

# అల్లిపూర్ పిఎసిఎస్‌లో గోల్డ్ లోన్ సేవలు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 18:**
రాయికల్ మండలం అల్లీపూర్ పిఎసిఎస్ లో శుక్రవారం గోల్డ్ లోన్ మరియు లాకర్లను పిఎసిఎస్ చైర్మన్ యాదవనేని రాజలింగం, కేడిసిసి బ్యాంక్ మేనేజర్ రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ సూచనలతో సంఘ పరిధిలోని రైతులకు ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా బంగారు ఆభరణాలు తాకట్టుపై రుణాల అందిస్తున్నామని, లాకర్ల సదుపాయం కూడా కల్పించామని వీటితోపాటు దీర్ఘకాలిక రూణాలు, స్వల్పకాలిక రుణాలతోపాటు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ మనోజ్ కుమార్, సంఘ కార్యదర్శి ఉపేందర్ రావు, సభ్యులు రామిరెడ్డి, గంగాధర్, చంద్రకళ, వెంకటేశ్వరరావు, బక్కయ్య, సంఘ సిబ్బంది సురేష్, గంగాధర్, నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## -మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 18:**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జడ్పి సీఈవో మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి సూచించారు. రాయికల్ మండలం రామాజీపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలను శుక్రవారం అయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, వంటగది పరిశుభ్రత, పాఠశాల పరిసరాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి, వంటగదిలో పరిశుభ్రమైన వాతావరణాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని, అవసరమైన మరమ్మతు పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీరి వెంట ఎంపిడిఓ చిరంజీవి, సర్పంచ్ బెజ్జంకి మోహన్, అధికారులు తదితరులున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 18:**
రాయికల్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహన్ని శుక్రవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత అవిష్కరించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని, ధైర్య సాహసలను, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. నేటి యువత ఆయన అడుగుజాడాల్లో నడవలని అన్నారు. విగ్రహ దాత వేముల ప్రభాకర్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటకం రవిందర్, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, ఏలిగేటి అనిల్, కాటిపెల్లి గంగారెడ్డి, మోర హన్మండ్లు, గంధ్ర రమాదేవి, రవీందర్ రావు, కోల శ్రీనివాస్, రాజిరెడ్డి, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమాలు




**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 18:**
రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ దేవాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో బాగంగా శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చనలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి మాజీ మంత్రి బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ లు శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరించారు. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బొగ రాజేశం, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ తురుగ సౌజన్య శ్రీధర్, కౌన్సిలర్ ఏలిగేటి లతిక అనిల్, మచ్చ గంగాలక్ష్మి, శేఖర్, రాకేష్ నాయక్, బత్తిని మహేశ్వరి నాగరాజ్, పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు, యువజన సంఘం కార్యవర్గ సభ్యులు, విశ్వపాలిని సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఇటిక్యాలలో...**
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో బాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ నాగార్జున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పద్మయ్య, సంఘం అధ్యక్షులు సామల్ల గోపి, కోశాధికారి బింగి మురళి, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, జ్యాప గంగాధర్, రాము, గంగాధర్, మధు, శేఖర్, యువజన సంఘ, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# సీఎం వ్యాఖ్యలపై వాస్తవాలు వెల్లడించిన ఎమ్మెల్సీ కె. నవీన్ కుమార్

## నా ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్‌లలో అధికారికంగా ప్రకటించాను


NAVEEN KUMAR. K
M.L.C.,
Telangana Legislative Council

# 5-1-89, Near Bus Stop, Kukatpally, Hyderabad - 500 072.
Email : naveenktrs@gmail.com



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన గురించి, తన తండ్రి కే. కొండల్ రావు, తమ కుటుంబానికి సంబంధించిన భూముల విషయంలో చేసిన వ్యాఖ్యలపై వాస్తవాలను స్పష్టం చేయాలని ఎమ్మెల్సీ కె. నవీన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తాను 2019లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యానని, 2023లో మరోసారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యానని నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో చట్టప్రకారం తన ఆస్తులు, భూముల వివరాలను అధికారికంగా ప్రకటించినట్లు తెలిపారు. తన పేరుతో ఉన్న మెజారిటీ భూములను తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే, 2014కు పూర్వం కొనుగోలు చేసినవేనని చెప్పారు. అప్పట్లో అమలులో ఉన్న చట్టాలు, నిబంధనలకు అనుగుణంగానే వాటిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వివరించారు. అదేవిధంగా తమ కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న భూములు కూడా చట్టబద్ధంగా కొనుగోలు చేసి కలిగి ఉన్నవేనని స్పష్టం చేశారు. తమ కుటుంబానికి చెందిన భూములకు ధరణి ఎంట్రీలు లేదా 22-ఏ నిషేధిత భూముల జాబితాతో ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లాలో కూడా తమ కుటుంబానికి భూములు ఉన్నట్లు పేర్కొన్నారని, అయితే తనకు సిద్దిపేట జిల్లాలో ఎలాంటి భూమి లేదని నవీన్ కుమార్ తెలిపారు. సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో తమ కుటుంబానికి ఉన్న భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, అధికారిక రికార్డులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తిగా తన ఆస్తుల వివరాలను దాచాల్సిన అవసరం తనకు లేదని నవీన్ కుమార్ పేర్కొన్నారు. తన ఆస్తులన్నీ ఎన్నికల అఫిడవిట్‌లలో అధికారికంగా ప్రకటించినవేనని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, ఏదైనా తప్పు జరిగిందని భావిస్తే సంబంధిత అధికారిక రికార్డుల ఆధారంగా నిరూపించాలని ఎమ్మెల్సీ కె. నవీన్ కుమార్ కోరారు.

# పర్యావరణ పరిరక్షణలో వెదురు ఉత్పత్తులకు ప్రాధాన్యం: డీఆర్వో రాథోడ్ రమేష్

**నిర్మల్ కలెక్టరేట్ : (మీడియా టుడే) సెప్టెంబర్ 18, 2026**
పర్యావరణ పరిరక్షణలో వెదురు మొక్కలు, వెదురు ఉత్పత్తులకు ఎంతో ప్రాధాన్యం ఉందని జిల్లా రెవెన్యూ అధికారి రాథోడ్ రమేష్ అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రాథోడ్ రమేష్, మేదరి సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ, వెదురు ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక అభివృద్ధికి కూడా తోడ్పడవచ్చని తెలిపారు. వెదురు పర్యావరణ పరిరక్షణ, ఉపాధి కల్పన, సంప్రదాయ వృత్తుల పరిరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయ వృత్తిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. వెదురుతో వివిధ రకాల ఉపయోగకరమైన వస్తువులను తయారు చేసి, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను రూపొందించడం ద్వారా మరింత ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, సత్యనారాయణ, జిల్లా మేదర సంఘం ప్రధాన కార్యదర్శి ఊరె దశరథ్, ప్రతినిధులు దూద ప్రమోద్, ఎనుగందుల రాజేందర్, మదిరె కృష్ణ మోహన్, ఎనుగందుల రాజన్న, కనికరం శేఖర్, జొరిగల రాజలింగం, మదిరె మురళి, కనికరం రవి, మదిరె సత్యనారాయణ, కనికరం రాజేందర్, మాద విజయ్, పిల్లి సాయికుమార్, మదిరె వసంత్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పొన్నాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మహా గణనాథుని నిమజ్జన యాత్ర

**- దుర్గా నగర్‌లో భక్తిశ్రద్ధలతో కొనసాగిన నిమజ్జన వేడుకలు**

**- ముఖ్య అతిథులుగా హాజరైన వివిధ పార్టీల నాయకులు, బహుజన ఉద్యమ నేతలు**



**మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 18:**
దుర్గా నగర్‌లో పొన్నాల లలిత (ఎక్స్ వార్డు మెంబర్) ఆధ్వర్యంలో మహా గణనాథుని నిమజ్జన యాత్రను ఘనంగా నిర్వహించారు. పొన్నాల మహేందర్ ఆధ్వర్యంలో సాగిన యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తుల సందడితో దుర్గా నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మంద కార్తిక్ మాట్లాడుతూ, గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేశపాక రామచందర్, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు, మేడ్చల్ ఇన్‌చార్జి కొరాపాక అంజి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇటుక కిషన్, హైదరాబాద్ ఇన్‌చార్జి, మల్లికార్జున్ గౌడ్, టేకులపల్లి రామచందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, దళిత రత్న అవార్డు గ్రహీతలు సీనియర్ జర్నలిస్టులు ఏళ్ల సంతోష్ కుమార్, ఇడపాక సురేష్, సీనియర్ జర్నలిస్టులు ఎం చిరంజీవి, శివ అద్వైత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి

## - చేవెళ్ల సీఐ కట్టా నరేందర్‌రెడ్డి

**చేవెళ్ల, సెప్టెంబర్ 18(మీడియా టుడే):**
వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని చేవెళ్ల సీఐ కట్టా నరేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం చేవెళ్లలోని గుండం వద్ద ఐదో రోజు నిమజ్జన ఏర్పాట్లను 11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డితో కలిసి సీఐ పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నిమజ్జన ఊరేగింపును ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. భక్తులు పోలీసులకు, నిర్వాహకులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని సీఐ కోరారు.



# రూ.52 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## - ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి - ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, సెప్టెంబరు 18(మీడియా టుడే):**
చేవెళ్ల మున్సిపల్ పరిధిలో వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా 11వ వార్డులో రూ.52 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. నగర అభివృద్ధి నిధుల నుంచి మంజూరైన రూ.52 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.